ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, జూన్ 9, 2009

ఎనిమిదవ సమావేశము, సంపుటము III, నంబరు 1

విరోధినామ సంవత్సర జ్యేష్ఠ 19

**TUESDAY, THE 9th June, 2009**

**EIGHTH SESSION, VOLUME III, NO.1**

**19 JYESHTHA, 1931 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి<br>శ్రీ వాసిరెడ్డి వరద రామారావు<br>డా. రాయపాటి శ్రీనివాస్<br>డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **సంయుక్త కార్యదర్శి** | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ డి. నర్శింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీ టి. రాంచందర్<br>శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సాయి లక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| **మార్షల్** | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## మంగళవారం, జూన్ 9, 2009

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము ః

విషయము ః కొత్త సభ్యులకు, కొత్త మంత్రులకు స్వాగతం గురించి.

2. ప్రకటనలు ః

విషయములు ః i) గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సవరణల గురించి.

ii) పేనల్ వైస్ ఛైర్మెన్ నియామకం గురించి.

iii) సభా సమక్షంలో ఉంచిన పత్రము గురించి.

iv) సభా సమక్షంలో పెట్టిన పత్రముల గురించి.

v) గవర్నరు ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చకు కాలపరిమితి సూచిక గురించి.

3. గవర్నరు ప్రసంగంపట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ ః

4. సభా కార్యక్రమముః

విషయము ః కొత్త మంత్రుల, కొత్త సభ్యుల స్వపరిచయ కార్యక్రమం.

5. గవర్నరు ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ (కొనసాగింపు) ః

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
**2009, జూన్ 9వ తేది, మంగళవారం**
ఎనిమిదవ సమావేశపు మొదటి రోజు

(సభ ఉదయం పది గంటలకు జాతీయ గీతాలాపనతో ప్రారంభమయింది.)
(గౌరవ శాసన మండలి ఛైర్మెన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సభా కార్యక్రమం
కొత్త సభ్యులకు, కొత్త మంత్రులకు స్వాగతం గురించి

మిస్టర్ ఛైర్మన్: కొత్త సభ్యులకు స్వాగతం. పాత వారికి శుభాకాంక్షలు. కొత్త మంత్రులకు స్వాగతం, శుభాకాంక్షలు. అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. చర్చలు సారవంతంగా, సభ యొక్క గౌరవ ప్రతిష్టలను పెంపొందించడానికి పాటుపడవలసిందిగా అందర్నీ కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లీ) : పెద్దలు రోశయ్యగారు మన హౌజ్‌కు సంబంధించి పూర్తి స్థాయి మెంబరు అయ్యారు. I think from the Government side, he will represent as the Leader of the House. అఫీషియల్ కమ్యూనికేషన్ వస్తే మేమందరం శుభాకాంక్షలు తెలియచేద్దామనే అభిప్రాయంతో ఉన్నాము. మీ నోటితో ఆ అనౌన్స్‌మెంట్ చేసినపుడు శుభాకాంక్షలు చెప్పడానికి దయచేసి టైమ్ ఇవ్వండి.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు (అసెంబ్లీ): కొత్త సభ్యుల్ని పరిచయం చేస్తే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : టీ బ్రేక్‌లో పరిచయం చేస్తాను కొత్త సభ్యుల్ని.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : కొత్త ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా మీరు ఇప్పుడే అభినందనలు తెలియచేశారు. అదే విధంగా కొత్తగా నియమితులైన మంత్రులకు, అదే విధంగా కొత్తగా శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన వారికి తెలుగుదేశం పార్టీ తరపున అభినందనలు తెలియచేస్తున్నాను. అలాగే రోశయ్యగారు శాసనమండలి సభ్యులుగా ఎన్నికైనందుకు అభినందనలు తెలియపరుస్తున్నాము. అధికార పార్టీ తరపున వారు ఈ హౌజ్ లీడర్‌గా ఎన్నికవ్వాలని మా అభిప్రాయం. మా అభిప్రాయాన్ని గౌరవిస్తూ, వారిని ఆ విధంగా నియమిస్తారని, ఆ మేరకు మీరు ప్రకటన చేస్తారని ఆశిస్తున్నాము.

MR. CHAIRMAN: He is the Guardian.

ప్రకటనలు
i) గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సవరణల గురించి

MR. CHAIRMAN: I am to announce to the House that on 8th June, 2009 H.E. Governor was pleased to address Members of both the Houses of Legislature and a true copy of the Address has been laid on the Table of the House.

I am to announce to the House that amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary to State Legislature up to 2.00 p.m. today i.e., 9th June, 2009.

### ii) పేనల్ వైస్‌ఛైర్మెన్ నియామకం గురించి

I am to announce to the House that I have nominated the following Members to the panel of Vice Chairmen for the Eighth Session of the Legislative Council:

Sri V. Bhoopal Reddy
Sri Vasireddy Varada Rama Rao
Sri Rayapati Srinivas
Smt. Masala Padmaja

I am to announce to the House that all the papers to be laid and placed on the Table of the House including the Agenda are deemed to have been laid and placed on the Table of the House.

### iii సభా సమక్షంలో ఉంచిన పత్రము

A copy of the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temparary Provisions) (Amendment) Ordinance, 2009 (A.P. Ordinance No.1 of 2009), as required under cluase 1 of article 213 of the Constitution of India.

### iv) సభా సమక్షంలో పెట్టిన పత్రము

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 8th June, 2009.

### v) గవర్నరు ప్రసంగంపట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చకు కాలపరిమితి సూచిక గురించి

MR. CHAIRMAN: The timings for the Motion of Thanks to the Governor's Address will be allotted according to the division of the parties. Indian National Congress - two hours twenty minitues, Telugudesam Party – one hour forty five minutes, Telangana Rashtra Samithi – twenty minutes, C.P.I. (M) – ten minutes, C.P.I. – twenty minutes, M.I.M. – ten minutes, P.D.F. – thirty minutes, D.P.F. – twenty minutes and Independents – ten minutes. All together, we will have six hours debate.

### గవర్నరు ప్రసంగంపట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ

SRI PONGULETI SUDHAKAR REDDY (ASSEMBLY): Mr. Chairman Sir, I beg to move:

"That an Address be presented to the Governor as follows:

That the Members of Andhra Pradesh Legislative Council assembled in this Eighth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Council on 8.6.2009."

MR. CHAIRMAN: Motion moved.

SRI SHAIK HUSSAIN (NOMINATED): Mr. Chairman Sir, I second the motion.

MR. CHAIRMAN : Now, Sri P. Sudhakar Reddy will initiate the discussion on the Motion of Thanks to the Governor.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి :అధ్యక్షా, గౌరవ సభ్యులారా ! సభ కొత్తగా కొలువుదీరింది. 13 వ శాసనసభ మరియు శాసనమండలి సమావేశాల సందర్భంగా సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. గౌరవ గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రారంభిస్తూ, ప్రసంగించడం నాకు చాలా ఆనందదాయకంగా ఉంది. ఉభయ సభలనుద్దేశించి గవర్నరుగారు చాలా అర్థవంతమైన, సందేశాత్మకమైన, స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. ముఖ్యంగా కొత్తగా ఎన్నికైనటువంటి శాసనసభ సభ్యులు గాని, శాసనమండలి సభ్యులు గాని ప్రజాసేవకు పునరంకితమయ్యే విధంగా ఒక దిశ, దశ చూపించినటువంటి ప్రసంగం అది. ముఖ్యంగా ప్రతిపక్షాల నుండి మంచి స్పందన వస్తుందని మేము ఆశించాము. కాని ప్రతిపక్షాలు అభివర్ణించినట్లుగా గవర్నరుగారి ప్రసంగం మేడిపండు ప్రసంగం కాదు అది మేలిమి పండు ప్రసంగం అని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను.

మన దేశంలో ప్రజాస్వామ్యం ఎంత చక్కగా వేళ్లూనుకుంది అంటే సమాజంలో ఉన్నటువంటి కడు పేద వాడు కూడా ప్రజాప్రతినిధి కాగలడు అని ఈ ఎన్నికలు నిరూపించాయి. దళిత, బలహీన వర్గాలకు చెందిన లబ్ధిదారులకు మేలు జరిగే విధంగా కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రవర్తన ఉండాలని తెలియచేస్తున్నాను. అదే విధంగా శాసనమండలికి ఎన్నికైనటువంటి రోశయ్యగారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. నాకు తెలిసినంతవరకు భారతదేశంలో ఏ ఆర్థిక మంత్రి కూడా ఏ రాష్ట్ర శాసనసభలో కూడా ఇన్నిసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత బహుశా ఎవరికీ ఉండకపోవచ్చు. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో వారి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. ప్రజా ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వంలో మరోసారి వారు బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. వారికి నా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఎన్నికల రణరంగం అయిపోయింది. మనమందరం ఇక్కడ సమావేశమయ్యాం. ఉభయ సభలనుద్దేశించి గవర్నరుగారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, మొట్టమొదటగా మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. సంతోషం వ్యక్తపరుస్తున్నాను. ఈ రాష్ట్రంలో 2004 సంవత్సరంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఆనాడు ఇచ్చిన హామీలను, ఇవ్వని హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత గత అయిదు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేసింది. మనిషికి రెండు కళ్లు మాదిరిగా, చేతి వాచిలోని పెద్ద ముల్లు, చిన్న ముల్లు ఉండే విధంగా అభివృద్ధి, సంక్షేమం అనేవి ప్రభుత్వానికి రెండు కళ్లు అనే మాదిరిగా గవర్నరుగారి ప్రసంగ పాఠంలో పొందుపరిచారు. భారతదేశంలోనే ఒక రోల్ మోడల్‌గా రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని చెప్పడంలో అతిశయోక్తి ఎంత మాత్రం లేదు. ఎదిగిన కొద్దీ ఒదగమని మా నాయకుడు చెప్పినట్లుగా, రాబోయే అయిదు సంవత్సరాల్లోనూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందడం ఖాయం అని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈ ప్రభుత్వ పరిపాలన గురించి Credit Rating Agencies,

Central Statistical Organisations ఇచ్చిన లెక్కలు చూస్తే ఈరోజు భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ నంబర్‌వన్‌గా అగ్రగామిగా ఉండటం నిజంగా ముదావహం, అభినందనీయం. రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యంగా రాజశేఖర్‌రెడ్డిగారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఉ. 10.10

గత అయిదు సంవత్సరాల కాలంలో ఈ గవర్నరుగారి ప్రసంగంలో చెప్పినట్లు రాష్ట్ర వార్షిక అభివృద్ధి రేటు దరిదాపు 9 శాతం. ఇది జాతీయ అభివృద్ధి రేటు కంటే ఎక్కువ ఉన్న నేపథ్యం. వ్యవసాయ రంగంలో రేటు 6.38 శాతం, జాతీయ సగటు చూస్తే 3.46 శాతం. పారిశ్రామిక రంగంలో మన ప్రగతి రేటు 10.19 శాతం కాని జాతీయ స్థాయిలో 8.8 శాతం ఉందంటే ఈ మూడు పారామీటర్స్‌లో, నిజంగా చాలా గర్వకారణం, అభినందనీయం, ఈ రోజు డా. రాజశేఖర రెడ్డి గారు ఒక ధృఢ సంకల్పంతో, అచంచల విశ్వాసంతో అకుంఠిత దీక్షతో రాష్ట్రప్రజల ఆశీర్వాదంతో, దేవుడి ఆశీర్వాదంతో ఎన్ని అడ్డంకులు వచ్చినా మొక్కవోని ధైర్యంతో చేసిన ప్రగతే ఈ రోజు ఈ సూచికలని తెలియజేస్తున్నాను. ఇవి మేనేజ్డ్ సూచికలు కావు, ప్రణాళికా సంఘం అభినందించినా, రాష్ట్రంలోగాని, విదేశియులు గానీ ఎవరన్నా అభినందిచినా ఇవేవో మ్యాచ్ ఫిక్సింగ్ అభినందనలు అని ప్రతిపక్షాల నుండి మేము విన్నాము. ఇది చాలా శోచనీయం. నేను 27 సంవత్సరాల రాజకీయ జీవితంలో విద్యార్థి ఉద్యమం నుండి ఈ నాటికి ఈ సభవరకు వచ్చిన సందర్భంలో అయామ్ సారీ టు సే, ప్రతిపక్షాలు ఇంత దిగజారి ఇంత కడుపుమంటతో ఏడుపుగొట్టు రాజకీయాలు, కక్షతో ద్వేషంతో ఒక వ్యక్తిని టార్గెట్ చేసి ఈ ఎన్నికల్లో చేసిన పరిస్థితి నేనెప్పుడలా చూడలే దు. టార్జెట్ రాజశేఖర రెడ్డిగా ఈ ఎలక్షన్లు జరిపిన నేపథ్యంలో, వారు జీర్ణించుకోలేక, 2004 వరకు ఉన్న 9 సంవత్సరాల నారావారి సారా పాలనలో, అంధకారంలో ఆంధ్రదేశం ఉన్న దాని కంపేరిజన్‌లో ఈ రోజు ఉన్న పరిస్థితి చూస్తే ...............

(అంతరాయం)

ఈ ప్రసంగంలో స్టాటిసిక్స్ అన్నీ వున్నా యి. ఉన్నమాట అంటే ఉలుకెందుకు? సభామర్యాదలన్నీ తెలిసే మాట్లాడుతున్నా. కాని 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసి ఎన్నికల ఫలితాలకంటే ముందు 16వ తారీఖున దీపావళి జరుపుకుంటామని, నరకాసుర వధ జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రిని జైలులో పెడతామని చెప్పారు. పెద్దలకు నేను ఇప్పటికైనా మనవి చేసేది ఈ రోజు వ్యవసాయం రంగంగానీ.....

(అంతరాయం)

దయచేసి వినండి. నేను ఈల్డ్‌కావడంలేదు. నేను మనవిచెసేది వారి మాటలను ఈ సభద్వారా తెలియజేస్తున్నాను. పెద్దల సభగానీ, శాసనసభగానీ, గౌరవాన్ని ఇనుమడింపజేసుకునే కార్యక్రమాలు చేద్దామని లీడర్ ఆఫ్ అపోజిషన్ అన్నారు గాబట్టి వారికి నేను చేసే సూచన ఒకటే.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు చాలాకా లం నుండి నాకు తెలుసు. వారు మా జిల్లాకు చెందినవారే. వారు ఒక వరవడిలో ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నారు. ధన్యవాదాలు చెప్పమని వారు అనవచ్చు. But we have to be convinced to pass the Motion of

Thanks to the Governor's Address. రిజల్యూషన్ కు కావలసిన అనుకూల పరిస్థితి సృష్టించడానికి వారు ఆ అర్జ్యు చేయవచ్చు. కాని బిగినింగ్ నుండి శాపనార్థాలతో ప్రారంభించితే.. Please hear what we say and thereafter చీఫ్ మినిస్టరుగారు రిప్లయి చెబుతారు, లేకపోతే పెద్దలు రోశయ్యగారు ఉన్నారు. చర్చను స్నేహపూరితంగా ప్రారంభించాలని చెబుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : ఇది సూచన అనుకోవచ్చు కదా. నేను అనేది ఏమిటంటే ఎక్కువ సమయం కూడా తీసుకోను గాని, పువ్వాడగారంటే నాకు వ్యక్తిగతంగా అభిమానం, గౌరవం నేను ఎక్కడా డీవియేట్ కావడంలేదు. దేశవ్యాప్తంగా పరిచయం ఉన్న మీకు, ఇతరరాష్ట్రాల రాజకీయ వ్యవహారాలు తెలిసినవ్యక్తిగా అర్థవంతమైన, నిర్మాణాత్మకమైన ప్రతిపక్షపార్టీగా ఉండాలనే ఉద్దేశ్యంతప్ప, శాపనార్థాలు పెడితే నాకు వచ్చేదేమీ లేదు, మీరు అక్కడ కూర్చున్నారు, మేము ఇక్కడ కూర్చున్నాము. ఏది ఏమైనా ప్రతిపక్ష పార్టీ పాలకపక్షానికి నిర్మాణాత్మకంగా అండగా ఉంటుందని ఆశిస్తున్నాము. నా ఉద్దేశ్యం అది. దానిని సహృదయంతో, ఆరోగ్యవంతమైన విమర్శగా అర్థం చేసుకుంటారని పెద్దలకు నేను చెప్పుకుంటూ, వివిధ రంగాలలో గమనించితే, వ్యవసాయ రంగంలో, వ్యవసాయం దండగ అన్న గత వ్యవహారంలో, ఈ రోజు వ్యవసాయం పండుగగా ఉంది. రైతు బ్రహ్మాండంగా ఈ రోజు రారాజుగా ఉన్నాడు. డా. వై ఎస్ రాజశేఖరరెడ్డిగారు రైతు ముఖ్యమంత్రిగా ప్రపంచ రైతాంగ సదస్సులో పార్టిసిపేట్ చేసేప్పుడు పంచెకట్టుతో, తెలుగువాడి పౌరుషంగా తెలుగురైతును అక్కడ చూపించారు. తెలుగు రైతు ఇట్లా ఉంటాడు. ఇక్కడ స్కీములు ఈ విధంగా ఉంటాయి. జలయజ్ఞం ఇలా వుంటుంది, వ్యవసాయరంగం ఈ విధమైన ప్రాధాన్యతా అంశం అని చేసిన ఘనత గవర్నరుగారి ప్రసంగంలో వారిద్వారా చెప్పారు. గతంలో ఈ పరిస్థితి ఏ విధంగా ఉంది, ఇప్పుడు ఎట్లా ఉంది దరిదాపు 1 కోటి 90 లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం ఉత్పత్తి కావడంకాని, వారిటైంలో ఫిగర్స్ కాని కంపేర్ చేసుకోండి. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి ముఖ్యమంత్రిగారితో పాటు వ్యవసాయం రంగానికి మంచి కలర్ తెచ్చిన వ్యవసాయం శాఖ మంత్రిగారు ఈరోజు సభలో వున్నారు. ఏది ఏమైనా ఈ రోజు రైతుకు సంబంధించి ఒక ఉదాహరణ చెబితాను, రు. 1,850 లు అమ్ముతున్న విత్తనాలను న్యాయపోరాటం చేసి మొక్క వోని ధైర్యంతో రు. 750 లకే ఇప్పించిన ఘనత ఈ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారికి దక్కుతుంది. ఎప్పుడో భగీరథుడి గురించి విన్నాము. ఈ రోజు అపర భగీరథుడుగా రాజశేఖర రెడ్డిగారు ఉన్నారు. నాచిన్నప్పటి నుండి పోలవరం, పులిచింతల అని వింటూనే ఉన్నాము. ఈ రోజు కార్యరూపంలో మనముందు సాకారం చేసి, సోనియాగాంధీగారి నాయకత్వంలోఈ రాష్ట్రప్రభుత్వం రైతుప్రభుత్వంగా ఇంత పెద్దఎత్తున ఎన్ని అడ్డంకులు వచ్చినా ప్రాజెక్టులు చేపట్టింది. ఏదో సామెత చెప్పినట్లుగా ధర్మరాజుగారు చెప్పేవారు బయటవారు మనమీద ఎటాక్ చేస్తే మేము 105 మందిమి అని. అంటే అయిదుగు పాండవులు, 100 మంది కౌరవులు. కాని ఇదెక్కడ దౌర్భాగ్యం అధ్యక్షా, వారికి కోపం వస్తుంది కాని, ఇతర రాష్ట్రాలలో ఏదన్నా ప్రాజెక్టు సాధించుకోవాలంటే, అందరూ ఒకటిగా ఉంటారు. ఆల్‌మట్టి నిర్మాణం జరుగుతుంటే ఇదే తెలుగుదేశం పార్టి అధికారంలో ఉంటే, ఆనాటి కాంగ్రెస్‌పార్టి మనస్ఫూర్తిగా వారి వెనుక నడిచి అందరం కలిసి అక్రమకట్టడం ఆల్‌మట్టిని ఆపాలని పోరాటం చేశాము. వారు ఆరోజు కింగ్‌మేకర్స్ గా ఉన్నారు. ఏదంటే అది శాసించే అధికారం ఉంది. అలాంటి పరిస్థితులలో ఆల్‌మట్టి అక్రమనిర్మాణం ఐపోయింది. ఆ రోజు పోలవరానికి సంబంధించి రెండు మూడు పక్షాలు ఒరిస్సాకు పోయి పిటీషన్ వేయండి, పోలవరాన్ని ఆపండి అని ఈ రాష్ట్రానికి చెందిన ప్రతిపక్షాలు వెళ్లి సూచించారు అంటే చాలా బాధగా ఉంది. ఈ రోజు అందరూ ఒకట్టై అభివృద్ధిలో కలిసి రండని చెప్పడం మినహా మిమ్ములను శాపనార్థాలు

పెడితేనో, ఇంకొకరిని ఏదో అంటే నాకు వచ్చేది ఏమీ లేదు. ఒక సభ్యుడిగా పెద్దల సభలో, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక మంచి ఆత్మవిశ్వాసంతో, ధృడసంకల్పంతో ముందుకు పోతుంటే పర్సనల్‌గా టార్గెట్ పెట్టి ఎన్నో చేశారు. అవినీతి అన్నారు. ప్రాజెక్టుల దగ్గర చర్చ పెడితే కూడా ప్రూవ్ కాలేదు. ఒక్క ఎలిగేషన్ మీద కూడా వెనక్కు పోకుండా సిబిఐ వరకు వెళ్లిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉంది. న్యాయవిచారణ చేశారు. అక్కడా ప్రూవ్ కాలేదు. గతంలో వారి మీద రకరకాల కేసులకు సంబంధించి స్టే ఆర్డరు తెచ్చుకున్నారు. నేను కేవలం కంపేరిజన్‌కు చెబుతున్నాను. అందుకొరకే ఈ రాష్ట్రప్రజలు విశ్వసనీయతకు వోటువేశారు. నయవంచనను పక్కకు పెట్టారు. విశ్వసనీయతనే రాజశేఖర రెడ్డి కేరాఫ్ అడ్రసుగా, సోనియాగాంధీగారి నాయకత్వంలో, మిస్టర్ క్లీన్ ప్రైంమినిస్టర్ మన్‌మోహన్ సింగ్‌గారి సారధ్యంలో ఈ రాష్ట్రంలో అభివృద్ధికి వోటేశారు, సంక్షేమానికి వోటేశారు. పావలా వడ్డీకి వోటేశారు. పేదరిక నిర్మూలన పథకాలకు వోటేశారు. జలయజ్ఞానికి వోటేశారు. గృహనిర్మాణ పథకం, ఇందిరమ్మ ఇండ్లకు వోటేశారు. రీఆంబర్స్‌మెంట్ ఆఫ్ స్కాలర్‌షిప్స్‌కు వోటేశారు. ప్రపంచంలో ఇలాంటి ఏ రాజకీయ నాయకుడిని చూడలేదు. ఆరోగ్యశ్రీ ద బెస్ట్ అని చెప్పినవారు అపోజిషన్‌లో కూడా వున్నారు. వెంకయ్యనాయుడుగారు లాంటివారు అక్కడ ఇక్కడ కొంతమంది మాట్లాడారు కొంతమంది మనసులలో అభిందించారు. ఏ ఒక్కరైనా అభినందించాలి. అధ్యక్షా, నేను నా ప్రసంగంలో ఇంకా ముందుకు పోయే ముందు, ప్రతిపక్షాలు మంచిని మంచి అనాలి. చెడును చెడు అనాలి. నిర్మాణాత్మకతను ఎత్తి చూపాలి. ఇంత పెద్ద కార్యక్రమాలు లక్ష కోట్లతో జరుగుతుంటే ఒక్క మంచి కార్యక్రమం కూడా వీరికి కనిపించలేదు. వ్యవసాయ రంగము, ఇరిగేషన్ రంగము, సంక్షేమ రంగము, నిరుద్యోగ నిర్మూలన, విద్యాభ్యాసం, పారిశ్రామిక రంగం, సాంఘిక సంక్షేమం ఏదైనా తీసుకోండి. ట్రైబల్ వెల్ఫేర్ లో గిరిజనులకు నిన్నటికి నిన్న 11 లక్షల 44 వేల ఎకరాలను గిరిపుత్రులకు ఇచ్చిన ఘనత ఈ రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వానికి అటవీహక్కుల చట్టం క్రింద దక్కుతుంది. దళిత సంక్షేమం, బలహీన వర్గాల సంక్షేమానికి ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ లో 28 లక్షల మంది ఉన్నారు. నేను విద్యార్థి ఉద్యమం నుండి వచ్చాను. స్కాలర్‌షిప్స్ కొరకు ఆనాటి ముఖ్యమంత్రులను కూడా రోడ్డుమీద నిలబెట్టిన సంఘటనలు ఉన్నాయి. చాలీచాలని స్కాలర్ షిప్‌తో హాస్టల్స్‌లో దౌర్భాగ్యపరిస్థితి ఉన్న ఆ జమానాకు ఈ జమానాకు ఉన్న తేడా చూడండి. ఈ రోజున ఇరిగేషన్ ప్రాజెక్టులు పెదఎత్తున వస్తున్నాయి. ఈ రోజున ముఖ్యమంత్రిగారు అందుకొరకే విశ్వసనీయతతో పోదామని అన్నారు. అందుకొరకే విశ్వసనీయతకు మారుపేరుగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలో బ్రహ్మాండమైన పరిపాలన జరుపుతున్నారు.

ఉ. 10. 20

మరి అన్ని రకాలుగా క్రెడిట్ రేటింగ్స్ వస్తే కూడా, ఆర్థికంగా రాబడులు వస్తుంటే కూడా ఆ విధంగా మాట్లాడుతున్నారు. మంత్రి గారు ఇక్కడే వున్నారు. 18 శాతానికి పైగా మనకు రాబడులు వస్తున్న పరిస్థితి వుంది. మనకు ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ ఆ విధంగా వుందంటే ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక మంత్రి గారికి ఈ సభ తరపున అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం వున్న నేపధ్యంలో కూడా మన ప్రభుత్వానికి ఎఫెక్టివ్ అండ్ కన్‌స్ట్రక్టివ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, విజనరీ మేనేజ్‌మెంట్ వుంది కాబట్టే ఈ రకమైన పరిస్థితి మనకు వున్నది.

ఏది ఏమైనప్పటికీ, 77 ప్రాజక్టుల ద్వారా 10 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకువస్తున్నాము, 3 కోట్ల మందికి సురక్షిత త్రాగునీరు అందుతోంది. 12 ప్రాజక్టులను పూర్తి చేసాము, 13 ప్రాజక్టులు

సాక్షికంగా పూర్తి చేసి ఆయకట్టులకు నీటిని జలయజ్ఞం ద్వారా విడుదల చేసే పరిస్థితి మనకు ఈనాడు వుంది. తెలంగాణా ప్రాంతంలో 16.40 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యాలను కల్పించేందుకు రు.38,500 కోట్ల ఖర్చుతో ప్రాజక్టులను నిర్మించడం జరుగుతోంది. ప్రతిష్టాత్మకమైన, చారిత్రాత్మకమైన ప్రాణహిత, చేవెళ్ల సాగునీటి ప్రాజక్టును ఈ ప్రభుత్వం చేపట్టింది. ఇది అభివృద్ధి పథం కాదా, అభివృద్ధి పథం వైపు వేసే అడుగు కాదా అని నేను అడుగుతున్నాను. పచ్చ కామెర్ల వారికి లోకమంతా పచ్చగానే కనపడుతుందన్నట్లుగా వుంది వారి వ్యవహారం. వారు కళ్లుండీ చూడలేని వారు, చెవులుండీ వినలేని వారు. వారికి ఈ అభివృద్ధి కనపడదు, వినపడదు. ఈ రోజు జలయజ్ఞం ద్వారా 192 మండలాలలో 6,553 గ్రామాలలో 2.54 కోట్ల మంది జనాభాకు త్రాగునీరు అందించే కార్యక్రమాన్ని చేస్తున్నారు.

ఇక్కడ వ్యవసాయ రంగంతోపాటు, జలయజ్ఞంతోపాటు, సాంఘిక సంక్షేమం తోపాటు, పావలావడ్డీకే రుణాలతోపాటు, మహిళా సాధికారత కార్యక్రమం కూడా పెద్ద ఎత్తున జరుగుతోంది. రు.11,000 కోట్ల పై చిలుకు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా ఇచ్చి, వారికి అభయ హస్తం కార్యక్రమం ద్వారా చేయూతను అందించి ఈ భారత దేశ చరిత్రలో ఎక్కడా చూడని విధంగా కార్యక్రమాలను రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం చేస్తున్నది. మహిళా సాధికారిత క్రింద చూసుకుంటే, హోంమంత్రి పద వినే ఈ దేశంలో ఇంతకు ముందెన్నడూ లేని విధంగా ఒక మహిళకు ఇవ్వడం జరిగింది. అక్కడ లోక్‌సభ స్పీకర్ పదవిని ఒక మహిళకు ఇవ్వడం జరిగింది, ఇక్కడ హోంమంత్రి పదవిని ఒక మహిళకు ఇవ్వడం జరిగింది. మొత్తం ఆరుగురు మహిళలకు మంత్రివర్గంలో స్థానం కల్పించిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికే దక్కింది. ఇట్లా చెప్పుకుంటూ పోతే చాలా వున్నాయి.

ఆనాడు వారి ప్రభుత్వం కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం గురించి చెప్పుకుని ప్రచారం చేసుకుని అధికారంలోకి వచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత దానిని వదిలేస్తే, పేదవాడికి ఆహార భద్రత కల్పించాలని ఈ రోజు పెరుగుతున్న ధరలను దృష్టిలో వుంచుకుని, రు.103 లకే నిత్యావసర వస్తువులను ముఖ్యంగా పప్పు దినుసులను ఇచ్చి, కిలో రెండు రూపాయలకే బియ్యంను 30 కిలోల వరకు ఇవ్వడం జరుగుతోంది. మా ముఖ్యమంత్రి గారు ముఖ్యంగా రెండు హామీలు ఇచ్చారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను కూడా ఎక్కడా పట్టించుకోలేదు. వారు క్యాష్ ట్రాన్స్‌ఫర్ స్కీమ్ అని అన్నారు. కాని అది కన్నింగ్ ట్రాన్స్‌ఫర్ స్కీమ్‌గా వున్న నేపద్యంలో వారిని ప్రజలు తిరస్కరించారు. రంగుల కలలను చూపిస్తూ, కలర్ టివిలను ఉచితంగా ఇస్తామని చెప్పారు. మేము అటువంటి హామీలను ఎక్కడా ఇవ్వలేదు.

ఉచిత విద్యుత్, అభయహస్తం, 30 కిలోల వరకూ కిలో రెండు రూపాయలకే బియ్యం, వ్యవసాయ రంగానికి 9 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా, వంటి కొన్ని ఆచరణ సాధ్యమైన హామీలను ఈ ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. మేము చెప్పనివి రాజీవ్ ఆరోగ్యశ్రీ కూడా ఇంప్లిమెంట్ చేసిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి వున్నదని నేను ఎంతో గర్వంగా చెప్పదలచుకున్నాను. వారు విమర్శ కోసం విమర్శ చేస్తున్నారు, కాని అది చాలా శోచనీయం.

ఏది ఏమైనా ప్రజల కోసం పుట్టిన ఒక నాయకుని ఈ ప్రపంచ చరిత్రలో ఎక్కడైనా చూపించండి, మన వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారికి సాటియైన వారు ఈ ప్రపంచంలో ఎక్కడా లేరు. వారు అమలు చేస్తున్న స్కీములను చూసి జయహో రాజశేఖరా అంటున్నారందరూ. నేను తరచూ ఢిల్లీ వెళుతూ

వుంటాను. అక్కడి వారు అంటున్నారు, మీ ముఖ్యమంత్రి గారి దగ్గర ఏమైనా మంత్ర దండం వున్నదా, అన్ని స్కీమ్‌లను ఏ విధంగా చేయగలుగుతున్నారని అడుగుతున్నారు. ఒక తెలుగువాడిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడిగా నేను చాలా గర్వపడుతున్నాను. ఇది సుపరిపాలన, మేలు కోరే పరిపాలన, బడుగుల పరిపాలన, రైతుల సంక్షేమం కోరే పరిపాలన. మన రాష్ట్రాన్ని వ్యవసాయాంధ్రప్రదేశ్‌గా, విద్యాంధ్రప్రదేశ్‌గా, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మన ముఖ్యమంత్రి గారు మారుస్తు న్న పరిస్థితి మనకున్నది.

ఇక రైతులకు మినిమమ్ సపోర్ట్ ప్రైస్ విషయాన్ని చూసినట్లయితే గత ప్రభుత్వంలో రు.10 పెంచితే ఈనాడు ఒకేసారి ఈ ప్రభుత్వం రు.300 పెంచింది. దగ్గర దగ్గరగా రు.1000 వరకూ వరికి మద్దతు ధరను ఇచ్చిన ఘనత మా నాయకురాలు సోనియాగాంధీ గారికే దక్కింది. రు.70,000 కోట్లు రుణాల మాఫీ చేయగా, మన రాష్ట్రానికి సంబంధించి రు.16,000 కోట్ల మొత్తాలను మాఫీ చేసి కోటి మంది రైతు కుటుంబాలకు ప్రయోజనాన్ని కల్పించడం జరిగింది ఏది ఏమైనప్పటికీ, ఇటువంటి వినూత్నమైన, విశిష్టమైన, విలక్షణమైన, ప్రత్యేకమైన అభివృద్ధియుతమైన, అర్థవంతమైన, పేద వారికి, రైతులకు మేలు చేసే ఈ కార్యక్రమం చేసినందులకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి అభినందనలు.

మరి కొంత మందికి ఇది చాలా బాధగా వుండవచ్చును. వారు డైజెస్ట్ చేసుకోవాలి. వారు అర్థం చేసుకోవాలి. ఇది వాస్తవమైన పరిస్థితి. వాస్తవ దృక్పథంతో ఇచ్చిన మేలు పండు కాని, మేడి పండు కాదని మనవి చేస్తున్నాను. ఈ రోజు అనేక కూటములు వచ్చాయి. రాజకీయపరంగా చెప్పడం కాదు. కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టాలంటారు. ఎందుకు ఓడగొట్టాలో మాత్రం చెప్పరు. ప్రపంచ నాయకులు పొగుడుతున్నందువల్లనా, లేక వైఎస్ చేస్తున్న అభివృద్ధిని చూడలేకనా లేక అభివృద్ధి రేటును చూడలేకనా, ఎందుకో నాకు అర్థం కాదు. మరి వారు ఎందుకు ఈ విధంగా నెగిటివిజమ్ వైపు పోవాలని అడుగుతున్నాను. మేము అపోజిషన్‌లో వున్నపుడు ప్రజా వ్యతిరేక విధానాలుంటే చెప్పాము తప్ప వ్యక్తిగత ద్వేషంతో మాత్రం ఎప్పుడూ మాట్లాడలేదు. వారు వ్యక్తిగత ద్వేషంతో, అన్‌పార్లమెంటరీగా కూడా మాట్లాడారు.

ఎన్నికల రిజల్ట్స్ చూసిన తరువాత ఆసుపత్రిలో చేరతారని కూటమి నాయకులు ఒకరు చెప్పారు. మరి వారి జాతకం ఏమో కాని, ఆ చెప్పినాయనే ఆసుపత్రిలో చేరారు. అందుకు మాకు సంతోషం కాదు కాని, పైన తథాస్తు దేవతలు వున్నారు. మంచిని పెంచుమన్నా, మంచిని మించింది లేదనే సూక్తి ఒకటుంది. మనసులో మాట అనే పుస్తకంలో వారు ఒకటి వ్రాసుకుంటారు, బయటకు ఒకటి చెబుతారు. తెలంగాణా అంశానికి సంబంధించి రోశయ్య గారి అధ్యక్షతన ఒక కమిటీని వేసారు. మేము చిత్తశుద్ధితో వున్నాము. ఈ రోజు వున్న దౌర్భాగ్యకరమైన పరిస్థితి ఏమిటంటే, ఫలానా ఎం.పి గారు కనిపించడంలేదని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదులు చేసిన పరిస్థితి మా ఎం.పి లకు రాదు.

గుడిసె లేని ఆంధ్రప్రదేశ్ వుండాలనే ధ్యేయంతో పెద్దఎత్తున గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. వారి హయాంలో 47 లక్షల ఇండ్ల నిర్మాణం లక్ష్యం కాగా, మా ప్రభుత్వంలో మాత్రం 40 లక్షల ఇండ్ల నిర్మాణం పూర్తయింది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం క్రింద మొత్తం 87 లక్షల గృహాలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నాము. ఇంత పెద్ద మొత్తంలోఇండ్లను నిర్మిస్తున్నపుడు మనం చాలా పారదర్శకంగా వుండాలని ముఖ్యమంత్రి గారు అన్ని రకాలుగా కార్యక్రమాలను చేసారు.

రాష్ట్ర ఆర్థిక వనరులను 4 ముఖ్యమైన అంశాల క్రింద తీసుకుంటే, ప్రణాళికా వ్యయం, అభివృద్ధి వ్యయం, సాంఘికాభివృద్ధి వ్యయం, మూలధన వ్యయంగా ఉంటాయి. దేశంలో అత్యున్నత సంస్థలైన క్రిసెల్ కాని, ఫిచ్ కాని, కేయర్ కాని, మన రాష్ట్రానికి 'ఎ' గ్రేడ్ రేటింగ్ ఇచ్చారు. ఫిచ్ వారైతే ఎ ప్లస్ గ్రేడ్ ఇచ్చారు. దానికి గాను ఈ ప్రభుత్వానికి అభినందనలను తెలియజేస్తున్నాను. ఆర్థిక మంత్రిగారు తనకున్న అనుభవంతో, ఎఫెక్టివ్ సెన్స్‌తో, ముఖ్యమంత్రి గారి కుడి భుజంగా వుండి కార్యక్రమాలను చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ, అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నందుకు వారిని అభినందిస్తున్నాను.

దళితుల సంక్షేమం విషయానికి వస్తే, 1999లో వారు రు.11.38 కోట్ల నిధులను దళిత సంక్షేమానికి ఖర్చు పెట్టారు. దానిని తరువాత 3.6 శాతానికి కుదించడం జరిగింది. 1999లో బలహీన వర్గాల వారి ఓట్లను పొందడం కోసం ఆదరణ అనే కార్యక్రమాన్ని పెట్టడం జరిగింది. అది ఆ తరువాత ఎక్కడకు పోయిందో ఎవరికి తెలియదు. విద్యార్థులకు మెస్ ఛార్జీల విషయంలో 1999-2004 మధ్య కాలంలో వారి మెస్ ఛార్జీలను ఎప్పుడూ పెంచిన పాపాన పోలేదు. ఈ రోజు దానిని 40 శాతం, 50 శాతానికి పైన పెంచడం జరిగింది. కాబట్టే ఈరోజు 18 యూనివర్సిటీలను తీసుకొచ్చి నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో డి.ఎస్.సి.ల ద్వారా ఉపాధ్యాయులను రిక్రూట్ చేసి ఎన్నో కార్యక్రమాలు చేస్తూ, ఏ రంగంలోనూ ఎవరూ కూడా క్రిటిసైజ్ చేయడానికి అవకాశం ఇవ్వకుండా ఎన్నో మంచి కార్యక్రమాలను చేయడం జరుగుతోంది.

దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేకమైన కార్యక్రమాలను చేయడం జరుగుతున్నది. మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లను కల్పించిన ఘనత ఈ దేశంలో వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వానికే దక్కుతుంది. ఫీజుల రీఎంబర్స్‌మెంట్ ఇంతకు ముందు ఎప్పుడూ కూడా ఇంత పెద్దఎత్తున జరగలేదు. స్కాలర్‌షిప్‌ల కోసం బడ్జెట్‌లో 41 పర్సంట్ పెరిగిందని ఇప్పుడే చెప్పారు. గత ప్రభుత్వం తమ బడ్జెట్‌లో రు.287 కోట్లను కేటాయిస్తే, ఈ ప్రభుత్వం ఈ ఏడాది రు. 423 కోట్లను కేటాయించడం జరిగింది. నేను ఎన్ఎస్‌యుఐ బ్యాక్‌గ్రౌండ్‌తో వచ్చిన వ్యక్తిని కాబట్టి చెబుతున్నాను. స్కాలర్‌షిప్పులను ఇంత పెద్ద మొత్తంలో పెంచుతుందని ఎవరూ ఊహించలేదు. ఆ ఘనత వైఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని మనవి చేస్తున్నాను. ఫీజు రీఎంబర్స్‌మెంట్ కూడా రు.50 కోట్ల నుంచి రు.175 కోట్లకు పెంచిన ఘనత వున్నది.

ఉ. 10.30

ఆ రకంగా చెప్పుకుంటూపోతే అంతర్జాతీయ విమానాశ్రయం, పారిశ్రామిక ప్రగతి, అల్యూమినియం బేస్డ్ రెండు ప్రాజెక్టులు రావడానికి, ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలనే ప్రధాన్యతా అంశాలు ప్రియారిటి అంశాలు ఒక వైపు పెట్టుకుంటూనే సమర్థవంతంగా పరిపాలన చేస్తున్నారు. ఈ విధంగా చేస్తున్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్, ఔటర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్‌లు చేపట్టారు. మురికివాడలలో ఏ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది చూడవచ్చు. శానిటేషన్, రోడ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలలో ముందంజలో ఉన్నాము. అటువైపు వారికి ఉన్న మాట అంటే ఉలుకు అంటారే, ఆ విధంగా వారికి ఉలుకు ఎక్కువ. మాట్లాడేటప్పుడు, ఏదైనా విమర్శ చేసేందుకు ప్రతి ఒక్కరికి హక్కు

ఉంది. ప్రతిపక్షాలకు ఆ రైట్ ఉంది. కానీ ఈ రోజు వారు చేసిన విమర్శ చూస్తే, విమర్శ అనే దానికి జీవం ఉంటే సిగ్గు పడుతుంది. ఒక విధంగా ఊసరవెల్లి రంగులు మారుతుంటే సిగ్గు పడుతుంది. ఆ విధంగానే, ఇక్కడ కూడా ఉంది. విమర్శకి ఒక హద్దు ఉంటుంది. ఈ రోజు ఈ విధంగా జయప్రదంగా పని చేస్తున్న ప్రభుత్వానికి సహాయసహకారాలు అందించి గవర్నర్ ప్రసంగంలో రాజకీయాలకు అతీతంగా తోడ్పడవల సిన బాధ్యత ప్రతి ఒక్క సభ్యుడికి, ప్రతీ రాజకీయ పక్షం మీద ఉందని మనసా,వాచా, కర్మణా కోరుతు న్నాను. అనేక రంగాల్లో చెప్పుకుంటూ పోతే చాలా ఉంది.

ఏది ఏమయినా ఈ రోజు ఈ పరిస్థితి చూస్తూ ఉంటే, చాలా సంతోషంగా ఉంది. ఈ రోజు ఈ కార్యక్రమాల్లో గత ఐదు సంవత్సరాల అభివృద్ధి రేట్లతోబాటు అన్ని రకాలుగా కార్యక్రమాలు మీ ముందు ఉంచాను. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో చాలా అంశాలు ఉంచాను. ఉత్తమ వ్యక్తి రాజశేఖరరెడ్డిగారు. బొటాబొటిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని వారు అన్నారు. 33 పార్లమెంట్ సభ్యుల నుండి నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రామ్, భారత నిర్మాణ కార్యక్రమం , రైట్ టు ఇన్ఫర్మేషన్ ప్రోగ్రామ్, ముఖ్యంగా, జెఎన్ఎన్యుఆర్ఎమ్ స్కీమ్స్ దగ్గర నుండి కేంద్ర ప్రభుత్వం సోనియాగాంధిగారి ఆశీస్సులతో, ప్రధాన మంత్రి మన్మోహన్సింగ్గారి చేయూతతో అనేక కార్యక్రమాలు చేస్తూ ఉన్నాము. ఈ రోజు రాహుల్ గాంధి గారు స్వయంగా ఒక సమావేశంలో వచ్చి సోషల్ ఆడిట్ కార్య క్రమాన్ని చూసి, నిజంగా దేశం మొత్తం మీద "Andhra Pradesh is the role model in implementing the National Rural Employment guarantee programme" అని అన్నారు. ఇలాంటి కార్యక్రమం ఉంటే డైరెక్ట్గా పోస్టాఫీసులో వారి అకౌంట్ నుంచి డ్రా చేసుకునే పరిస్థితి ఉంది. సోషల్ ఆడిట్ ఉన్న రాష్ట్రం మనదే. ఆ కార్యక్రమానికి కూడా పేరుపెట్టారు. దానిలో అవినీతి ఉందని చెప్పారు.

మహబూబ్నగర్ జిల్లాను అడాప్ట్ చేసుకుంటానని, అది కరువు జిల్లాఅని , దత్తత చేసుకుంటా నని అక్కడ కూలీలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వలస పోతున్నారని, కరువు జిల్లాఅని ఆ నాటి ముఖ్యమంత్రి చెప్పారు. కానీ ఈ రోజు వెళ్లి చూస్తే, ఇతర ప్రాంతాల నుండి అక్కడకి కూలీలను తెచ్చు కునే పరిస్థితికి అభివృద్ధి రేటు పెరిగింది. కూలీలు అక్కడ దొరకడం లేదు. స్థానికంగా రైతాంగానికి ఏదైనా కార్యక్రమాలు పెట్టుకోవడానికి వారు దొరకరు. ఆ నాటికీ, ఈనాటికి పరిపాలనలో తేడా ఉంది.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాతిరత్నమైన పథకమని, అటువంటి కార్యక్రమాన్ని సోనియాగాంధి ఒక విషన్తో ఇవ్వడం, ఈ రాష్ట్రం దానిని విజయవంతంగా ఇంప్లిమెంట్ చేయడం జరుగుతోంది. అయితే ఐదు ప్రాధాన్యతా అంశాలను పెట్టి అనేక కార్యక్రమాలు రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టం ద్వారా కొన్ని రాష్ట్రాలలో మినహాయింపులు చేసుకున్నారు. ఉత్తరప్రదేశ్లో గొడవ అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తన విచక్షణ లేకున్నా ఐదు ప్రాధాన్యతా అంశాలలో ఎవరూ వివరణ అడగడానికి వీలు లేదని మాయావతీ సర్కారు రూలింగ్ ఇస్తే కాంగ్రెస్ ప్రొటెస్ట్ చేసింది. ఈ రోజు పారదర్శకంగా రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఎవరైనా రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా ఏ సమాచారమయినా పొందవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం, యుపిఏ ప్రభుత్వం చెప్పింది. ఆ దిశలో భయపడవలసిన అవసరం లేదని ముఖ్యమంత్రి అంటారు. దృఢ సంకల్పం, విశ్వసనీయత, మంచి చేయాలనే తలంపుతో ఉంటే, భగవంతుడు అల్లా, జీసెస్, ఏ దేవుడయినా అనుకూలించి రాజు బాగా ఉంటే రాజ్యం బాగా ఉంటుంది. రాజ్యం వీరభోజ్యం అని అంటారు. గొడ్డు

వచ్చిన వేళ, బిడ్డ వచ్చిన వేళ అంటారు. కొంత మంది అడుగు పెడితే కొన్ని కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి. అది మతాశే. ఆ ప్రాంతాలలో నీరు పడకుండా, కరువు తాండవిస్తూ ఉంటుంది. రాక్షస ప్రభుత్వం ఉన్న పరిస్థితిలో ఉంటుంది. మంచి రాజు ఉంటే, మనసులో మంచి కార్యక్రమాలయితే వరుణ దేవుడు కూడా కరుణిస్తాడు, కరుణించాడు. ప్రజలు కళకళలాడుతున్నారు. నీటిపారుదల రంగం కళక ళలాడింది.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ః రాజ్యం వీరభోజ్యం అన్నారు అంటే, ఎవరు దూషించుకోవద్దు. ఫైట్ ఫర్ కింగ్‌డమ్ అన్నారు. ప్రజారాజ్యంలో దూషించుకోవద్దని అంటున్నారు.

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డిః సామెత నేను పుట్టించింది కాదు. అది ఒక సామెత. రాజు అంటే ముఖ్యమంత్రి, అప్పుడు చరిత్రలో రాజులు, ఇప్పుడు ముఖ్యమంత్రి, మంత్రులని అంటాము. వారు ఎందుకు ఉలిక్కి పడుతున్నారో అర్థం కావడం లేదు. వారి పరిస్థితి ఆగమాగంగా ఉంది. కూటమి ఎక్కడ ఉంది? ఒకరు ఉత్తరం దిక్కు, ఒకరు దక్షిణ దిక్కుకు పోయారు. వారి మైండ్‌సెట్ అలా ఉంటే నేనేమి చేయగలను? ఈ రోజు ఉన్న పరిస్థితిలో వాస్తవ విషయాలు చెబుతున్నాను. పరిపాలన సుభిక్షంగా ఉంది. రైతులు, విద్యార్థులు, బలహీనవర్గాలవారు, దళిత వర్గాల వారు, మహిళలు సంతృప్తిగా ఉన్నారు. ఇంకా మా మహిళలకు పావలా వడ్డీ రుణ సదుపాయం కల్పించారు. పావలా వడ్డీ అంటే వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు అనే సమాధానం ఉంది. ఆ రకంగా కార్యక్రమాలు చేసిన ఘనత ఈ ముఖ్యమంత్రికే దక్కిందా లేదా చెప్పమనండి. గతంలో అనేక కార్యక్రమాలు వారు చేశారు.

ప్రపంచ బ్యాంక్ జీతగాడు అని చెప్పిన పార్టీలు ఉన్నాయి. బాబు జమానా అవినీతి ఖజానా అని చెప్పిన వారు అనేక పుస్తకాలు వ్రాసిన వారున్నారు. వారు ఈ రోజు మమ్ములను వదిలిపెట్టి అటు పోయారు. మా వైపు ఉంటే వారు కళకళలాడుతూ ఉండేవారు. ఈ రోజు పరిస్థితి వారు బేరీజు వేసుకో వాలి. కిలాడి మాటలు చెప్పే ఒకాయన ఒక ప్రాంతాన్ని కమర్షియల్ చేసుకొని చెప్పుకునే ఆయన పరిస్థితి ఆగమాగంగా ఉంది. సొంత పార్టీలో గందరగోళంగా ఉంది. ఇవన్నీ మేము సంతోషంతో చెప్పే మాట కాదు. చిత్తశుద్ధి విశ్వసనీయత ఉండాలని అంటున్నాము. మంచి మంచి కార్యక్రమాలు చేస్తున్నాము.

ఒక చిన్న కథ చెబుతాను. వినండి. ఒక బాలుడు నీటి ప్రవాహం ఒడ్డున కూర్చుని ఉన్నాడు. ఆ చిన్న బాలుడు కాలువ గట్టు క్రింద కూర్చున్నప్పుడు నీటి ప్రవాహం చూస్తూ ఉంటే, ఆ ప్రవాహంలో ఒక తేలు పోతోంది. పాపం, జాలిపడి సహాయం చేద్దామని ఒడ్డుకి తెస్తాడు. ఒడ్డుకి తెచ్చినప్పుడు కుట్టి పోతుంది. మళ్లీ బాలుడు దానిని వదలడం లేదు. దీనిని అటువైపు పోతున్న ఆ మనిషి పేరు చెబుదామన కున్నాను. వద్దులేండి. పేరు ఎందుకు. అపోజిషన్ పార్టీలోని పెద్దాయన చూసి అది కరుస్తున్నా అలాగే చేస్తున్నావేంటి అని అడిగితే ఆ బాలుడు ఇలా అన్నాడు, నా ధర్మం నేను చేస్తున్నాను. దాని ధర్మం అది చేస్తోంది. ఈ రోజు రాజశేఖరరెడ్డిగారు ఎన్ని విమర్శలూ, కువిమర్శలూ వచ్చినా, వారి ధర్మం వారు పాటిస్తూ ఉన్నారు. కాలకూటాలు కక్కుతున్నా లెక్క చేయకుండా, దైవం అనుగ్రహంతో, ప్రజల అనుగ్ర హంతో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో అడుగులు వేస్తూ ముందుకు పోతున్న మా మంచి ముఖ్యమంత్రి మా ప్రజా ముఖ్యమంత్రి అన్ని వర్గాల సంక్షేమం కోరే ముఖ్యమంత్రి అని చెప్పడం నా ఉద్దేశ్యం. ఈ రోజు భూదానంలో, జలయజ్ఞంలో సర్ ఆర్థర్ కాటన్‌గా అపర భగీరథుడిగా, ఆరోగ్యప్రదాతగా వారిని కీర్తిస్తున్నా

రంటే, అర్థం చేసుకోవాలి. ఈ రోజు అరుంధతీరాయ్ నవల వ్రాసారు. దానికి ఒక రచయిత్రి అభి నందన తెలిపారు. ఆమె ఏమి అంటారంటే, అరుంధతీరాయ్‌కి అంత డబ్బు వచ్చినందుకు, ఆమె నవ లకు పేరు వచ్చినందుకు నా వళ్లు మండడం లేదు. ఆమె తన నవల ద్వారా ప్రపంచ పాఠకులని తన వైపు మళ్లించుకున్నందుకు భాదగా ఉంది అన్నట్లుగా, ఈ రోజు అభివృద్ధి సంక్షేమ పథకాలతో ఒక మోడల్ గవ ర్నెన్స్‌తో, ప్రపంచాన్ని అట్రాక్ట్ చేస్తూ, అమెరికాలో కూడా కొనియాడబడడం జార్జ్‌బుష్‌గారితో కూడా అభి నందించబడి, వరల్డ్ అగ్రికల్చరల్ ఫోరమ్‌తో అగ్రికల్చర్ అవార్డ్‌పొంది, వినూత్నమైన కార్యక్రమాలతో కొని యాడబడుతున్నారనే బాధ వారికి ఉంది.

ఉ. 10. 40

దీనిలో కంపారిజన్ తప్ప వేరే ఉద్దేశ్యం లేదు. కాబట్టి నేను చెప్పేది ఏమిటంటే అనేక కార్యక్రమాల గురించి ఫిగర్స్‌తో సహా గవర్నర్ గారి స్పీచ్‌లో వున్నాయి. ఏదేమైనా, రాష్ట్రం అభివృద్ధి పథం వైపు పోవడం కోసం సంక్షేమం, అభివృద్ధి విజయవంతం కావడం కొరకు దయచేసి నిర్మాణాత్మకంగా ముందుకు రండని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు చైర్మన్ గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ, అర్థవంతంగా, సమర్థవంతంగా, నిర్మాణాత్మకంగా ఈ యొక్క పెద్దల సభను ఆరోగ్యప్రదంగా నడుపుకుందామని ఈ సందర్భంగా కోరుతూ నేను ముగిస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

శ్రీ షేక్ హుస్సేన్: అధ్యక్షా, ఈ రోజు 8 వ శాసన పరిషత్తు సభలో గౌరవ సభ్యులు శ్రీ సుధాకర రెడ్డి గారు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అంశాన్ని ప్రవేశపెడుతూ చేసినటువంటి ప్రసంగానికి సమర్థన తెలుపుకుంటున్నాను. గవర్నర్ ప్రసంగం "పాత, కొత్తల మేలు కలయిక క్రొమ్మెరంగులు చిమ్మగా' అన్నట్లుగా సాగింది. మేము చేసినటువంటి పాత పథకాలనన్నింటిని మరొకసారి వల్లించుకుంటూ చేయబోయేటటువంటి కొత్త పథకాలు ఏమిటి? పాత పథకాలను ఏ విధంగా మెరుగు దిద్దాలి? ప్రజలను ఉద్ధరించేటటువంటి కార్యక్రమంలో ప్రభుత్వం ఏ విధంగా పురోగమించాలి అనే విషయాన్ని కూలంకషంగా గవర్నర్ గారు తన ప్రసంగంలో తెలియపరచడం మిక్కిలి ముదావహమైనటువంటి, హర్షించదగినటువంటి విషయంగా నేను అభిప్రాయపడుతున్నాను. ఈ రోజు మనం ప్రజాస్వామ్య ప్రభుత్వంలో కొనసాగుతున్నాం. కాబట్టి ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు, అన్ని వర్గాల నాయకులు, అన్ని వర్గాల వాళ్ళం కూర్చోగలుగుతున్నాం. అట్టడుగున వున్న వారికి కూడా సంక్షేమ పథకాలు చేరేటటుంటి పద్ధతి ఈ రోజు మనం ఈ ప్రభుత్వంలో గమనిస్తున్నాం. అందుకే అబ్రహాం లింకన్ అన్నట్లు "Democracy is for the people, of the people, by the people" ఈ రోజు ప్రజల చేత ఎన్నకోబడినటువంటి ప్రతినిధులు ప్రజలను మెప్పించి, ప్రజాస్వామికంగా ఎన్నికలలో గెలవవలసినటువంటి అవసర అగత్యాలు ఎంతైనా వున్నాయి. కాని, 2009, మే లో జరిగినటువంటి ఎన్నికలను పరిశీలిస్తే ఈ విధంగా సాగలేదేమో ననిపిస్తోంది. ప్రతిపక్షాల వాళ్ళు క్షమించాలి. అధ్యక్షా, ఆ ఎన్నికలు కేవలం వంచనకు, విశ్వసనీయతకు మధ్య జరిగినవని నేను అభిప్రాయపడుతున్నాను. గతంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటన్నింటిని వమ్ము చేసి ఏదీ సక్రమంగా కొనసాగించక 1996 లో ప్రవేశపెట్టినటువంటి పథకాన్ని 1999 లో జరిగిన ఎన్నికలకు ముందు అటకెక్కించి 1999 ఎన్నికలలో గెలవడం కోసం మరొక కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడం, ఈ విధంగా చాలా పథకాలు గందరగోళమైపోయి వాటన్నింటిని తిరిగి పునశ్చరణను చేయలేకపోయింది.

నూతన పథకాలు ఎంత వరకు వచ్చాయంటే కలర్ టీవీల నుండి నగదు బదిలీ పథకం వరకు ఇలా చాలా పథకాలు వచ్చినాయి. తరువాత చివరలో పాశుపతాస్త్రం వేసినట్లు ఆల్ ఫ్రీ అనే అస్త్రాన్ని వేశారు. గతంలో వీటన్నింటిని ప్రజలు చూశారు. బాగా గమనించారు. ఇవన్నీ ఎండమావులని, మృగతృష్ణ అని ప్రజలకు తెలుసు. అక్కడ నీళ్ళు త్రాగడానికి ప్రయత్నం చేయవలసిందే కాని, నీళ్ళు దక్కవు. అందుకోసమే ప్రజలు కాంగ్రెస్ పార్టీని మరొకసారి దిగ్విజయంగా గెలిపించడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

నేను మరొక విషయాన్ని మనవి చేస్తున్నాను. అదేమిటంటే ఇక్కడ ఒక కూటమి ఏర్పాటైంది. చతుష్టయం కూడి నారు. అభాండాలు, మరి అబద్ధాలు అనేక విధాలైనటువంటి అస్త్ర శస్త్రాలతో వాళ్ళు ప్రజల ముందుకు పోతున్నారు. ఇక్కడ ఒక్కడే "అంగ త్రాణ కృపాణ బాణాధరుడై అంగమ్ములుప్పొంగ దుస్సంగ స్వార్థ మదే భ కుంభములపై'' యుద్ధరంగంలోకి ఒక్కడే దూకినాడు.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ప్రజలు విశ్వసనీయత నీపై వుంది, నిన్ను గెలిపిస్తున్నామని చెప్పి గెలిపించడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

మరి ఈ విషయం "మెచ్చనంటావ నీవు నీవిక మెచ్చుకుంటే మించి పోయెను, కొయ్య బొమ్మలు మెచ్చు కళ్ళకు కొములుల సౌరెక్కునా"

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఎవరు మెచ్చినా మెచ్చక పోయినా మేమైతే ప్రవేశ పెట్టాం. ప్రజలు మా వైపు వున్నారు. ప్రజలు మమ్ములను హర్షించినారు. తిరిగి పరిపాలించమని అధికారాన్ని కట్టబెట్టినారు. ఇదైతే నగ్న సత్యం. ఇప్పుడు ఒకటి చాలా బాధాకరమైన విషయాన్ని చెపుతున్నాను అధ్యక్షా. ప్రాజెక్టులు, సాగునీరు, వ్యవసాయం. సుధాకర్ రెడ్డి గారు కూడా స్పృశించినారు. అధ్యక్షా, కలలు కంటారు. వ్యవసాయదారులే కాదు. ప్రజలు కాదు. కవులు కూడా. ఒక కవి అన్నట్లు :

"పాగా చుట్టి జలత్రమున్ గొని వయో భద్రుండు
మా ఆంధ్రుండు ద్యోగ ప్రౌఢిమ గట్టు పై నిలువగా
ద్యోవీధి కేల్మోడ్చి కృష్ణ, గోదావరులన్ మలంచి నజరాన పెట్టవే
క్షేత్ర గంగార్ఘ్యం మా కృషీశ్వరుని లోకరాధ్య కావింపదే "

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

దీనిని డా. బోయి భీమన్న గారు చెప్పారు. మా కృషీశ్వరుని లోకారాధ్యుని చేస్తుంది. మా కృషీశ్వరుడు లోకారాధ్యుడు అవుతాడని చెప్పినట్లు ఎందరో కన్న కలలన్నీ 1994 నుంచి 2004 వ సంవత్సరం వరకు 10 సంవత్సరాలపాటు నెరవేరలేదు. ఈ కృషీశ్వరుడు లోకారాధ్యుడు కాలేదు కాని లోకం మీద పడి బిచ్చమెత్తుకోవాల్సినటువంటి దౌర్భాగ్యకర పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చింది. ఆ 10 సంవత్సరాల కాలంలో ప్రాజెక్టుల నిర్మాణానికి కేటాయించినటువంటి సొమ్ము కేవలం రూ.10,392 కోట్లు మాత్రమే. దీని వల్ల 10.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమం మాత్రమే చేయగల్గినారు. అటువంటివారు కూడా ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు బాగా లేవు, ఈ పథకాలల్లో లొసుగులున్నాయి, ఈ పథకాలలో చేసేదంతా అవినీతే అని చెబుతున్నారంటే ఇది చాలా బాధాకరమైనటువంటి విషయం. 2004 వ సంవత్సరం తరువాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటగా దాదాపు రూ. 46 వేల కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది. వీటిల్లో చేవెళ్ళ – ప్రాణహిత ఇత్యాది ప్రాజెక్టులు చేరిపోగా మిగిలినటువంటి వాటి ప్రాజెక్టుల అవసరాన్ని గురించి చాలా మంది ప్రజానీకము, రైతాంగం కోరడం వల్ల దాదాపు 81 ప్రాజెక్టుల వరకు అయినాయి. వాటన్నింటిని పూర్తి చేయడానికి ప్రభుత్వం సంసిద్దత చూపించిందంటే అది ఎంతో సంతోషించదగిన విషయం.

ఉ. 10.50

ఈ రోజు ఒక కోటి ముప్ఫైఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే కృతనిశ్చయంతో ఈ ప్రభుత్వం పురోగమిస్తోందంటే ఎంతో హర్షించదగిన విషయం. ఇటువంటి సందర్భంలో ఈ ప్రభుత్వాన్ని విమర్శించడం హేతుబద్ధమా? అని నేను తమద్వారా గౌరవ సభ్యులను అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈనాడు ప్రభుత్వం యొక్క కల సాకారమైతే మొత్తం ఈ దేశానికే అన్నం పెట్టేటువంటి అన్నపూర్ణగా ఈరాష్ట్రం ఎదుగుతుంది, ఎంతో సమృద్ధిని సాధించగలుగుతుంది, మన రాష్ట్రం ధాన్యాగారంగా రూపుదిద్దుకుంటుంది అనేటువంటి విషయాన్ని మనం ఏ మాత్రం కాదనలేము. పది సంవత్సరాల కాలం ప్రజలను గూర్చి పట్టించుకోలేదు కాబట్టే మొన్న ఎలక్షన్లలో కూటమిగా ఏర్పడడం జరిగింది. అది మహాకూటమి. దాన్ని నేను చతుష్టయ ఉపకల్పన అంటున్నాను. దుష్ట అని నేననలేదు. వెనకనుండి ఎవరో అన్నారు.

(ప్రతిపక్ష సభ్యులవైపు నుండి అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సార్, షేక్‌హుస్సేన్‌గారు మంచి ఆరేటర్, కవి కూడా. ఆయన నాకు బాగా తెలుసు. పుట్టపర్తి నారాయణాచార్యులవారి శిష్యులు. అందుకనే పూర్వాశ్రమంలో మాకు బాదరాయణ సంబంధం ఉంది. ఒకసారి చతుష్టయమని అన్నారు, దుష్ట అని ఆయన అనలేదు వేరెవరో అన్నారు. I am not coming in the way. మళ్లీ రెండోసారి చతుష్టయం అని అన్నారు. ఇదే చతుష్టయం 2004 లోకూడా కట్టాము. కాంగ్రెస్, TRS, CPI, CPM. ఇప్పుడు కూడా మేము నలుగురము ఉన్నాము యాదృచ్ఛికమే కావచ్చు. ఓడిపోయాము.

(అంతరాయం)

మంచి, చెడు నాలుగున్నర దశాబ్దాలు చూశాము. It is a historical blunder done by the Congress. కాంగ్రెస్‌తో కలిపి ఇవే నాలుగు పార్టీలు ఆనాడు అక్కడ ఉన్నాయి, ఇప్పుడు ఇటు వచ్చాము. మేము ఓడిపోయాము. కారణాలు ఏమిటో విశ్లేషిద్దాము. మీరు గెలిచారు. అభినందిస్తాము. దాన్ని కూడా విశ్లేషించి చెబుతాము. కొద్దిగా ఓపిక పట్టండి. మీరు ఒక్కళ్లే కాదు, మేముకూడా మాట్లాడతాము. I can only give a suggestion Sir, వారు దుష్ట అని అనలేదని, వేరెవరో అన్నారని అంటున్నారు, అటూ ఇటూ ధృతరాష్ట్ర కౌగిలి అనుభవించినవాళ్లము మేము. మాకు చాలా అనుభవాలు ఉన్నాయి, అవసరం వచ్చినప్పుడు వాటిని పంచుకుంటాము ప్రస్తుతానికి ఫ్రెండ్లీగా డిస్కస్ చేసుకుందాము.

(అంతరాయం)

MR. CHAIRMAN: No discussion please. Take your respective seats.

శ్రీ షేక్‌హుస్సేన్ : అధ్యక్షా, పువ్వాడ నాగేశ్వరరావు గారు పెద్దలు. అనుభవశాలి. అప్పట్లో పంచపాండవులలాగా అయిదు పార్టీల కలయిక. గతంలో వారు ఇటువైపు కూర్చున్నారు, మీరు అక్కడ కూర్చున్నారు. మేమిద్దరం ఇక్కడకు రావడానికి ఆ కలయికే కారణం. ఆరోజు ఆ కలయిక కేవలం రాజకీయాలవైపు పయనించింది, ఈ రోజు ఈ కలయిక చెప్పుకోడానికి ఏమీ లేక ఆంధ్రరాష్ట్రం మీదకి మహానటులను వదిలిపెట్టి వింతలు చేశారు. తొడలు గొట్టించారు, ఆడబిడ్డల ఇండ్లముందర మీసాలు మెలేశారు. ప్రజలు చూస్తున్నారు.

(ప్రతిపక్ష సభ్యులవైపునుండి అంతరాయం)

అధ్యక్షా, ఏదేమైనా ప్రజలు చాలా విజ్ఞులు, మరొక్కసారి వాళ్లకు ఈ సభనుండి తమద్వారా నమస్కరిస్తున్నాను. ప్రజలు ఖచ్చితమైన తీర్పునిచ్చారు. మరొక్క అయిదు సంవత్సరాల కాలం ఈ ప్రభుత్వం ప్రగతి రథాన్ని ఏ మాత్రం అడ్డంకులు లేకుండా మున్ముందుకు తీసుకుపోతుందనే విశ్వాసం ఈ రాష్ట్రంలో ఉండేటువంటి ప్రజానీకానికి ఉంది కాబట్టే వారు ఈ ప్రభుత్వానికి తిరిగి పట్టాభిషేకం చెయ్యడం జరిగింది. ఈ రాష్ట్రం అవతరించినప్పటి నుండి 2004వ సంవత్సరం ముందు వరకు ఈ రాష్ట్రంలో నిర్మించినటువంటి పక్కా గృహాలు 47 లక్షలు మాత్రమే.

ఉ. 11.00

గూడు లేకపోయినా, కూడుకోసం ఎన్నో తిప్పలు పడి సంపాదించుకొని పొట్టపోసుకునే సామాన్య ప్రజ నిరుపేద, గర్భ దరిద్రుడు, తలదాచుకోవడానికి ఒక గూడు కావాలి అధ్యక్షా. ఆ గూడు లేకుండా పరితపించేటటువంటి వాని యొక్క ఆర్తనాదాన్ని విన్నటువంటి ప్రభుత్వం ఇదే. ఈ ప్రభుత్వం కేవలం ఐదు సంవత్సరాల కాలంలో దాదాపు 40 లక్షల ఇళ్లు నిర్మించడం జరిగింది. ఇంకొక 28 లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మొత్తం కట్టింది 47 లక్షల ఇళ్లే. నేను మీరు కట్టినది, మేము కట్టినది కలిపి మొత్తం చెపుతున్నాను.

MR. CHAIRMAN : I am not allowing. Please don't interrupt. Please proceed (addressing Sri. Shaik Hussain).

శ్రీ షేక్ హుస్సేన్ :- అధ్యక్షా, వాస్తవము, నిజం మాట్లాడితే భరించుకోలేనటువంటి పరిస్థితి దాపురించింది. ఏది ఏమైనా 40 లక్షల ఇళ్లు కట్టడం ఈ ప్రభుత్వానికే సాధ్యమయింది అని చెప్పి నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను.

(సభలో సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, దాదాపు 28 లక్షల ఇళ్లు ఇంకా నిర్మాణంలో ఉన్నాయి. ఈ ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం 80 లక్షల పక్కా గృహాలు పూర్తి చేయాల్సినటువంటి అగత్యం ఉందని చెప్పేటటువటి దీక్షతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఆ రోజు ఈ రాష్ట్రంలో ఎక్కడ చూసినా పూరి గుడిసె ఉండకూడదు అనేటటువంటి ధృఢ సంకల్పంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది. గతంలో చాలా ప్రభుత్వాలు ఈ పూరి గుడిసె ఎవరిది? ఇది మా పార్టీదా, మీ పార్టీదా అని తరచి చూచి లెక్కలు వ్రాసుకుని ఇచ్చినటువంటి బాపతు. కానీ ఈ రోజు ఈ ప్రభుత్వంలో ఆ విధంగా కొనసాగడం లేదు. అది ఎవరి ఇల్లో కమ్యూనిస్టుదో, కాంగ్రెస్‌దో, తెలుగుదేశందో, ఇంకొకరిదో ఎవరూ దాని గురించి అడగడం లేదు. అది పూరి ఇల్లు. అక్కడ పక్కా గృహం నిర్మించాలి అనేటటువంటి ఉద్దేశ్యంతోనే ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోందని నేను మీ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇక విద్య విషయంలో గౌరవనీయులు సుధాకర్ రెడ్డిగారు కొంత స్పృశించినారు. నేను చాలా చిన్నప్పుడు 3,4 తరగతులలో ఉండగా చదువుకున్నాను. నేను ఇప్పుడు చెప్పబోయే పద్యం...

శ్రీ బొమ్మిడి నారాయణరావు :- అందరూ చిన్నప్పుడే చదువుకుంటారు.

శ్రీ షేక్ హుస్సేన్ :- అధ్యక్షా, చిన్నప్పుడు ఒక పద్యం చదువుకున్నాను.

దొరలు దోచుకోరు దొంగలెత్తుక పోరు,
భాతృ జనము వచ్చి పంచుకోరు.
విశ్వవర్థనంబు విద్యా ధనంబురా,
లలిత సుగుణజాల తెలుగుబాల.

అని మూడవ తరగతి చదివేటప్పుడు నేర్పించినారు అధ్యక్షా, కాని అటువంటి విద్యా ధనాన్ని ...

శ్రీ బొమ్మిడి నారాయణ రావు :- జంధ్యాల పాపయ్య శాస్త్రి గారిది, భతృహరి సుభాషితాల నుంచి తీసుకున్నారు.

శ్రీ షేక్ హుస్సేన్ :- అయ్యా, జంధ్యాల పాపయ్య శాస్త్రిగారు వ్రాసినారు. ఎందుకు అబద్ధాలు చెబుతారు... తెలుగు బాల అనే శతకంలో. బయట నాతో మాట్లాడండి. అది ఏ పుస్తకంలోదో, ఎప్పుడు వచ్చిందో చెబుతాను. అధ్యక్షా అటువంటి విద్యాధనాన్ని పొందడం సామాన్యుడి కుమారునికైనా, కుమార్తెకైనా సాధ్యమా. దళితులు, పేదలు, బీదలు, గర్భదరిద్రులు, ఎక్కడ నుంచి వాళ్లు ఫీజులు తీసుకు వచ్చి కట్టి, ఆ విద్యను సంపాదించుకోగలరు? అటువంటి విద్యాధనాన్ని సముపార్జించుకోలేక పోయినటువంటి వానిని వింత పశువు అని పిల్చినారు పెద్దలు, ఆర్యులు. కేవలం ఆ విద్యాధనాన్ని పొందలేక, పరితపించి, పరితపించి ఆవేదనతో, జీవితాలు ఆ విధంగానే కొనసాగవలసిందేనా? ఆ కోర్కెను తీర్చడం కోసమే ఈ రోజు ఈ ప్రభుత్వం ఫీజులు రీ-అంబర్స్‌మెంట్ చేసి, నిరుపేదలందరికీ, బలహీనులందరి సంతానానికి సముచితమైన విద్యను అందించేటటువంటి కార్యక్రమాన్ని చేపట్టింది. ఇది విద్యా యజ్ఞమని నేను మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. లక్ష రూపాయలు ఆదాయం ఉన్నటువంటి వారి పిల్లలకు కూడా ఈ సరస్వతీ యజ్ఞాన్ని ఈ ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతోంది. చాలా పథకాలు ప్రవేశపెట్టినారు. అవి ఏవి? ఎన్నీ ఎంత చెప్పినా, ఎంత దుష్ప్రచారం సాగించినా, వాళ్ళ ఇష్టం వచ్చినట్లు మాట్లాడినా, నిందించినా, బాధించినా, ఇబ్బంది పెట్టినా, ప్రజలు మాత్రం అంగీకరించలేదు. ప్రజలు వాళ్లు ఏ తీర్పు ఇవ్వదలచుకున్నారో, ఖచ్చితంగా అదే తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ రోజు ఆరోగ్యశ్రీ పథకంలో మూడు లక్షల ఆపరేషన్లు జరిగాయని పత్రికలో చూసినప్పుడు నేను పరమానందభరితుడ్ని అయినాను. ఇది ఒక వినూత్నమైనటువంటి సరిక్రొత్త పథకం. ఈ పథకాన్ని చూసి ప్రపంచ దేశాలన్నీ హర్షిస్తున్నాయి. ఇటువంటి మంచి పథకాలని, మంచిని మంచి అని సమర్థించలేకపోయినప్పుడు మనం బాధ పడాల్సింది తప్ప ఏమీ చేయలేము. ప్రతిపక్షాలు నిర్మాణాత్మకమైనటువంటి విమర్శలు చేస్తే, వాటిని గ్రహించడానికి మేము సంసిద్ధంగా ఉన్నాము. కానీ చిలువలు పలువలుగా తమ ఇష్టం వచ్చినట్లు సంక్షేమ పథకాల పట్ల మాట్లాడడం సమంజసం కాదనేటటువంటి అభిప్రాయం నేను మీ ద్వారా వాళ్ళకు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఈ రాష్ట్ర పురోగమనానికి అందరం కలిసి సమైక్యంగా ముందుకు నడిపించడానికి కలిసి రావల్సిందిగా ఈ సభలో మీ ద్వారా మనవి చేస్తూ, ధన్యవాదాలు సమర్పించుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(సభలో హర్షధ్వానాలు)

MR. CHAIRMAN : Now Tea Break for 15 minutes.

(The House adjourned at 11.07 a.m. for Tea Break .)

ఉ. 11.30

(టీ విరామం తర్వాత సభ ఉదయం గం.11.31 ని.లకు తిరిగి సమావేశమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

<u>సభా కార్యక్రమము</u>

<u>కొత్త మంత్రుల, కొత్త సభ్యుల స్వపరిచయ కార్యక్రమము</u>

శ్రీ కె. రోశయ్య (ఆర్థిక శాఖమంత్రి) : అధ్యక్షా, పునర్వ్యవస్థీకరించబడిన మంత్రివర్గంలో కొత్తగా మంత్రులైనవారిని సభకు పరిచయం చేయడానికి మీరు అంగీకరించి అనుమతిస్తే రెండు నిమిషాలలో

వారు తమను తాము సభకు పరిచయం చేసుకుంటారు. అనంతరం కొత్తగా శాసనమండలికి ఎన్నికైనవారు కూడా తమను తాము పరిచయం చేసుకుంటారు.

ఆధ్యక్షా, నేను ఇటీవలే కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన తరువాత తమ ఛాంబర్‌లో ప్రమాణస్వీకారం చేశాను. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు గతంలో నేను చూస్తున్న ఆర్థిక, శాసనసభా వ్యవహారాల శాఖనే మరొకసారి చూడమని ఆదేశించారు. కనుక, నేను సభవారిని ఈ విషయంలో కూడా సహకరించమని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, రోశయ్యగారిని నిండు హృదయంతో అభినందిస్తున్నాను. శాసనపరిషత్తునుంచి పెద్దలు రోశయ్యగారు మాత్రమే మంత్రిమండలిలో ఉన్నారు. వారితోపాటు మరికొందరిని కూడా మంత్రివర్గంలో చేర్చుకుంటే బాగుంటుంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (వ్యవసాయ శాఖమంత్రి) : నా పేరు రఘువీరారెడ్డి. నేను అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, ఏటిసి, వర్షాభావ ప్రాంతాల అభివృద్ధి శాఖలను చూస్తున్నాను.

శ్రీ వట్టి వసంతకుమార్ (గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి) : అధ్యక్షా, నేను రూరల్ డెవలప్‌మెంట్, ఇందిరా క్రాంతి పథం, ఎన్‌ఆర్‌ఈజీఎస్, డ్వాక్రా సంఘాలు చూస్తున్నాను.

శ్రీ పినిపే విశ్వరూప్ (గ్రామీణ నీటి సరఫరా శాఖమంత్రి) : అధ్యక్షా, నేను పన్నెండవ శాసనసభలో ముమ్మిడివరం నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యాను. పదమూడవ శాసనసభలో అమలాపురం నుంచి ఎన్నికైనాను. గ్రామీణ నీటి సరఫరా చూస్తున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ (పంచాయితీరాజ్ శాఖమంత్రి) : అధ్యక్షా, గత ప్రభుత్వంలో గృహనిర్మాణ శాఖను నిర్వహించాను. ఈ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ వ్యవహారాలను చూస్తున్నాను.

శ్రీ మోపిదేవి వెంకట రమణారావు (న్యాయా శాఖమంత్రి) : అధ్యక్షా, నేను న్యాయ శాఖ, టెక్నికల్ ఎడ్యుకేషన్, ఐటీఐలను చూస్తున్నాను.

శ్రీ రాంరెడ్డి వెంకటరెడ్డి (సహకార శాఖమంత్రి) : అధ్యక్షా, నేను సహకార శాఖ, కార్మిక, ఉపాధికల్పన శాఖ, ఫ్యాక్టరీలు, బాయిలర్ల శాఖలను చూస్తున్నాను.

డా. పి. రామచంద్రా రెడ్డి (అటవీ శాఖమంత్రి) : అధ్యక్షా, నేను అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖను చూస్తున్నాను.

శ్రీమతి కొండా సురేఖ (స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి) : అధ్యక్షా, నేను రెండు సార్లు శాయంపేట నుంచి ఎన్నికైనాను. మూడవసారి పరకాలనుంచి ఎన్నికైనాను. ప్రస్తుత మంత్రిమండలిలో స్త్రీ, శిశు సంక్షేమం మరియు వికలాంగుల సంక్షేమ శాఖను చూస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి (రోడ్లు భవనాల శాఖమంత్రి) : అధ్యక్షా, నేను చంద్రగిరినుంచి ఎన్నికైనాను. రోడ్లు, భవనాల శాఖను చూస్తున్నాను.

శ్రీ పిల్లి సుబాష్ చంద్రబోస్ (సాంఘిక సంక్షేమ శాఖమంత్రి) : అధ్యక్షా, రామచంద్రాపురం నియోజకవర్గంనుంచి ఎన్నికైనాను. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నాను.

శ్రీ సి. శిల్పామోహన్‌రెడ్డి (గృహనిర్మాణ శాఖమంత్రి): అధ్యక్షా, కర్నూలు జిల్లా నంద్యాల నియోజకవర్గంనుంచి ఎన్నికైనాను. ప్రస్తుతం గృహనిర్మాణశాఖను చూస్తున్నాను.

శ్రీ పసుపులేటి బాలరాజు (గిరిజన శాఖమంత్రి): అధ్యక్షా, నేను పాడేరు నియోజకవర్గంనుంచి శాసనసభకు ఎన్నికైనాను. గిరిజన సంక్షేమం, మారుమూల ప్రాంతాల అభివృద్ధి శాఖను చూస్తున్నాను.

శ్రీ ఎం. ముఖేష్ గౌడ్ (వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖమంత్రి) : అధ్యక్షా, నేను ఇంతకు ముందు నిర్వహించిన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖనే చూస్తున్నాను. అప్పుడూ, ఇప్పుడూ అదే శాఖ.

శ్రీ ఎస్. విజయరామరాజు (రవాణా శాఖమంత్రి) : సభకు నమస్కారం. నా పేరు శత్రుచర్ల విజయరామరాజు. గతంలో అటవీ, పర్యావరణ శాఖమంత్రిగా పనిచేశాను. ఈసారి ముఖ్యమంత్రిగారు నాకు రవాణా శాఖ కేటాయించారు.

శ్రీ సి. దామోదర్ రాజనర్సింహ (మార్కెటింగ్ శాఖమంత్రి) : నేను ఇంతకు ముందు పాఠశాల విద్యాశాఖ మంత్రిగా ఉన్నాను. ఇప్పుడు నాకు మార్కెటింగ్ శాఖను కేటాయించారు.

(అనంతరం శాసనపరిషత్తుకు కొత్తగా ఎన్నికైన సభ్యులు సభకు పరిచయం చేసుకున్నారు)

శ్రీమతి బలశాలి ఇందిర (నామినేటెడ్) : నేను తూర్పు గోదావరి జిల్లా వాసిని. రాష్ట్ర గవర్నర్‌గారి కోటాలో ఈ సభకు నామినేట్ అయ్యాను.

శ్రీ టి. భాను ప్రసాదరావు (కరీంనగర్) : అధ్యక్షా, నేను కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థలనుంచి ఏకగ్రీవంగా ఎన్నికైనాను.

శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి (మహబూబ్ నగర్) : నేను మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థలనుంచి ఎన్నికైనాను. నేను గతంలో రద్దైన శాసనపరిషత్తులో కూడా సభ్యునిగా ఉన్నాను.

శ్రీ కొండా మురళీధర్‌రావు (వరంగల్) : అధ్యక్షా, నేను వరంగల్లు జిల్లా స్థానిక సంస్థలనుంచి ఎన్నికైనాను.

శ్రీ డి.వి. సూర్యనారాయణరాజు (విశాఖ పట్నం) : అధ్యక్షా, నేను విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థలనుంచి ఈ సభకు ఎన్నికైనాను.

శ్రీ కె. వి. వి. సత్యనారాయణరాజు (తూర్పు, పశ్చిమగోదావరి): అధ్యక్షా, నన్ను చైతన్య రాజు అని కూడా అంటారు. నేను తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల టీచర్స్ నియోజకవర్గంనుంచి ఎన్నికైనాను. రాజశేఖరరెడ్డిగారు మొదటిసారిగా టీచర్ల నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను బలపరిచారు.

శ్రీ సింగం బసవపున్నయ్య (అసెంబ్లి) : నేను గతంలో ఎమ్.ఎల్.ఏ. కోటా నుండి ఎన్నికైనప్పుడు రెండు సంవత్సరాలే వచ్చింది. ఆ తర్వాత తిరిగి ఎమ్.ఎల్.ఏ. కోటాలో ఆరు సంవత్సరాల కొరకు ఎన్నికయ్యాను. ఇప్పటికి రెండు మాసాలయిపోయింది. ఇంకా అయిదు సంవత్సరాల పది నెలలు ఉంది.

శ్రీ జూపూడి ప్రభాకరరావు (నామినేటెడ్) : నేను రెండవసారి గవర్నరు కోటాలో నామినేట్ అయ్యాను.

శ్రీ ఎన్. రాజలింగం (అసెంబ్లి) : నేను వరంగల్ జిల్లా నుండి రెండవసారి ఎమ్.ఎల్.ఏ. కోటాలో ఎన్నికయ్యాను.

శ్రీ షేక్ హుస్సేన్ (నామినేటెడ్) : నేను రెండవసారి గవర్నరు కోటాలో తిరిగి ఎన్నికయ్యాను.

శ్రీ వి. భూపాల్‌రెడ్డి (మెదక్) : నేను మెదక్ జిల్లా లోకల్ బాడీస్ కోటా నుండి రెండవసారి ఎమ్.ఎల్.సి.గా ఎన్నికయ్యాను.

శ్రీ జి. తిప్పేస్వామి (అసెంబ్లి) : నేను 2007 వ సంవత్సరంలో ఎమ్.ఎల్.ఏ. కోటా నుండి మొదటిసారిగా ఎమ్.ఎల్.సి.గా ఎన్నికయ్యాను. మళ్లీ ఇప్పుడు ఎమ్.ఎల్.ఏ. కోటా నుండి ఎలక్టు అయ్యాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లి) : శాసనమండలి పునరుద్ధరించబడిన తర్వాత, 2007 సంవత్సరంలో ప్రప్రథమంగా ఎమ్.ఎల్.ఏ. కోటా నుండి ఎలక్టు అయి వచ్చాను. అయితే లాటరీలో రెండు సంవత్సరాలే వచ్చింది. మళ్లీ రెండవసారి ఎమ్.ఎల్.ఏ. కోటా నుండి ఆరు సంవత్సరాల కొరకు ఎలక్టు కావడం జరిగింది.

శ్రీ బోదకుంటి వెంకటేశ్వర్లు (అసెంబ్లి) : నేను గతంలో మండల పరిషత్ అధ్యక్షునిగా, వరంగల్ జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, వరంగల్ పార్లమెంటు సభ్యునిగా పనిచేశాను. ఇప్పుడు ఎమ్.ఎల్.ఏ. కోటా నుండి ఎమ్.ఎల్.సి.గా ఎన్నికయ్యాను.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు (ఖమ్మం) : నేను ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల నుండి మొట్టమొదటిసారిగా ఈ శాసనమండలికి ఎన్నికయ్యాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు) : నేను 2007 సంవత్సరంలో కృష్ణా, గుంటూరు జిల్లాల టీచర్ల నియోజకవర్గం నుండి గెలిచాను. అయితే లాటరీలో రెండేళ్లు మాత్రమే వచ్చింది. మళ్లీ పోటీ చేసి గెలిచి, ఏప్రిల్ 1వ తేదీన ప్రమాణస్వీకారం చేశాను.

శ్రీ ఐలాపురం వెంకయ్య (కృష్ణా) : నేను కృష్ణా లోకల్ అథారిటీస్ నుండి ఎన్నికయ్యాను. మొదటిసారి రెండు సంవత్సరాలే వచ్చింది. తిరిగి నేను కృష్ణా లోకల్ అథారిటీస్ నుండి ఎన్నికయ్యాను.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : నేను గతంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి రెండు సంవత్సరాల కొరకు ఎన్నిక కాబడ్డాను. తిరిగి ఇటీవల ఆరు సంవత్సరాల టర్మ్ కొరకు ఎలక్టు అయ్యాను.

శ్రీ పోతుల రామారావు (ప్రకాశం) : నేను గతంలో ప్రకాశం జిల్లా కొండెపి ఎమ్.ఎల్.ఏ.గా ఉన్నాను. ఇప్పుడు ప్రకాశం జిల్లా నుండి ఎమ్.ఎల్.సి.గా ఎన్నికయ్యాను.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : నేను గతంలో హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి రెండు సంవత్సరాల కొరకు ఎమ్.ఎల్.సి.గా ఎన్నికయ్యాను. తిరిగి 2009 లో అదే నియోజకవర్గం నుండి ఎన్నికయ్యాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లీ) : నేను గతంలో ఎమ్.ఎల్.ఏ.గా ఎన్నికయ్యాను. వాస్తవానికి నేను ఇక్కడకు రావాలని అనుకోలేదు. ఎమ్.ఎల్.ఏ. గానో, ఎం.పి.గానో పోటీ చేయాలనుకున్నా, అంత స్థోమత లేకపోవడంతో ఇక్కడకు వచ్చాను.

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ (పశ్చిమ గోదావరి) : నేను తెలుగుదేశం పార్టీ తరపున పశ్చిమ గోదావరి జిల్లా లోకల్ అథారిటీస్ నుండి రెండవసారి ఎమ్.ఎల్.సి.గా ఎన్నికయ్యాను.

ఉ. 11. 40

<u>గవర్నరు ప్రసంగము పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ (కొనసాగింపు)</u>

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, కొత్తగా ప్రభుత్వం ఏర్పాటయింది. ఈ సందర్భంగా కౌన్సిల్ గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావలసిన విషయాలు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా ఈ శాసనమండలికి కొత్తగా భవనం నిర్మించవలసిన అవసరం ఉంది. గతంలో కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వెళ్లినపుడు, మా ప్రభుత్వం తిరిగి వస్తే తప్పనిసరిగా నూతన భవనం ఏర్పాటు చేస్తామన్నారు. నిన్న మీ సమక్షంలో జరిగిన బిఏసి మీటింగులో కూడా నేను దీన్ని ప్రస్తావించగా, రోశయ్యగారు కూడా తప్పనిసరిగా దాని మీద చర్యలు తీసుకుంటామని వారు తెలియపరిచారు. అందుచేత, రేపు వచ్చే బడ్జెట్

సమావేశాల్లో ఆర్థిక శాఖ మంత్రిగారు కౌన్సిల్ నూతన భవన నిర్మాణం కొరకు నిధులు కేటాయించి, భవన నిర్మాణాన్ని పూర్తి చేయించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(గౌరవ సభ్యులు బల్లలు చరిచారు)

తర్వాత అసెంబ్లీ మరియు కౌన్సిల్‌కు సంబంధించి కొన్ని జాయింట్ కమీటీలున్నాయి. వీటికి శాసనసభ సభ్యుల్ని ఛైర్మన్లగా వేస్తున్నారు. అలా కాకుండా కొన్ని కమిటీలకు కౌన్సిల్ నుండి కూడా ఛైర్మన్లుగా నియమించే అవకాశాన్ని పరిశీలించవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే, అభివృద్ధి కార్యక్రమాల్లో అన్ని విధాలుగా ఎమ్.ఎల్.సి.లకు కూడా భాగస్వామ్యం ఉండాలి. అన్ని స్థాయిల్లో కూడా అవకాశం కల్పించాలి. ముఖ్యంగా అనేక సంవత్సరాల అనుభవం ఉన్న రోశయ్యగారు గతంలో కూడా శాసనమండలి సభ్యులుగా పనిచేశారు. ఆనాడు కౌన్సిల్‌లో ప్రతిపక్షనాయకుడిగా ఉండి, అద్భుతమైన performance ఇచ్చిన నాయకులు వారు. వారికి భయపడే ఆనాడు శాసనమండలిని కూడా రద్దు చేసే పరిస్థితి వచ్చింది...

(గౌరవ సభ్యులు హర్షధ్వానాలు తెలియచేశారు)

ఈ వేళ శాసనమండలిలో తిరిగి రోశయ్యగారు ప్రవేశించారు. ఇంతకు ముందే అధ్యక్షుల వారు చెప్పినట్లుగా ఈ శాసనమండలికి రోశయ్యగారు గార్డియన్‌గానే కాకుండా, సభ్యులకు, ఈ సభకు కూడా రక్షణ కల్పించవలసిందిగా, కౌన్సిల్ యొక్క ఇమేజ్‌ను పెంచేందుకు తగిన కృషి చేయవలసిందిగా ఈ సభ ద్వారా వారిని కోరుతున్నాను. అన్ని పార్టీలకు రోశయ్యగారు ఆప్తులుగా కనపడతారు. ఆయనలో ఎప్పుడూ కాంగ్రెస్ కలర్ కనపడదు. వారు అందరికీ ఆప్తులుగా, శ్రేయోభిలాషులుగా కనపడతారు. అయితే తమకు విజ్ఞప్తి చేసేదేమిటంటే, అంతా బాగానే ఉంది కాని ఇక్కడకు ప్రెస్ వాళ్లు వస్తారు, టి.వి. వాళ్లు వస్తారు, కాని పేపర్లో కౌన్సిల్‌లో జరిగిన ప్రొసీడింగ్స్ కనపడవు. తక్కువ ప్రయార్టీలో వార్తలు ప్రచురించడం జరుగుతోంది.

ఉ. 11 .50

కాబట్టి ప్రజలు కూడా ఒప్పుకున్నారు. నిజంగా మీరు శాసనమండలికి వెళుతున్నారా, సభలు జరుగుతున్నాయా అంటున్నారు. ఇటువంటి పరిస్థితులలో............

MR. CHAIRMAN : You are expecting reply from whom? Is it from the print and electronic media?

శ్రీ దాడి వీరభద్ర రావు : అందుచేత రోశయ్యగారిని, తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. లైవ్ టెలికాస్ట్ ఇంట్రడ్యూస్ చేయాలని కోరుతున్నాను. గతంలో ముఖ్యమంత్రిగారు కూడా హౌస్ తాలూకు పెర్‌ఫార్మెన్స్‌ను ప్రశంసించారు. ఈ హౌస్ చాలా బాగా నడుస్తున్నది అని చెప్పారు. రోశయ్యగారు కూడా చాలాసార్లు ఈ హౌస్ చాలా బాగా నడుస్తోంది అని ప్రశంసించారు. సభ చక్కగా నడుస్తోందని అభినందించారు. మేమందరం హామీ ఇస్తున్నాము. ఇంకా సక్రమంగా జరిగేలా కృషిచేస్తామని హామీ ఇస్తున్నాము. ప్రజలకు కూడా హక్కు ఉంది. ఈ శాసనమండలిలో సభ్యులు ఏమి అడుగుతున్నారు

మంత్రులు ఏమి సమాధానం చెబుతున్నారు, ఛైర్మన్‌గారు ఏ విధంగా ఉత్తరువులు ఇస్తున్నారు శాసనమండలిలోకూడా ఏమి జరుగుతున్నది అదేది వారు తెలుసుకోవాలి. శాసనసభ ఒక్కటే కనిపిస్తున్నది, శాసనమండలి కనిపించడంలేదు అనే ప్రశ్న ఉంది, దానికి సమాధానం చెప్పేవిధంగా-నిష్పాక్షికంగా, ఈ శాసనమండలిని పెట్టింది మీరు కాబట్టి దీని గౌరవం ఇనుమండించజేయాల్సిన బాధ్యత కూడా మీమీద ఉంది. కాబట్టి శాసనసభను ప్రజలు ఏ విధంగా లైవ్ ద్వారా చూస్తున్నారో, శాసనమండలిని కూడా లైవ్‌లో చూచేవిధంగా ప్రజలకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను. కనీసం వచ్చే బడ్జెట్ సమావేశాల నాటికయినా ఆ విధమైన ఏర్పాటు చేయాలని తమద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పార్లమెంటులో ఉంది, రాజ్యసభలో ఉంది, అందరూ చూస్తారు, చూడనివ్వండి, మేము తప్పుచేస్తే మేము తప్పు చేస్తున్నామనీ, మీరు తప్పు చేస్తే మీరు చేస్తున్నారని ప్రజలు గమనిస్తారు. తెలుసుకోనివ్వండి.

పెద్దలు గవర్నరుగారు ప్రసంగించడం జరిగింది. ఈ రోజు సోదరులు సుధాకర రెడ్డిగారు తీర్మానాన్ని ప్రతిపాదించడం జరిగింది. ఈ సభను గమనించితే కొత్త ప్రభుత్వం వచ్చిన ఉత్సాహం చాలా విస్తృతంగా కనిపిస్తున్నది. మంచి ఉత్సాహంగా ఉన్నారు. మా ప్రభుత్వం మళ్లీ వచ్చింది, రెండవసారి పరిపాలనలోకి వచ్చామనే కళాకాంతులు వారిలో కనిపిసున్నాయి. చాలా సంతోషం. సభ్యులు చాలామంది మళ్లీ పరిపాలనలోకి రావడం థ్రిల్‌గా భావిస్తున్నారు. ఇందులో మంత్రులు, పాతవారు, కొత్తవారు కూడా ఉన్నారు. మాకత్తికి ఐదేండ్లపాటు అడ్డులేదు. మా కలానికి ఐదేండ్లపాటు హద్దులేదు అనే పద్ధతిలో అనుకోకుండా వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకుని ప్రజాసేవ చేయాల్సిందిగా వారికి మేము విజ్ఞప్తి చేస్తున్నాము. అలాగే ముఖ్యమంత్రిగారు కూడా మొన్న సెక్రటేరియట్‌కు వెళ్లి చెప్పారు. రెండవ పర్యాయం మేము రావడం అనేది అనిర్వచనీయమైన అనుభూతి, ఈ అనుభూతిలో ఏమి మాట్లాడాలో నాకు తెలియడంలేదు, మాటలు పెగలడంలేదు అని చాలా ఆనందంగా చెప్పారు. రోశయ్యగారు కూడా ఎంప్లాయిస్‌ను ఉద్దేశించి, బాబూ అంతా బాగానే ఉంది ప్రజలుగా, పబ్లిక్ ఏదైనా రిప్రజెంటేషన్ ఇస్తే, వాటిపైన చర్య తీసుకుని సమాధానాలు చెప్పే అలవాటు చేసుకోండి, తప్పకుండా ఆ విధమైన సంప్రదాయాన్ని మీరు ప్రవేశపెట్టి జాగ్రత్తగా చేయాలని వారు చెప్పడం జరిగింది. ఇదంతా చూస్తే మీరు వూహించని గెలుపు పొందారని తప్పనిసరిగా తెలుస్తున్నది. క్రింద నుండి పైవరకు వూహించని గెలుపు. మేమువోడిపోయినందుకు కూడా తప్పకుండా చింతిస్తున్నాము. తప్పదు. మీరు గెలిచినందుకు ఎంత ఆనందపడుతున్నారో, మీము గెలుస్తామని వోడినందుకు అంత బాధపడుతున్నాము. అయితే 1982 నుండి 1983లో 1985లో ఎన్నికలు జరిగాయి. తరువాత, 1989 లో ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ వచ్చింది. 1994, 1999 లో రెండు ఎలక్షను జరిగాయి. 2004 లో కాంగ్రెస్ వచ్చింది. రెండు పర్యాయాలు టిడిపి, ఒక పర్యాయం కాంగ్రెస్ అని 1985 నుండి జరుగుతూ వస్తున్నది. ఆ రొటెషన్‌లో ఈ సారి టిడిపి అధికారంలోకి వస్తుంది. లేకపోతే మహాకూటమి అధికారంలోకి వస్తుంది అని ఆశించాము. దానికి విరుద్ధంగా రెండవసారి కూడా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇటువంటి సంఘటన1982 తరువాత మొదటిసారి జరిగింది. మేము అభినందిస్తున్నాము. రెండవసారి కూడా మీరు దీనిని స్పోర్టివ్‌గా తీసుకుని ప్రజాసేవ చేయడంలో, ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరుతున్నాను. ఫలితాలు ప్రధాని మన్‌మోహన్‌సింగ్ తాలూకు వి ధానాల ఆకర్షణవల్ల ఈ విధంగా వచ్చాయా? లేకపోతే రాజశేఖర రెడ్డిగారి విధానాలను మెచ్చుకుని ఈ ఫలితాలు సాధించారా? ఇది ప్రజలకు చర్చనీయాంశం. పార్లమెంటు, అసెంబ్లీ రెండు కలిసి ఒకేసారి ఎన్నికలు

జరిగి ఉండకపోతె ఫలితాలు ఈ విధంగా వచ్చి ఉండేవా అనేది సందేహం. కాంగ్రెస్‌పార్టీకి అసెంబ్లీ ఎన్నికలు జరిగిన వెంటనే వచ్చిన సమావేశాలు కాబట్టి ఎన్నికల ఫలితాలు సమీక్షించడం తప్పేమీ కాదు. 36.56 శాతం కాంగ్రెస్‌పార్టీకి అసెంబ్లీలో వోట్లు వచ్చాయి. గవర్నరుగారు కూడా ప్రజలందరూ తీర్పు ఇచ్చిన ఫలితంగా కొత్తప్రభుత్వం వచ్చిందని ఎన్నికల గురించి ప్రస్తావించారు. ఎన్నికల గురించి ప్రస్తావించకుండా గవర్నరుగారి ప్రసంగం ఉండదు. ఎన్ని కలు ఐపోయిన తరువాత ఇది మొదటి సమావేశం. పార్లమెంటుకు మాత్రం 39 శాతం వోట్లు రావడం జరిగి 33 సీట్లు వచ్చాయి. రెండింటికి తేడా వచ్చింది. మహాకూటమికి 35.02 శాతం వోట్లు వచ్చాయి. పార్లమెంటుకు 33.6 శాతం పర్సంట్ వోట్లు వచ్చి 8 సీట్లు రావడం జరిగింది. అయితే అసెంబ్లిలో కాంగ్రెస్‌పార్టీ, మహాకూటమి మధ్య 1.54 శాతం మాత్రమే తేడా ఉంది. టిడిపి పోటిచేసిన స్థానాలలో కాంగ్రెస్‌పార్టితో తలపడిన స్థానాలలో తేడా ఉంటే, ఆ తేడా కేవలం మైనస్ 1.34 శాతం మాత్రమే. ఈస్టేట్‌మెంట్ మొత్తం చెబితే నా టైం పోతుంది. మీరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా, ముఖ్య మంత్రిగారు చాలా స్పోర్టివ్‌గా అన్నారు. ఫస్ట్‌క్లాస్ వచ్చింది తప్ప మనకు డిస్టింక్షన్ రాలేదు, ఇది జాగ్రత్తగా తెలుసుకోండి అని. మీకు 156 వచ్చాయి కాబట్టి మీకు వచ్చిన వోట్లు శాతం కూడా 36.56 మాత్రమే కాబట్టి మీకు పాస్ మార్కులు మాత్రమే రావడం జరిగింది. ఫస్ట్‌క్లాస్ రాలేదు.

మ. 12.00

కాబట్టి సిఎం గారు బహుశ కాలిక్యులేషన్ ఎట్లా చేసి వుంటారంటే, మొత్తం పార్లమెంటుకూ, అసెంబ్లీకీ కలిపి చూసుకుంటే ఫస్ట్ క్లాస్ క్రింద డిక్లేర్ చేసుకుని వుండవచ్చు. అదే సమయంలో సిఎం పాలనకు ఏ విధమైన రెస్పాన్స్ వుంది? పిఎం పరిపాలనా ప్రభావం కూడా ఈ ఎన్నికల మీద పడింది. అందులో అనుమానం లేదు. 2004లో కాంగ్రెస్‌కూ, మిత్రపక్షాల కూటమికీ కలిపి 48.64 శాతం వచ్చింది. ఈ రోజు 36.56 శాతం మాత్రమే వచ్చింది. అంటే చాలా తగ్గిపోయింది. 2004లో టిడిపి కి 36.7 శాతం ఓట్లు వచ్చి మేము ఓటమి చెందాము. ఇప్పుడు అంతకంటే తక్కువ మాత్రమే వచ్చి, అంటే మాకంటే 1.04 శాతం తక్కువ వచ్చి కూడా ఈ రోజు మీరు గెలిచారు. 1978లో ఇదే విధంగా త్రిముఖ పోటీ జరిగింది. అది మొదటిసారి, ఇది రెండోసారి.

రెడ్డి కాంగ్రెస్, ఇందిరా కాంగ్రెస్, జనతా పార్టీ. ఈ మూడు వచ్చినపుడు, ఇందిరా కాంగ్రెస్‌కు 39 శాతం ఓట్లు వచ్చి, మొత్తం 175 సీట్లను సంపాదించడం జరిగింది. 2009లో కాంగ్రెస్ పార్టీకి అంతకంటే తక్కువగా ఓట్లు అంటే 36.56 శాతం వచ్చి, 156 సీట్లు రావడం జరిగింది. ఇది ఆల్‌టైమ్ రికార్డ్. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇన్ని తక్కువ ఓట్లు సంపాదించి, కావలసిన సీట్లను సంపాదించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న అదృష్టం మీకు దక్కింది.

మనకున్న ఎలక్షన్ సిస్టమ్ అటువంటిది. దానిని కామెంట్ చేయడంలేదు. బ్రిటిష్ వారి నుంచి మనం రాజ్యాంగం, పరిపాలనా విధానాలు అన్నిటినీ దిగుమతి చేసుకున్నాము. ఒక్క ఎలక్షనీరింగ్ విధానం తప్ప. వారికి 2 పార్టీల సిస్టమ్ వుంటే, మనకు మల్టీ పార్టీ సిస్టమ్ వుంది. రెండు పార్టీల విధానం వల్ల మోర్ దాన్ 50 శాతం ఓట్లు వస్తేనే ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చును. మల్టీ పార్టీ సిస్టమ్ వచ్చినందువల్ల ఎంత తక్కువ పర్సంటేజ్ వచ్చినప్పటికీ కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం వుంది. పార్లమెంటులో 25

శాతం కంటె తక్కువ వచ్చినప్పటికీ 130 మంది ఎంపిలుగా గెలవడం జరిగింది. మన ఎలక్షన్ విధానం అట్లా వుంది.

ఏది ఏమైనా ఇది ఖచ్చితంగా మంచి గెలుపు అని మీరు చాలా గట్టిగా నమ్ముతున్నారేమో, అట్లా కాదు, పనితీరును మెరుగుపరుచుకోమని మీ ముఖ్యమంత్రి గారే చెప్పారు, ఇది సరియైన గెలుపు కాదని అన్నారు. ముఖ్యమంత్రి గారి ఊహకు ఇది బహుశ తక్కువై వుంటుంది. దీనిని తప్పనిసరిగా ఇంప్రూవ్ చేసుకోవలసి వుంది. మీ పెర్ఫార్మెన్స్ ద్వారా ఇంప్రూవ్ చేసుకోమని చెప్పడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ జాతకం ప్రభావం వల్ల వైఎస్ గెలిచారో, వైఎస్ జాతకం ప్రభావం వల్ల కాంగ్రెస్ పార్టీ గెలిచిందో కాని, మొత్తం మీద మీరు అధికారంలోకి వచ్చారు. కాంగ్రెస్ పార్టీ గర్వపడకూడదని నా విజ్ఞప్తి. మేము గెలిచాము, చాలా గొప్ప విజయం సాధించామని అనుకుంటే అది పతనానికి దారి తీస్తుంది.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

ఎదిగిన కొద్దీ ఒదిగి వుండాలని అంటున్నారు కాని మీరు ఎదగలేదు కదా. మీకు మూడో వంతు సీట్లు మాత్రమే వచ్చాయి. 2/3 వ వంతు ప్రజలు మీకు వ్యతిరేకంగా వున్నారు. అది తెలుసుకోవాలి. ఆ ప్రజల కాన్ఫిడెన్స్‌ను పొందడానికి ఏమి చేస్తారో చెప్పండి. అసలు ఇంతమంది ప్రజలు మిమ్మల్ని ఎందుకు వ్యతిరేకించారో చెప్పండి. ఆ ప్రజల యొక్క విశ్వాసాన్ని ఏ విధంగా చూరగొనాలనేది చూడండని మీ ముఖ్యమంత్రి గారు చెప్పారు. కాదు, మేము వినము అంటే ఏమీ చేయలేము.

ఏది ఏమైనా, ఎన్నికల నిర్వహణ గురించి ఒక మాట చెప్పకపోతే నా స్పీచ్ ఇన్‌కంప్లీట్ అవుతుంది. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్ చాలా అద్భుతంగా పనిచేయడం జరిగింది. ముఖ్యంగా చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ ఐ.వి. సుబ్బారావు గారు చాలా బాగా పనిచేయడం జరిగింది. అట్లానే ఎన్నికల సమయంలో వున్న డిజిపి మహంతి గారు బాగా పనిచేయడం జరిగింది. పోలీసు శాఖ సహకారంతో ఎన్నికల కమిషన్ వీలైనంతవరకూ కూడా చాలా చక్కగా ఎన్నికలను నిర్వహించడం జరిగింది. దీనిని అన్ని పార్టీలూ అంగీకరించవలసిన విషయం. ఎంత చేసినప్పటికీ డబ్బు, మద్యమూ పారుతూనే వున్నాయి. దీని గురించి మనం ఆలోచించవలసిన అవసరం వుంది. మీ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో కూడా ఇది చర్చకు వచ్చినట్లుగా తెలిసింది.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

కొంత కాలం అయ్యేసరికి సామాన్య మానవుడు ఈ ఎన్నికలలో పోటీ చేయగలడా అనేది ఆలోచించుకోవలసిన అవసరం వుంది. డబ్బు ఖర్చు పెట్టి మద్యం పోయిస్తే తప్ప ఎన్నికలలో పోటీ చేసే పరిస్థితి లేదు. రు.100 నుంచి రు.1500 వరకూ ఒక ఓటుకు డబ్బును ఇచ్చే సాంప్రదాయం చాలా చోట్ల నెలకొని వుంది. మీరూ, నేనూ అని మాట్లాడడం లేదు. ఈ పరిస్థితులు ఎన్నికలలో చోటు చేసుకుంటున్నాయని చెబుతున్నాను. ఎంఎల్ఎలకు, ఎంపిలకు ఎక్స్‌పెండిచర్ లిమిట్స్‌ను ఎలక్షన్ కమిషన్ పెట్టింది కాని, ఆ లిమిట్స్‌ను ఎవరూ పాటించడం జరగలేదు. ఎంఎల్ఏ ఎలక్షన్‌కు కోటి నుంచి రు.10 కోట్ల వరకూ ఎంపి ఎలక్షన్‌కు రు.10 నుంచి 20 కోట్ల వరకూ ఖర్చయ్యే పరిస్థితులు వచ్చాయి. అన్ని

పార్టీలూ కలిపి సుమారు రు.5000 కోట్ల నుంచి రు.6000 కోట్ల వరకూ ఖర్చు పెట్టిన దాఖలాలు కనిపిస్తున్నాయి. ఇంకా అనేక గిఫ్టులు కూడా వున్నాయి.

ఎలక్షన్ కమిషన్ వారు అనేక చోట్ల పట్టుకున్నారు కూడా. పట్టుకున్నప్పటికీ కూడా చిత్తశుద్ధితో ఆలోచించవలసింది ఏమిటంటే, ఎన్నాళ్లు ఈ విధానాన్ని కొనసాగించాలి? దీనిని అరికట్టవలసిన అవసరం చాలా వుంది. ఇంకా ఫెయిర్‌గా ఎన్నికలు జరగడానికి వీలుగా ముఖ్యమంత్రి గారు, ముఖ్యంగా రోశయ్య గారు దీని మీద దృష్టి పెట్టి ఎన్నికల రిఫార్మ్స్‌ను ఇంకా తీసుకురావాలని కోరుతున్నాను. 2004లో ఎన్నికలు జరిగిన తరువాత ఎన్నికల సంస్కరణలను చేయాలని కొన్ని ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. కాని ఎందుచేతనో కేంద్ర ప్రభుత్వం ఆ ఎన్నికల కమిషన్ రిపోర్టులను పరిశీలన చేయడం జరగలేదు. ఇప్పుడు కూడా ఎక్కడికక్కడ ఆలోచించి దీని మీద చర్చలు పెట్టండి. ఉన్న విధానాన్ని మెరుగు పరచి, కొన్ని కఠినమైన చర్యలను తీసుకుని, ఫెయిర్‌గా ఎన్నికలు జరిపి, పేద ప్రజలు కూడా ప్రజా ప్రతినిధులయ్యే విధంగా చర్యలు తీసుకుంటే ప్రజాస్వామ్యాన్ని రక్షించిన వారవుతారు. లేకపోతే ప్రజాస్వామ్యం ఎక్కడకు పోతుంది? ధనస్వామ్యమే తప్ప, ప్రజాస్వామ్యానికి విలువ లేని పరిస్థితి వచ్చింది. అదే విధంగా లిక్కర్ పైన బ్యాన్‌ను 3 రోజుల ముందే విధించారు. కాంగ్రెస్ పార్టీ వారు గాంధేయవాదులు. నామినేషన్ రోజు నుంచీ ఈ బ్యాన్‌ను ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుందని చెప్పడం జరిగింది, ఆ మేరకు నేను ఒక లెటర్ కూడా వ్రాసాను.

మ. 12.10

ఇవన్నీ కూడా వారు ఆలోచన చేయాలి. 14,15 సంవత్సరాల పిల్లలకు కూడా ఈ ఎన్నికల సమయంలో దానిని టేస్ట్ చేసి మద్యపాన అరంగేట్రం చేస్తున్నారు. దానిని అలవాటు చేసుకునే పరిస్థితి ఈ రోజు జరిగింది. పార్లమెంట్‌లో చూసినా, అసెంబ్లీలో చూసినా, కౌన్సిల్‌లో చూసినా, మహాత్మాగాంధిగారి బొమ్మ పెట్టుకుంటున్నాము. రాజ్యాంగంలో ప్రొవిజన్స్ ఉన్నాయి. దీని గురించి ఆలోచన చేయడం తగ్గిపోతోంది. కాబట్టి గతంలో ఇక్కడ చర్చ జరిగింది. మళ్లీ తమరిని కోరుతున్నాము. మరొకసారి ఈ ఎన్నికల సంస్కరణలు దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి ఎన్నికల కమీషనర్‌ను సజావుగా జరిగేలా చూడమనండి. డబ్బు, గిఫ్ట్స్, మద్యం అవసరం లేకుండా ఎన్నికలు జరిపించే విధానానికి శ్రీకారం చుట్టాలని కోరుతున్నాను.

(శ్రీ పట్టి వసంతకుమార్‌గారు ఏటియం కార్డ్ల గురించి చెప్పండి అని అనసాగారు)

ప్రజలు ఏమనుకుంటున్నారంటే, ఈ రోజు ప్రజాప్రతినిధులు డబ్బు సంపాదించుకుంటున్నారు. ఈ రోజు ఎన్నికల్లో మాకు కూడా గిఫ్ట్స్ ఇస్తే తప్పు ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు. ఇవ్వకపోతే అడుగుతున్నారు. ఈ విధంగా ప్రజాప్రతినిధుల తాలుకు విలువలు తగ్గిపోతున్నాయనడానికి ఇది నిదర్శనము. పొలిటికల్ వాల్యూస్ తగ్గిపోయాయి. రాజకీయ విలువలను పెంచవలసిన అవసరం ఉంది. ఎంఎల్ఏ., ఎంపి.,లలో రాజకీయ విలువలు ఎన్ని ఉన్నాయని ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రజా సేవ కోసం రాజకీయాలకు వచ్చిన వారే రాజకీయాన్ని వ్యాపారం చేసుకొని డబ్బు సంపాదించడం కోసం ఈ రాజకీయాలలో ప్రజాప్రతినిధులుగా వస్తున్నారనేది ప్రజలలో ఉంది కాబట్టి ఈ పరిస్థితి ఏర్పడింది. ఇది కంట్రోల్ తప్పిపోయింది. కాబట్టి మన ప్రవర్తనలో కూడా మార్పు రావలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు

అన్ని విధాలుగా క్యారెక్టర్ అండ్ ఇంటిగ్రిటిని పెంచవలసిన అవసరం ఉందని చెప్పారు. మనం ప్రజలలోకి వెళ్లాలి. ప్రజలకు సేవ చేసుకునే విధానంలో మార్పు రావాలని ఎవరయినా ఆ స్థితికి రావలసినదే. ఆ రోజు పంచశీలలో కూడా చెప్పడం జరిగింది. బహుశా సిమ్లా అగ్రిమెంట్‌లో అనుకుంటాను. రాజకీయాలలో విలువలు ఉండాలని కాంగ్రెస్ పార్టీలో నిర్ణయం చేశారు. ఆ విలువలు ఏమి అయ్యాయి? ఆ విలువలను తీసుకురావలసిన ఆవశ్యకత ఈ రోజు కనిపించింది. ప్రజాప్రతినిధుల మీద, రాజకీయ నాయకుల మీద గౌరవం ప్రజలలో వచ్చేందుకు మన ప్రవర్తనని మౌల్డ్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఏదో వచ్చామని ధన సంపాదన ధ్యేయంగా పెట్టుకొనేదానిని పక్కన పెట్టవలసిన అవసరం ఉంది. కనీసం రేపు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో ఎన్నికలు బాగా నిర్వహించడానికి కృషి చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎన్నికలను ఒక్కసారి చూసినట్లయితే, 33 మంది కాంగ్రెస్ ఎంపిలు గెలుపొందారు. కానీ 1 క్యాబినెట్ ర్యాంక్, 4 ఉప మంత్రులను మనకు ఇవ్వడం జరిగింది.

(అంతరాయం)

జయరాం రమేష్‌గారి కోటా కర్ణాటక క్రిందకు వస్తుంది. మిగిలిన రాష్ట్రాల నుండి ఏడెనిమిది మంది ఉన్నారు. డెఫనెట్‌గా మంత్రిగా ఉంటే మన రాష్ట్ర సమస్యలను అధిగమించే అవకాశాలు మెండుగా ఉండేవి. ఒత్తిడి లేకుండా మన ప్రాజెక్టులు మనం తెచ్చుకునే అవకాశాలు ఉండేవి. 33 మంది ఎంపిలు., ఉన్న ఆంధ్రప్రదేశ్‌కి క్యాబినెట్‌ర్యాంక్ మంత్రుల స్థానంలో న్యాయం జరగలేదనే భావన.

(అంతరాయం)

అటు నుండి మంత్రిగారు మాట్లాడుతున్నారు. వారు మాట్లాడితే నేను కొంచెం సేపు కూర్చుంటాను.

శ్రీ వట్టి వసంతకుమార్ః మాది నేషనల్ పార్టీ, వారిది రీజినల్ పార్టీ. మాది జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో...

(అంతరాయం)

ఏ రాష్ట్రం నుండి ఎన్ని వచ్చాయని కాదు. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే ప్రసంగాన్ని వినిపించమంటున్నాను. వారు చెప్పే సబ్జెక్ట్ టోటల్‌గా గవర్నర్‌గారి ప్రసంగానికి రిలవెంట్ కాకుండా ఉంటే ఈ విషయం చెప్పవలసి వచ్చింది.

శ్రీ దాడి వీరభద్రరావుః చెప్పవలసిన అవసరం వస్తే నేను తప్పకుండా వారికి పాఠాలు చెబుతాను. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే విషయంలో నేను ఏమి మాట్లాడాలో వారు నాకు బోధించవల సిన అవసరం లేదు. ఏదయినా మాట్లాడేటప్పుడు సంయమనం ఉండాలి. రన్నింగ్ కామెంటరీ మంత్రి గారు చేస్తే అది చాలా అవమానకరమైన విషయం.

శ్రీ వట్టి వసంతకుమార్ : నేను తమ ద్వారా గౌరవ సభ్యులకు సబ్జక్ట్‌నే మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : ఆ విషయం వారు చెప్పవలసిన అవసరం లేదు. ప్రతిసారి ఇంటర్‌ప్రీట్ కావద్దు. ఇంటర్‌ఫేర్ కావచ్చు. కానీ ప్రతిసారి ఇంటర్‌ప్రీట్ కావద్దు.

(అంతరాయం)

ఈ రాష్ట్రం కాంగ్రెస్‌వారి సొత్తు కాదు. ప్రజల సొత్తు. ఈ రాష్ట్రంలో ఎం.పిలకు రావలసిన మంత్రి పదవులు రాలేదని చెప్పే హక్కు ప్రతీ పౌరుడికి ఉంది. ఒక్క కాంగ్రెస్ వారికే కాదు. మాది జాతీయ పార్టీ, మీరు ఎవరూ మాట్లాడడానికి వీలు లేదని అక్కడ నుండి వారు అనడం కాదు. ఊరికే రెచ్చగొట్టడం మంచి పద్ధతి కాదు.

శ్రీ బొత్సా సత్యనారాయణ : జాతీయ పార్టీఅని మాట్లాడుతున్నారు. మాకు అభ్యంతరం లేదు. ఈ రాష్ట్రం అభివృద్ధి గురించి, కేంద్రంలో మంత్రుల గురించి వారికి గుర్తు వచ్చింది. ఆ రోజు తెలుగు దేశం పార్టీ ఎన్‌డిఏ.,లో చక్రం తిప్పినప్పుడు ఇక్కడి నుండి పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. కేంద్రం నుండి ప్రభుత్వం ఏర్పడడానికి తెలుగుదేశం పార్టీ క్రియాశీలక పాత్ర పోషించినప్పుడు, ఆ రోజు కేంద్రంలో ఒక్క మంత్రి కూడా లేరు. అది ఒక్కసారి గుర్తు తెచ్చుకోవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

ఒక్కసారి పుర్వాపరాలు గుర్తుంచుకొని, ఆలోచన చేసుకోవాలి. ఆ రోజు ఎందుకు ఇవ్వలేదనేది ఆలోచిస్తే బాగుంటుంది. ఈ రోజు మాట్లాడడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : తెలుగుదేశం పార్టీ కేంద్రంలో ఎప్పుడూ ఏర్పాటు కాలేదు. అటువంటి అదృష్టం కాంగ్రెస్ పార్టీకే ఉంది. వారికి మంత్రి పదవులు తెచ్చుకునే పద్ధతి ఉంది. మరొక నలుగురికి మంత్రి పదవులు ఇవ్వాలని అడుగుతున్నాము. మాకు మంత్రి పదవి ఉంటే చాలు, ఎవరికీ రాకపోతే ఏమిటి, ఎవరికీ అవసరం లేదు, కౌన్సిల్ వారికి అవసరం లేదు, రాకూడదు అనేది వారి తాలుకా ధ్యేయం. సాధారణంగా మనం రైలులో ప్రయాణిస్తున్నప్పుడు ముందుగా తోసుకొని వెళతాము. బయటవారు రాకుండా వెంటనే తలుపు వేసేస్తాము. అది వీరి తాలుకు. మేము ఉంటాము, ఇంకొకరు రాకూడదనే పద్ధతిలో మన సోదరుడు మాట్లాడుతున్నారు.

మ. 12.20

దాని మీద ముఖ్యమంత్రి గారు అన్నదేమిటంటే మై హూనా (నేనున్నాను) అన్నారు. నేను లేనా చాలు కదా; నేనున్నాను; కేంద్రంలో మంత్రి పదవులు వుంటే ఏమిటి, లేకపోతే ఏమిటి నేనేదో తెస్తాను అనే పరిస్థితుల్లో ముఖ్యమంత్రి గారు అన్నారు. మై హూనా అనేటటువంటి సిద్ధాంతం సరైన సిద్ధాంతం కాదు. నేను వున్నాను కదా అంటే వారుండాలి, మీరు వుండాలి, మేము వుండాలి, అందరం వుండాలని మేము కోరుకుంటున్నాం. అంత కన్నా ఏమి లేదు. మంత్రి పదవులు వద్దని మీరనుకుంటే ఓ.కె. It is left to

you. అయితే మరొకటి అడుగుతున్నాను. ఇటీవల సామాజిక న్యాయం గురించి చాలా చర్చలు జరిగాయి. ఈ సామాజిక న్యాయం అమలు గురించి చర్చ జరిగేటప్పుడు ఆంధ్రప్రదేశ్ నుండి కేంద్ర మంత్రి మండలిలో ఒక్కరు కూడా బీ.సీలకు సంబంధించిన వారు లేరు.

(ప్రతి పక్ష పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ అని నినాదాలు చేశారు)

ఓట్లు అడిగేటప్పుడు మాత్రం సామాజిక న్యాయం అంటూ బీసీలు కావాలి, ఎస్సీలు కావాలి, ఎస్టీలు కావాలి అనే పద్ధతి. ఎన్నికలు అయిపోయిన తరువాత ఏరు దాటిన తరువాత తెప్పను తగులబెట్టేటటువంటి పరిస్థితి ఈ రోజున బీ.సీలకు ఆంధ్రప్రదేశ్ తరపున ఒక్కరికి కూడా మంత్రి పదవి రాలేదనేదీ చాలా విచారకరమైన విషయం. ఇప్పుడే కాదు గత కేంద్ర క్యాబినెట్ లో కూడా 8 మంది మంత్రులు ఉన్నప్పటికీ ఆ నాడు ఒక్క బీసీకి కూడా కేంద్ర మంత్రి మండలిలో స్థానం లభించలేదు. అంటే గత ఐదు సంవత్సరాల్లోను, ఈ పర్యాయం కూడా బీసీల నుండి ఓట్లు దండుకోవడం, ఓట్లు నొల్లుకోవడం తప్ప బీసీలకు కేంద్ర క్యాబినెట్‌లో స్థానం రాలేదనే విషయం తెలుసుకోవలసిన అవసరముంది. ఇది ఎందుకు చర్చిస్తున్నామంటే, మా గ్రీవెన్సును సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను. దీనిని తప్పనిసరిగా కేంద్రం దృష్టికి తీసుకు వచ్చి సవరించేటట్లు చేయాలి.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం.)

MR. CHAIRMAN: You confine to the State.

శ్రీ దాడి వీరభద్రరావు: ఇది రాష్ట్రానికి సంబంధించి అన్యాయం జరుగుతుంది కాబట్టి తప్పనిసరిగా మాట్లాడక తప్పదు.

MR.CHAIRMAN: But, it is the priority of the Central Government.

శ్రీ దాడి వీరభద్రరావు: అవును సార్, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఇంట్రస్ట్. రాష్ట్రానికి సంబంధించిన వారికే కదా కేంద్రంలో కూడా మంత్రి పదవులు వచ్చేది కాబట్టి ఇది రాష్ట్రానికి సంబంధించిన విషయమే. అక్కడ పార్లమెంట్‌లో రెయిజ్ చేస్తారనే ఉద్ధేశ్యంతోనే మాట్లాడుతున్నాను. ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకువస్తామంటే మా గ్రీవెన్సును హౌస్‌లో రెయిజ్ చేసిన విషయాన్ని తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి సరిచేస్తుందనే ఆశతో చర్చించడం తప్ప కేవలం విమర్శించాలని కాదు.

MR.CHAIRMAN: You confine to the State Leaders.

శ్రీ దాడి వీరభద్రరావు: ఈ రోజు గవర్నర్ ప్రసంగంలో మహిళల రిజర్వేషన్ గురించి ప్రస్తావించడం జరగలేదు. రాష్ట్రపతి ప్రసంగంలో 33 శాతం మహిళలకు చట్ట సభలలో రిజర్వేషన్ గురించి వంద రోజుల లోపు బిల్లు పెడతామని వారు చెప్పడం జరిగింది. మేము దానిని ఆహ్వానిస్తున్నాం. అలాగే స్థానిక సంస్థలలో 50 శాతం మహిళలకు ఇస్తామని చెప్పడం జరిగింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

దానిని కూడా మా పార్టీ తరపున ఆహ్వానిస్తున్నాం. స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు మొట్టమొదటి సారిగా స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్ పెట్టిన ఘనత ఆంధ్రప్రదేశ్ నుండి వారికే దక్కుతుంది.

SMT. CH. GANGA BHAVANI (West Godavari) : Objection Sir,

శ్రీ దాడి వీరభద్రరావు : తరువాత కాంగ్రెస్ పార్టీ అమలులోకి తెచ్చింది. స్వర్గీయ బాలయోగి గారిని మొట్టమొదటి ఎస్సీగా లోక్‌సభలో స్పీకర్‌గా తెలుగుదేశం పార్టీ కూర్చోపెట్టింది. ఎస్సీ అభ్యర్థి మీరాకుమార్ గారిని స్పీకర్ గా కాంగ్రెస్ పార్టీ కూర్చోపెట్టడం జరిగింది. ఆనాడు ప్రతిభా భారతి గారిని కూడా మొదటి మహిళా స్పీకర్‌గా ఇక్కడ తెలుగుదేశం పార్టీ కూర్చోబెట్టడం జరిగింది. అదే విధంగా మంత్రి మండలిలో సోదరి సబితా ఇంద్రా రెడ్డి గారికి అతి ముఖ్యమైన పోర్టుఫోలియో ఇచ్చి గౌరవించినందుకు మీకు అభినందనలు తెలియచేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

బీసీలకు చట్ట సభలలో రిజర్వేషన్ పెట్టడానికి అసెంబ్లీలో తీర్మానం చేశారు. శాసన మండలిలో కూడా బీసీలకు రిజర్వేషన్ పెట్టడానికి తీర్మానం చేయాలని రెండు సార్లు ఎడ్జర్నమెంట్ మోషన్లు ఇవ్వడం జరిగింది. గత సమావేశంలో తీర్మానం ప్రవేశ పెట్టడానికి అవకాశం రాలేదు. కనీసం వచ్చే బడ్జెట్ సమావేశాల్లో అయినా ఒక అఫీషియల్ మోషన్ తీసుకువచ్చి బీసీలకు చట్ట సభల్లో 33 1/3 శాతం రిజర్వేషన్ కల్పించడానికి తీర్మానం తీసుకురావడానికి, అదే విధంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి ఆ విషయంపై తగిన చర్యలు తీసుకొనేటట్లు చేస్తే బీసీలకు తగిన న్యాయం జరుగుతుందని తెలియచేస్తున్నాను. అదే విధంగా, నామినేటెడ్ పోస్టులు చాలా వస్తున్నాయి. త్వరలోనే నింపుతామని చెపుతున్నారు. కార్పోరేషన్లు కానివ్వండి, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు కానివ్వండి, యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్స్ కానివ్వండి, యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ కానివ్వండి వీటన్నింటిలో కూడా దామాషా ప్రకారం బీసీలకు, మహిళలకు ప్రాధాన్యతను ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వ పథకాలు ఏవైతే వున్నాయో వాటన్నింటిలో అవినీతి చాలా ఎక్కువైంది. దీనిని ముఖ్యమంత్రి గారు కూడా అంగీకరించారు. ఇందిరమ్మ ఇళ్ళ విషయంలోఅవినీతి చాలా చోట్ల జరుగుతుంది కాబట్టి దీనిని సవరించుకోవలసిన అవసరముందని చెపుతున్నాను. ఈ విషయాన్ని గత శాసనమండలి సమావేశాల్లో ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడున్నప్పుడు చెప్పాం. ఇందులో అవినీతి చాలా జరుగుతుంది, క్రింది స్థాయి వరకు ఫలితాలు వెళ్లడం లేదు, దానిని రెక్టిఫై చేసుకోవలసిన అవసరముందని కూడా మేము చెప్పడం జరిగింది. ఇప్పటికి కూడా ఇల్లు కట్టకుండానే పేమెంట్లు జరుగుతున్నాయి. మా దృష్టికి వచ్చినంత మేరకు50 శాతం నిధులు దుర్వినియోగమువుతున్నాయనడంలో ఏ మాత్రం సందేహం లేదు. పాత ఇళ్ళకే ఇందిరమ్మ బొమ్మ వేసి పేమెంట్ చేసే విధానం చాలా చోట్ల కొనసాగుతుంది.

శ్రీ సి. శిల్పా మోహన్ రెడ్డి : అధ్యక్షా, పెద్దలు మాట్లాడుతూ 50 శాతం అవినీతి జరిగిందనే మాట అన్నారు. అది అవాస్తవం. ఇంత పెద్ద స్కీమ్‌లో ఎక్కడో ఒక చోట తప్పులు జరుగుతుంటాయి. 40 లక్షల ఇళ్ళను ఐదు సంవత్సరాలలో కట్టాలంటే ఏ ప్రభుత్వాలు కట్టలేకపోయాయి. అలాంటి పరిస్థితుల్లో, కాంగ్రెస్

ప్రభుత్వం కట్టకలిగింది. దానితో చిన్న చిన్న అవకతవకలు జరిగిన మాట వాస్తవమని పేపర్లలో చూస్తున్నాం. వాటిని అంగీకరిస్తున్నాం కాని చిన్న చిన్న తప్పులు ఎక్కడైనా జరిగినట్లు మా దృష్టికి వచ్చినా లేక మీ దృష్టికి వస్తే వాటిని మా దృష్టికి తీసుకువచ్చినా తప్పకుండా సవరించుకుంటాం. అలాంటివి ఏవైనా మీకు తెలిస్తే తప్పకుండా మాకు తెలియచేయండి లేదా పేపర్ ద్వారా తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: మంత్రి గారు బాగా చెప్పారు. తమ ద్వారా మంత్రి గారిని కోరేదేమిటంటే, ఎక్కడైనా సరే, మీకు నచ్చిన ఏదైనా గ్రామానికి వెళ్ళి ఆ గ్రామంలో ఈ ఐదు సంవత్సరాలలో ఎన్ని ఇళ్ళు శాంక్షన్ అయ్యాయో చూపించమని అడగండి. ఈ ఐదు సంవత్సరాలలో ఎన్ని ఇళ్ళు శాంక్షన్ అయ్యాయి? ఎన్ని ఇళ్ళకు పేమెంట్ జరిగింది? ఎన్ని ఇళ్ళు నిర్మించబడ్డాయి? ఆ కట్టినటువంటి ఇళ్ళను కూడా మీరే చూడండి. వాటిని చూచి ఎగ్జామిన్ చేస్తే దాని మీద మీకు ఒక అవగాహన ఏర్పడుతుంది. అదే విధంగా అన్ని రకాల పెన్షన్లు మంజూరు చేసే విషయంలో కూడా, 40 సంవత్సరాలు వయస్సున్న వారికే ఓల్డ్ ఏజ్ పెన్షన్లు రాయడం జరిగిందని గతంలో చాలా సార్లు శాసనమండలిలో ప్రస్తావించడం జరిగింది. సభలలో కూడా చెప్పడం జరిగింది. వీటన్నింటిని ఎగ్జామిన్ చేయాలి. తెల్ల కార్డుల మీద పరిశీలన చేస్తున్నారు. అనర్హులకు తెల్ల కార్డులివ్వడమనేది చాలా పెరిగి పోయింది. దీని వల్ల ప్రభుత్వానికే ఆర్థిక భారం అధికమవుతుంది. అర్హులైన వారందరికి కార్డులివ్వండి. తప్పులేదు. ఇందులో బొగస్ అనేది లేకుండా చూడాల్సిన అవసరముంది. దాని వల్ల ప్రభుత్వానికి లాభం కలిగే పరిస్థితి వుంది. ప్రభుత్వాన్ని నడపడం అనేది ఆర్థిక శాఖా మంత్రికే కష్టంగా వుంటుంది.

శ్రీ బొత్సా సత్యనారాయణ: వీరభద్రరావు గారూ, మీరే ఒక సజెషన్ ప్రభుత్వానికి ఇవ్వండి. మీరు చెప్పిన దానికే చిన్న సవరణలు సూచించండి.

శ్రీ దాడి వీరభద్రరావు: లోపాలు స్పష్టంగా చెప్పాం. లోపాలు జరుగుతున్నాయి. అంటే మేము చెపితే తెలుగుదేశం వాళ్ళు తీసేయమన్నారు కాబట్టి మేము తీసేస్తున్నామని చెప్పకోవచ్చని మంత్రి గారి అభిప్రాయం. అందుచేత నన్ను చెప్పమంటున్నారు. అందుచేత నేను భయపడడం లేదు. ఇంకా ఐదు సంవత్సరాల తరువాత ఎలక్షన్లు వున్నాయి కాబట్టి గాబరా ఏమి లేదు. అందుచేత మీరు పారదర్శకతగా చేయండి. ముఖ్యమంత్రి గారు కూడా పారదర్శకతను పాటించాలని చెప్పారు.

మ. 12.30

ముఖ్యమంత్రిగారు పంచ సూత్రాలను చెప్పడం జరిగింది. పారదర్శకతగా ఉండండి, రీఎగ్జామిన్ చెయ్యండి. అర్హులైనవారికే ఇవ్వండి, బోగస్ లేకుండా చెయ్యాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉన్నది.

అవినీతి ఏసిబి, విజిలెన్స్ విభాగాలను బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. 2002వ సంవత్సరంలో వై.యస్.రాజశేఖరరెడ్డిగారు ప్రతిపక్షనాయకులుగా ఉండేటప్పుడు ఉన్నతాధికారులలో అవినీతి చాలా పెరిగిపోయిందని వారు యుద్ధం చెయ్యడం జరిగింది. ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత ఆ యుద్ధం తగ్గిపోయిందనే నేను భావిస్తున్నాను. అవినీతి అనేటువంటిది కేవలం కింది స్థాయి అధికారులలోనే కాకుండా పై స్థాయిలో ఉండేటువంటి ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ అధికారులలో సైతం అవినీతి పేరుకుపోయిందనే విషయం చాలా స్పష్టంగా కనపడుతోంది. కాబట్టి వారిపై కూడా తగిన చర్యలు

తీసుకోవాలని మొన్ననే ఏసీబీ డైరెక్టర్ గిరీష్‌కుమార్‌గారికి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. చాలా సంతోషం. ఏదేమైనప్పటికీ చిన్న చిన్న చేపలను పట్టుకొని పెద్ద పెద్ద తిమింగలాలను వదిలి వేయడం మంచిది కాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆదాయానికి మించిన ఆస్థులు ఎవరికైతే ఉన్నాయో అటువంటివారిని అరెస్టు చెయ్యవద్దని 2008వ సంవత్సరం అక్టోబరు 15న ప్రభుత్వం ఒక మెమో ఇచ్చింది. దాన్ని హైకోర్టువారు కొట్టివేయడం జరిగింది. 44మంది వ్యక్తుల మీద ఛార్జెస్ ఉన్నప్పటికీ, ప్రూవ్ అయినప్పటికీ కూడా వాళ్లను అరెస్టు చెయ్యడం జరగలేదు. హైకోర్టు కన్‌విన్స్‌అయి ఆ మెమోని సస్పెండ్ చెయ్యడం జరిగింది. Now you are free to arrest them. అటువంటి వారి మీద చర్యలు తీసుకోవడానికి ఈ ప్రభుత్వం జంకకూడదు. 2004 నుండి 13 మంది IAS, IPS, IFS అధికారుల మీద కేసులు నమోదైతే 8 మంది మీద ఈ రాష్ట్ర ప్రభుత్వం కేసులను ఎత్తి వేసింది. కోర్టులకు వెళ్లమనండి, కోర్టులలో ప్రూవ్ చేసుకోమనండి. అంతేగానీ, రాష్ట్రప్రభుత్వమే కేసులు బుక్‌చెయ్యడమూ, వాటిని విరమించుకోవడమూ, రద్దు చేయడమనేది సరైన విధానం కాదు. ఇన్‌ఫ్లూయన్స్ ఉన్నవారు, ప్రభుత్వానికి ఆప్తులైనవారి మీద కేసులను రద్దు చెయ్యడం, సన్నిహితులు కానటువంటివారిపై కేసులను కొనసాగించడం జరుగుతున్నది. ఇంకా ఏడుగురిమీద యాక్షన్ కొనసాగిస్తున్నారు. ఈ విధమైన పక్షపాత ధోరణి లేకుండా ఏదైనా కేసులు రిజిస్టర్ చేసినట్లైతే అది కోర్టులోనే తేలాల్సిన విధానాన్ని కొనసాగించాలి తప్ప, మళ్లీ ప్రభుత్వమే రెవ్యూ చేసి దీన్ని తీసెయ్యండి, దాన్ని ఉంచండి అంటే న్యాయస్థానాలు ఎందుకు ఉన్నట్లు? ఏసీబీ ఎందుకు ఉన్నట్లు?

విజిలెన్స్ డిపార్టుమెంటు కూడా వివిధ జిల్లాలనుండి కొన్ని వందల, వేల కేసులమీద రిపోర్టులు పంపించడం జరిగింది. ఆ రిపోర్టులన్నీ ఏమైపోయాయి? వాటిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారు? మేము ఫలానా ఇష్యూ మీద యాభై పేజీల రిపోర్టు ఇచ్చాము వాటిపై ఎటువంటి చర్య తీసుకోలేదని విజిలెన్సు డిపార్టుమెంటు వారు చెబుతున్నారు. సుమారుగా రెండువందల కేసులను విజిలెన్సు వారు తిరిగి ఆయా డిపార్టుమెంట్లకు రిటర్న్ చేసినట్లు ఈ మధ్యన తెలిసింది. ముఖ్యంగా విజిలెన్స్ కమీషనర్‌ను అపాయింట్ చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇటీవలే సెక్రటరీని అపాయింట్ చేశారు. కమీషనర్‌ను కూడా అపాయింట్‌చేసి విజిలెన్స్ డిపార్టుమెంటు తాలూకు పరిస్థితిని మెరుగుపరచవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలియచేస్తున్నాను.

MR. CHAIRMAN : Try to complete now. I am following the time. So, please try to conclude.

శ్రీ దాడి వీరభద్రరావు : అవినీతి అనేటువంటిది ఏ స్థాయిలో ఉన్నప్పటికీ దానిని అదే స్థాయిలో అరికట్టవలసిన అవసరం ఉంది. అదే విధంగా లోకాయుక్తను కూడా బలోపేతం చెయ్యవలసిన అవసరం ఉంది. లోకాయుక్తలో కొన్ని కేసులను డిసైడ్ చేస్తున్నారు. కాని అవి కేవలం రికమండేటరీ అవుతుంది, మాన్‌డేటరీ కాదు. లోకాయుక్తకు చెందిన జడ్జిమెంట్లను స్టాట్యుటరీ చేసినట్లయితే వాటిమీద చర్యలు తీసుకోవడానికి అవకాశముంటుంది. లోకాయుక్త రికమండేటరీ అవడం వల్ల నామమాత్రంగా వాళ్లు ఏం రికమెండ్ చేసినా మళ్లీ ప్రభుత్వం తాలూకు డిస్క్రిషన్ మీదనే చర్య తీసుకోవాలా లేదా అనేది ఆధారపడవలసి వస్తుంది కాబట్టి లోకాయుక్త క్రెడిబిలిటీ పూర్తిగా పోయింది. ఇటువంటి పరిస్థితులలో లోకాయుక్తను తీసెయ్యడం మంచిది. కాబట్టి లోకాయుక్తను బలపరచాలంటే ఆ రికమండేషన్‌ను

మాన్‌డేటరీ చెయ్యవలసిందిగా ప్రభుత్వానికి మేము విజ్ఞప్తి చేస్తున్నాము. ఎందుకంటే కరప్షన్ మీద ఈనాడు దృష్టి పెట్టడం జరుగుతోంది కాబట్టి వీటిని సెట్‌రైట్ చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

రాష్ట్ర విభజన వాదనను రాష్ట్ర ప్రజలు తిరస్కరించారు అని తెలంగాణా గురించి గవర్నర్‌గారు చెప్పారు. మంచి, చెడ్డల జోలికి నేను వెళ్లదల్చుకోలేదు. అయితే మళ్లీ రోశయ్యగారి కమిటీ ఉంది వారు నిర్ణయం చేస్తారని అన్నారు. దీనిమీద రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టంగా తెలియాలి. అవకాశం ఉన్నప్పుడు ఒకలాగా, అవకాశం లేనప్పుడు ఇంకోలాగా మార్చే విధానం కాకుండా ఈ గవర్నర్ ప్రసంగంలోనే కాన్‌ట్రవర్షియల్‌గా ఉన్నది. దీనిపై ప్రభుత్వం వారు తరువాత స్పందిస్తారేమో? తెలంగాణా ఇస్తామా ఇవ్వమా అనేదానిపై ఈ రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టత కావాలి. రాష్ట్ర ప్రజలు తిరస్కరించారు కాబట్టి అని అంటారా అనండి లేదా రోశయ్య కమిటీ ఏదైతే నిర్ణయిస్తారో దాన్ని అమలు చేస్తామని అంటారా అనండి. అదీ కాదు ఇదీ కాదు అంటూ రాష్ట్ర ప్రభుత్వం దేనికి స్టిక్ ఆన్ అవ్వాలో తెలియని పరిస్థితిలో ఉంది. ఈ రాష్ట్ర ప్రజలంతా అయోమయ పరిస్థితిలో ఉన్నారు.

(ట్రెజరీబెంచెస్‌నుండి అంతరాయం)

అధ్యక్షా, ఏదేమైనా తెలంగాణా గురించి గత కొన్నేళ్లగా జరుగుతున్న చర్చకు ఏదోఒక చోట ఫుల్‌స్టాప్ పెట్టాలి. దానికి పరిష్కారం కావాలి. ప్రభుత్వానికి స్టాండ్ కావాలి. ప్రభుత్వం యొక్క వైఖరి స్పష్టంగా తెలియపరచవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

మనముందు ఉన్న మరో పెద్ద ఛాలెంజ్ నిత్యావసర వస్తువుల ధరలు. వాటిని అరికట్టడంలో ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది. విజిలెన్స్ వారు దాడులు చేస్తున్నారు చాలా బాగుంది. కొన్ని వందల కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని మిస్‌యూజ్ చెయ్యడం జరిగింది. ఈ విధంగా ధాన్యాన్ని ప్రజలకు అందకుండా దాచిపెడుతుంటే ధరలుపెరగక ఏమవుతాయి? వీటిపై చర్యలు తీసుకోవడాన్ని మేము ఆహ్వానిస్తున్నాము. సీజ్ చేసినటువంటి ధాన్యాన్ని పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్‌లో పెట్టి ప్రజలకు అందచేసే కార్యక్రమం చేపట్టవలసిందిగా కోరుతున్నాను. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి కాబట్టి వాటికి ఒక మెకానిజంను డెవలప్ చెయ్యాలి. ఈ ప్రభుత్వాన్ని గెలిపించిన ప్రజలే పెరుగుతున్న ధరల కారణంగా బాధపడే పరిస్థితులు ఉన్నాయి కాబట్టి వాటికి తగిన రెమెడీ తీసుకోవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గతంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇవ్వడం జరిగింది. అందులో అంచెలంచెలుగా మద్యపాన నిషేధాన్ని అమలు పరుస్తామనేది ముఖ్యమైనది. గవర్నరు గారి ప్రసంగంలో ఈ విషయం లేదు. ఏదేమైనా ఎలక్షన్ కమీషన్ వారు ఎలక్షన్ సమయంలోబెల్టు షాపులను చాలా వరకు తొలగించారు. కానీ తరువాత మళ్లీ వాటిని పెట్టారు. తొలగించినవాటిని తిరిగి పెట్టకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. అదేవిధంగా బార్లు, వైన్ షాపులకు నిబంధనలను అతిక్రమించి లైసెన్సులను ఇవ్వడం జరిగింది. ఈ షాపులు కొన్ని స్కూళ్లకు, దేవాలయాలకు దగ్గరలో ఉన్నాయి. కొన్ని ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. వీటన్నిటినీ ఎగ్జామిన్ చేసి, ఇవన్నీ క్రమపద్ధతిలో ఉండే విధంగా చేసి మద్యపాన నిషేధంపై ప్రభుత్వం యొక్క హామీని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

జలయజ్ఞం కార్యక్రమంలో 1.76 లక్షల కోట్ల రూపాయలతో 81 ప్రాజెక్టులను టేకప్ చేస్తామని చెప్పారు. "మోస్ట్ యాంబిషస్ ప్రోగ్రామ్ పెట్టుకున్నారు ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది. కాని, దానికొక ప్లానింగ్ తీసుకురావలసిన అవసరమున్నది" అని గతంలో రోశయ్యగారికి మేము చెప్పడం జరిగింది. ఇవాళ ప్రభుత్వం దానిపై ఒక సంవత్సరంలో ఎన్ని ప్రాజెక్టులను కంప్లీట్ చెయ్యాలి, అయిదేళ్లలో ఎన్ని ప్రాజెక్టులు కంప్లీట్ చేయ్యాలనేటువంటిది పరిశీలన చేస్తామని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

మ. 12.40

తప్పనిసరిగా దానికి ఒక ప్రణాళిక సిద్ధం చేసి, అతి తక్కువ సమయంలో ఏ ప్రాజెక్టులు కంప్లీట్ చేయగలమో, వాటిని చేసి, కొంచెం ఎక్కువ సమయం పట్టేటటువంటి వాటిని ఎలా కంప్లీట్ చెయ్యాలో, దానికి తగ్గ ఆర్థిక వనరులు ఏ విధంగా సేకరించాలో ఆలోచన చేసి, ఈ యాంబిషస్ ప్రోగ్రాముని ప్రాక్టికల్‌గా అమలుపరిచేలా చర్యలు తీసుకోవాలి. ఇంతవరకు 41 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. మిగిలిన వాటికి ఖర్చు పెట్టడానికి కూడా ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. వీటిని అధిగమించడానికి ఇచ్చేటటువంటి భారం అంతా కూడా ఆర్థిక శాఖ మంత్రిగారి మీద ఉంది. దీనికి ఒక ప్లానింగ్ తయారు చేసుకుని దాని ప్రకారం అమలుపరచడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా లిఫ్ట్ ఇరిగేషన్ ఏదైతే ఉందో దానియొక్క మెయిన్‌టెనెన్స్ అంతా కూడా మహారాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న మెయిన్‌టెనెన్స్ అంతా కూడా కేంద్ర ప్రభుత్వం భరిస్తోంది. దానిని విచారణ చేసి, ఇక్కడ కూడా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ఏవైతే ఉన్నాయో, వాటి మెయిన్‌టెనెన్స్‌ని కేంద్రప్రభుత్వం భరించేటటువంటి విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అలాగే బాబ్లీ మొదలైన ఇతర ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో, మనకు ఇబ్బంది కలిగేలా, తెలంగాణా బీడు బారిపోయేటటువంటి పరిస్థితిలో, మనకు ఒక చుక్క నీరు కూడా సాగుకు రాకపోయేటటువంటి పరిస్థితిలో అనధికారికంగా మహారాష్ట్ర ప్రభుత్వం వారు అక్కడ ప్రాజెక్టు నిర్మాణం చేయడం జరుగుతున్నది. ఆ నిర్మాణాన్ని అడ్డుకోండి. మహారాష్ట్ర ప్రభుత్వం మీదే, కేంద్ర ప్రభుత్వం మీదే. ఇప్పుడైనా వాటిమీద తగిన చర్యలు తీసుకోవాలి. అనధికారికంగా ఉన్నటువంటి ప్రాజెక్టుల నిర్మాణం కాకుండా రాష్ట్ర ప్రయోజనాలని కాపాడవలసిన బాధ్యత మీ మీద ఉన్నది. ఈ రోజు కేంద్ర ప్రభుత్వాన్ని కమాండ్ చేసే పరిస్థితిలో ముఖ్యమంత్రిగారున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇటువంటి రాజీ లేని పోరాటాలు చేస్తేనే తప్ప రాష్ట్ర ప్రయోజనాలు కాపాడబడలేవు అని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను. మాకు తెలిసినది ఏమిటంటే... మొన్న ప్రపంచ బ్యాంకు టీం వచ్చిందని, ఆ వార్త ఎంతవరకు నిజమో తెలియదు. మంత్రిగారు స్పష్టం చెయ్యాలి. నీటిపారుదల నియంత్రణ సంస్థ రెగ్యులేటరీ విధానం పెట్టాలి అని వాళ్లు డిమాండ్ చేస్తున్నారని, దానికి సాగునీరు సరఫరా చేసేటటువంటి నీరు అంతటికి కూడా మీటర్లు పెట్టే ప్రతిపాదన వారు చేయడం జరిగింది. డిస్ట్రిబ్యూటరీస్‌కి గాని, మైనర్స్‌కి గాని, సబ్ మైనర్స్‌కి గాని వీటి అన్నింటికి కూడా మీటర్లు పెట్టి ఖచ్చితంగా సాగు నీరు ఎంత కావాలో అంతే వదిలేటటువంటి పరిస్థితిలో ఆ మీటర్లు పెట్టడం, అదేవిధంగా ప్రయోజనం పొందేటటువంటి రైతుల దగ్గర నుంచి నీటి తీరువా పన్ను వసూలు చేయాలనేటటువంటి నియమాలు కూడా వరల్డ్ బ్యాంక్ టీం సజెస్ట్ చేసినట్టుగా, దానిని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన చేస్తున్నట్లుగా వస్తోంది. లేకపోతే దాని తాలూకు అమౌంట్‌ని సబ్సిడీ క్రింద రాష్ట్ర ప్రభుత్వం భరించాలని, రెగ్యులేటరీ కమీషన్‌కి అందచేయాలని అనేటటువంటి నిర్ణయం కూడా చేసినట్లుగా తెలిసింది. ఇది జరిగితే మాత్రం రైతులు భరించేటటువంటి పరిస్థితిలో ఉండరు. ఏది ఏమైనా నీటిని, కరెంటు ఖర్చు కానిది ఏదైనా వాటి మీద టాక్స్ విధించే పరిస్థితి రాకుండా ప్రభుత్వమే దానికి సంబంధించినటువంటి నిధులను విడుదల చెయ్యడం

కానీ, సబ్సిడీని ఇవ్వడం కానీ చేసి రైతులకు ఉచితంగా సాగు నీరు అందించడానికి మాత్రమే తగినటువంటి చర్యలు తీసుకోవలసిందిగా మేము కోరుతున్నాము.

వ్యవసాయానికి సంబంధించినటువంటి ఎరువులు, విత్తనాలు సుమారుగా 100 రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నారు. చాలా సంతోషకరమైనటువంటి విషయం. కానీ వాటిని డిపార్ట్‌మెంట్ వారు మాత్రమే ఇష్యూ చేస్తున్నారు. వాటిని పి.ఏ.సి.సి.ల ద్వారా ఇష్యూ చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఎందువలనంటే ఏ సొసైటీకి ఆ సొసైటీ ఉన్నట్లయితే ఖచ్చితంగా రైతులకు అందేటటువంటి పరిస్థితి ఉంటుంది కాబట్టి మాకు ఆ విధమైన చర్యలు తీసుకుంటే బాగుంటుంది. కేవలం డిపార్టు మెంట్ వారు పూర్తిస్థాయిలో న్యాయం చేసేటటువంటి పరిస్థితి ఉండదు కాబట్టి, పి.ఏ.సి.సి.ల ద్వారా చర్యలు తీసుకోవాలి. విశాఖపట్టణం జిల్లాలో అడిగితే పి.ఏ.సి.సి.లకి మేము ఇవ్వడం లేదని చెప్పడం జరిగింది. ఇది తమ దృష్టికి తీసుకువస్తున్నాము. అక్కడ ఎందుకు ఇలా జరిగిందో సదరు మంత్రివర్యులు పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఒకవేళ కమీషనరు గారికి ఆదేశాలు ఇచ్చిఉన్నట్లయితే, వాటిని పరిశీలించి, రివైజ్ చేసి పి.ఏ.సి.సి.ల ద్వారా కూడా ఎరువుల సరఫరా విధానం చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, షుగర్ ఫ్యాక్టరీలలో గానీ, రూరల్ ఎలక్ట్రికల్ కో ఆపరేటివ్ సొసైటీలలో గానీ, సుమారుగా మీరు ప్రభుత్వంలోకి వచ్చిన దగ్గరనుంచీ కూడా ఎన్నికలు జరుగలేదు. ఇవి కో-ఆపరేటివ్ సంస్థలు. ఈ సంస్థలలో...

శ్రీ పసుపులేటి బాలరాజు : విశాఖపట్టణం జిల్లాలో పి.ఏ.సి.సి.ల ద్వారా ఎరువులు ఇవ్వడం లేదు అంటున్నారు. ఇంకా అలాంటివి ఎక్కడన్నా ఉంటే మాకు చెప్పండి. విశాఖపట్టణం జిల్లాలో పి.ఏ.సి.సి.ల ద్వారా ఎరువులు ఇస్తున్నారని మాకు అందిన సమాచారం.

మిస్టర్ ఛైర్మన్ : ప్రెస్‌లో చూసి చెప్పారు. సాగు నీటికి సంబంధించి కూడా ప్రెస్‌లో చెప్పారు.

శ్రీ దాడి వీరభద్రరావు : అనకాపల్లిలోనే సొసైటీలు ఉన్నాయి. ఆ నియోజకవర్గంలోని సొసైటీలలో ఎవరికీ ఇవ్వడంలేదు. ఒకవేళ వీళ్లు వెళ్ళి అడిగినా మేము ఇవ్వకూడదు, మాకు కొన్ని నిబంధనలున్నాయని చెబుతున్నారు.

శ్రీ ఆర్. వెంకట్ రెడ్డి :- ఇటువంటివి ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిశీలిస్తాము. అందువలననే మాట్లాడడం జరిగింది. 50 శాతం ఇంకా అంతకన్నా ఎక్కువగా పి.ఏ.సి.సి.లకు ఇచ్చే ఆలోచన కూడా ఉన్నది.

శ్రీ దాడి వీరభద్రరావు :- అధ్యక్షా, సొసైటీలకు 50 శాతం కన్నా ఎక్కువ ఇస్తామంటున్నారు. చాలా సంతోషం. మేము స్పెసిఫిక్‌గా చెప్పాము కాబట్టి మంత్రిగారు దానిని కూడా పరిశీలించవలసిందిగా కోరుతున్నాము. షుగర్ ఫ్యాక్టరీస్, ఆర్.ఇ.సి.ఎస్.లు కో-ఆపరేటివ్ రంగంలో ఏవైతే ఉన్నాయో, వాటికి ఎన్నికలు జరుగలేదు. రైతులు యాజమాన్యాలకి అప్పుచెప్పవలసిన బాధ్యత ఉంది. వీరు నామినేషన్

వేస్తున్నారు. నాన్ అఫిషియల్ నామినేషన్ వేస్తున్నారు. వాటిని మరిక ఆర్.ఇ.సి.ఎస్.లకి నామినేటెడ్ బాడీస్‌ని వేస్తున్నారు. అక్కడ అవినీతి చాలా ఎక్కువగా ఉండడం జరుగుతోంది. కో-ఆపరేటివ్ డిపార్టుమెంట్లలో కూడా సూపర్‌వైజింగ్ జరగడం లేదు. కావున కలెక్టర్లని, జాయింట్ కలెక్టర్లని గతంలో పర్సనల్ ఇన్‌ఛార్జ్‌గా వేసే సంప్రదాయం ఉంది. వాటిని అమలుపరచినట్లయితే బాగుంటుంది. ఎన్నికలన్నీ ఒకేసారి నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని తెలియవచ్చింది. సహకార రంగంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీస్‌కి, ఆర్.ఇ.సి.ఎస్.లకి ఎన్నికలు నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఎన్నికల నిర్వహణ జరిగేంతవరకు పర్సనల్ ఇన్‌ఛార్జ్‌గా అధికారులను కలెక్టర్లను, జిల్లా కలెక్టర్లను నియమించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, ఏది ఏమైనా ఇంకా బడ్జెట్ సెషన్ ఉంది, మాట్లాడవలసింది ఇంకా ఉంది. పెర్‌ఫార్మెన్స్‌ని పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది. కాంగ్రెస్ పార్టీకి ఇది పునర్జన్మ. గతంలో ఏదైనా లోపాలున్నట్లయితే, వాటిని ఇప్పుడు సవరించుకొని, ప్రజలకు కావలసిన మంచి పరిపాలన, సుపరిపాలన అందిచడానికి తగిన చర్యలు తీసుకున్నట్లయితే ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. అదేవిధంగా పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులందరకు తగినటువంటి అవకాశాన్ని ప్రభుత్వం ఇవ్వవలసిన అవసరం ఉంది. కేవలం కాంగ్రెస్ పార్టీ వారి ప్రజాప్రతినిధులకు మాత్రమే స్థానం ఇవ్వక ఇతర పార్టీలకు చెందినటువంటి ప్రజా ప్రతినిధులకు ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సి.లు, జెడ్.పి.టి.సి.లు, మండల సర్పంచ్‌లు ఎవరైనా వారందరికి కూడా తగినటువంటి ప్రాతినిధ్యం ప్రభుత్వ కార్యక్రమాలలో జరిగేలాగా తగిన చర్యలు తీసుకోవాలి. ప్రజాప్రతినిధులందరినీ ఇన్‌వాల్వ్ చెయ్యవలసిన అవసరం ఉంది. అవసరమైనట్లయితే అఖిల పక్షాలతో సమావేశ సంఘాలని ఏర్పాటు చేసి, ఇటువంటి కార్యక్రమాలు ఏవైనా బెనిఫిషరీస్ ఐడెంటిఫికేషన్‌లో కానీ, అవినీతిని, అక్రమాలని ఐడెంటిఫై చెయ్యడంలో కానీ, తగినటువంటి కమిటీలని వేసి, ఆ కమిటీలలో అన్ని పక్షాలని మీరు చేర్చినట్లయితే మీ పర్పస్ సాల్వ్ అవుతుందని తెలియజేస్తూ, సుపరిపాలన అందించడానికి ఈ రోజు మీరందరూ కూడా కృషి చేయవలసిందిగా తమ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, 13వ శాసన సభకు, 15వ లోక్ సభకు ఏప్రెల్, మే మాసాలలో ఎన్నికలు జరిగాయి. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు మరోసారి కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రజల విశ్వాసాన్ని చూరగొని, అధికారాన్ని చేపట్టింది. ఈ ప్రభుత్వం తనకు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని, సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలకు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సలహా ఇస్తూ ఉన్నాము. సంతోషిస్తున్నాము. ఎవరు గెలిచినా సరే, ప్రజాస్వామ్యంలో గెలిచిన వారికి ఓడిన వారు ఆ గెలుపుని గెలుపు కాదని చెప్పవలసిన అవసరం లేదు. గెలుపు గెలుపే. ఆ గెలుపు వారికి సభ ఇచ్చింది.

మ. 12.50

మీ అందరికీ మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. అదే సందర్భంగా మిత్రులు శ్రీ వీరభద్రరావుగారు చెప్పినట్లు మీరు కాషస్‌గా ఉండకపోతే మీరు గానీ, మేం గానీ ఎవరైనా గానీ ప్రజలు భిన్నంగా తీర్పు ఇస్తారు. మీకంటె ముందు ఇతర చోట్ల అధికారంలో ఉన్నవారు కూడా ఇపుడు తిరిగి ప్రజల తీర్పు మరలా ఎందుకు మారిందని ఆలోచిస్తున్నారు. ప్రజలెందుకు ఇలా తీర్పు ఇచ్చారని ఆలోచిస్తున్నారు. రాష్ట్రంలోని జిల్లాకు జిల్లాకు ఎన్నికల ఫలితాల్లో తేడాలున్నాయి. పార్లమెంటుకు,

ఆ పరిధిలోని అసెంబ్లీలకు ఓట్లలో తేడాలున్నాయి. పార్లమెంటుకు ఒక పార్టీ అభ్యర్థిని గెలిపించి ఆ పరిధిలోని అసెంబ్లీ స్థానాలకు మరొక పార్టీ అభ్యర్థులను గెలిపించారు. అసెంబ్లీకి గెలుపొందిన పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు గెలుపొందలేదు. వీటిలో లోతుపాతులను పరిశీలన చేసి రెండోసారి రాజశేఖరరెడ్డిగారికి అవకాశమిచ్చారు. బహుశా నాకు తెలిసినంతవరకు గతంలో బ్రహ్మానందరెడ్డిగారికి అటువంటి అవకాశం వచ్చింది. మధ్యలో బ్రేకప్ ఉన్నా గానీ ఎన్టీ రామారావుగారికి అటువంటి అవకాశం మరలా 1985లో వచ్చింది. చంద్రబాబు నాయుడుగారికి కూడా కంటిన్యుయస్‌గా పరిపాలించే అవకాశం వచ్చింది. ఒకసారి వారి పార్టీ ప్రభుత్వంలోనే మార్పు వచ్చింది. తరువాత 1999లో జరిగిన ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. అన్ని సందర్భాల్లో కంటిన్యుయిటీ ఉన్నా ఆనవాయితీ ప్రకారం గవర్నర్‌గారు 12వ శాసనసభను, శాసనమండలిని ఉద్దేశించి గత నాలుగు నెలల క్రితమే ప్రసంగించారు. నాలుగైదు నెలల కాలంలోనే మరలా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించడం, వారికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించే అవకాశం రావడం జరిగింది. కొన్ని అభిప్రాయాలు గానీ, సమీక్షకు సంబంధించిన అంశాలు గానీ, లేకపోతే కొన్ని జాగ్రత్తలకు సంబంధించిన అంశాలు గానీ, ఈ ప్రభుత్వం ఎలా పరిపాలిస్తే బాగుంటుందని చెపుతూ కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజం గానీ, కన్‌స్ట్రక్టివ్ సజెషన్ గానీ ఇచ్చే అవకాశం ప్రతిపక్షాలకు వస్తుంది. ఆ సూచనల్లో భాగంగా నేను కూడా నా సలహాలు, సూచనలు ఇవ్వడానికి ముప్పై అయిదు నిమిషాల సమయం కేటాయించమని అడిగాను. I will be within my limits. మీరు ఎప్పుడు కూర్చోమంటే అప్పుడు కూర్చుంటాను. మీ దయవల్ల నాకు బెల్ అవసరం రాదు.

ఈ ప్రభుత్వం ఎంతో బాగా గెలిచి మరలా మేమే వచ్చామనే బ్యాక్‌గ్రౌండ్‌లో చెబుతున్నా నూటికి 63.5 శాతం ఓట్లను పొందలేకపోవడంలో వైఫల్యం చెందారు. కారణాలేమైనా గానీ వారంతా మీకు వ్యతిరేకంగా ఓటు వేశారు. వారంతా టీడీపీ వెనుక ఉన్నారో, మహాకూటమి వెనుక ఉన్నారో, ప్రజారాజ్యం వెనుక ఉన్నారో ఆ విషయాన్ని వదలివేయండి. పోలైన ఓట్లలో 63 శాతం ఓట్లను వారు పొందలేకపోయారు. వారు పొందిన 36.5 శాతం ఓట్లను తక్కువని నేను అనడంలేదు. ప్రజాస్వామ్యంలో ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వారే అల్టిమేట్‌గా అధికారంలోకి వస్తారు. 1962లో జరిగిన ఎన్నికలో ఒక నియోజకవర్గంనుంచి చాలా ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉండడంతో వారిలో ఎక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థి డిపాజిట్ కోల్పోయినా కూడా శాసనసభకు ఎన్నికై వచ్చారు. డిపాజిట్ తిరిగి పొందాలంటే పోలైన ఓట్లలో కనీసం ఆరు శాతం ఓట్లు పొందాలి. డిపాజిట్ రాకపోయినా సరే అతను శాసనసభకు ఎన్నికై సభ్యునిగా సభకు వచ్చారు. రాజశేఖరరెడ్డిగారిని, వారి పార్టీ వారిని నేను అభినందిస్తున్నాను. ఎన్నికలైన తరువాత మనం ఇక్కడకు వచ్చాం. ఈ సందర్భంగా నేను మూడు, నాలుగు సూచనలు ఇస్తాను. నేను నా అభిప్రాయం చెబుతూ నిర్మాణాత్మక విమర్శలు చేసేందుకు ప్రయత్నం చేస్తాను.

మనం చట్ట సభలకు ఎన్నికై ఇక్కడకు వచ్చిన తరువాత సహజంగా కొత్త శాసనపరిషత్తు సభ్యులకు, శాసనసభ్యులకు గానీ నివాసం కోసం క్వార్టర్లు కావాలి. ఈ అంశం మీకు సంబంధించినదైనా గానీ, సూచనలు చేసే అవకాశం మాకు ఉంది కాబట్టి చెబుతున్నాను. పార్లమెంటుకు ఎన్నికైన సభ్యులు ఢిల్లీకి వెళ్లారు. అక్కడ వారు ఎయిర్‌పోర్ట్‌లో దిగిన దగ్గరనుంచి వారి వసతికి అనగా ఆంధ్రప్రదేశ్ భవన్‌కు గానీ లేదా వారికి వసతి ఏర్పాటుచేసిన హోటల్‌కుగానీ తీసుకెళ్లి సకల మర్యాదలు చేశారు. కానీ కొత్తగా శాసన పరిషత్తుకు, శాసనసభకు ఎన్నికైనవారి పరిస్థితి చూడండి. శాసనసభకు ఎన్నికైనవారిలో 147 మంది కొత్తవారున్నారు. శాసనపరిషత్తులో కూడా సుమారు ముప్పై మంది కొత్త సభ్యులు వచ్చారు.

కొత్తగా వచ్చిన సభ్యులు వసతికోసం మీకు దరఖాస్తులు పెడుతున్నారు. కొత్తగా వచ్చిన సభ్యులకు హైదరాబాదులో నివాసం కల్పించవలసిన బాధ్యత ఉంది.

గతంలో శాసనపరిషత్తు గ్రంథాలయం ప్రారంభోత్సవ సమయాన ముఖ్యమంత్రిగారు వచ్చినపుడు శాసనపరిషత్తు నూతన భవనానికి శంకుస్థాపన గురించి, శాసనమండలి సభ్యుల వసతికోసం హాస్టల్ భవన నిర్మాణం గురించి అడిగాను. అప్పుడు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మీకు ఆ అనుమానం అక్కరలేదు, నేను శంకుస్థాపన చేస్తానన్నారు. Good or bad, he has come back.

(Interruptions from Treasury Benches)

నాకు అంత ప్రెస్టీజ్ ఏమీ లేదు. సరే, సంతోషంగా వచ్చారు. I do agree.

మిస్టర్ ఛైర్మన్ : అది ప్రజలు ఇచ్చిన జడ్జిమెంట్. మీరు ఇచ్చినది కాదు. People have given the Judgment. People have voted the Government and given Judgment. వారి కామెంట్స్ ఎందుకండీ!

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, హాస్టల్ భవనానికి త్వరగా శంకుస్థాపన చేయమని నేను కూడా అడిగాను. శాసనసభా వ్యవహారాలమంత్రి శ్రీ రోశయ్యగారు ఇపుడు సభలో లేరు. హాస్టల్ భవన నిర్మాణం ప్రారంభం కాకపోవడానికి కారణమేదైనా గానీ శాసనపరిషత్తులో గానీ, శాసనసభలోగానీ సగం కంటె ఎక్కువ మంది సభ్యులకు వసతి ఏర్పాటు చేయలేని పరిస్థితి ప్రస్తుతముంది. కావున ఈ విషయాన్ని త్వరగా పరిశీలించి, పరిష్కరించేందుకు ఆలోచించమని కోరుతున్నాను. పెద్దలు రోశయ్యగారు ఇపుడే సభలోకి వచ్చారు. ఈ విషయమై సభ్యులు కూడా పదే పదే లేచి మిమ్ములను అడ్డగించడం మీకూ, మాకూ గౌరవం కాదు. There are two Houses. దీనిలో ఒక సభను పెద్ద చూపు, మరొకదానిని చిన్నచూపు చూడవలసిన అవసరంలేదు. Constitutionally both Houses are equal. In fact, this is the Upper House. మన ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలాధారం బ్రిటీష్ వ్యవస్థ కాబట్టి శాసనపరిషత్తు ఎగువ సభ. ఎగువ సభ సభ్యులకు ఉన్న దాంట్లో గౌరవం ఇవ్వాలి. This is the permanent House. It will not be dissolved unless something else happens. నాకు తెలిసినంతవరకు అటువంటి అవకాశం లేదు. ఈ సభ కంటిన్యూగా ఉంటుంది. దీనికి సంబంధించినంతవరకు శాశ్వత ఏర్పాట్లగురించి ఆలోచన చేయాలి. అక్కడ ఎంత ఉంటే ఇక్కడ అంత ఉండాలి. ఇక్కడ ఎంత ఉంటే అక్కడ అంత ఉండాలి. అది అమెనిటీస్‌కు సంబంధించింది కానీ, ప్రత్యక్ష ప్రసారాలకు సంబంధించిన విషయంలో కానీ ఒకసారి ఆలోచించుకోండి. భారతదేశం మొత్తంమీద ఈ విధంగానే ఆలోచిస్తున్నారు. Lok Sabha and Rajya Sabha both the Houses are having live. అది తీసివేయడం కుదరదు. కొందరు అనవసరమైన ప్రచారానికి ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యక్ష ప్రసారాలను వీలైనంత తొందరగా ఏర్పాటుచేయండి. సభలో సభ్యులు క్రమశిక్షణగా ఉండేందుకు వీలుగా ప్రత్యక్ష ప్రసారాలను ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఏర్పాటుచేస్తే మంచిది. నాకు తెలిసినంతవరకు ఈ సభలో కెమెరా ఏర్పాటు చేసేందుకు వీలులేదు. ఇప్పుడు కట్టబోయే భవనం నిర్మాణం పూర్తికావడానికి రెండేళ్లు పడుతుంది. అప్పటికి ఈ సభలోని కొందరు సభ్యులు రిటైరవుతారు. ఈలోగా శాసనపరిషత్తును శాసనసభ పాత భవనంలోకి వచ్చే బడ్జెట్ సమావేశాలనాటికైనా మారిస్తే

సభ్యులకు సౌకర్యంగా ఉంటుంది, మంత్రులకు కూడా సౌకర్యంగా ఉంటుంది కాబట్టి మీద్వారా మరొకసారి ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను.

One more suggestion I want to give. మాకేమి మంత్రి పదవులు రావు. We do accept, but we are very much concerned. మన రాష్ట్రంనుంచి పార్లమెంటుకు కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైనారు. తమిళనాడువారిలాగా, కర్ణాటక వారిలాగా, పశ్చిమ బెంగాల్‌వారిలాగా దెబ్బలాడాల్సిన అవసరం లేదు. కేంద్ర మంత్రిమండలిలో మన రాష్ట్రం నుంచి సరైన ప్రాతినిధ్యం లేదు. మనకు కేంద్ర ప్రభుత్వంలో సరైన ప్రాతినిధ్యం ఉంటే మన రాష్ట్రానికి న్యాయంగా రావలసిన నిధులు తీసుకురావడానికి, మన అభిప్రాయం చెప్పడానికి వీలుంటుంది. మనం క్యాబినెట్ సిస్టంలో ఉన్నాం. అది మీ ఇష్టమే, నేను కాదనడంలేదు. నేను మీ పరిధిలోకి రావడంలేదు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలో అది ప్రధాన మంత్రి ఇష్టానికి సంబంధించి ఉంటుంది. ఆ విషయాన్ని నేను అంగీకరిస్తాను.

మ.1.00

ఆయనగారి prerogative లోకి మనం పోవలసిన అవసరం లేదు. కాని సజేషన్ ఇచ్చే అవకాశం ఉంది కదా! ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాను. కేంద్ర మంత్రివర్గంలో మన రాష్ట్రానికి తగినంత ప్రాతినిధ్యం ఇచ్చే దానికి మీరు ప్రయత్నం చేస్తే మంచిదని ఈ సందర్భంగా సలహా ఇవ్వదలచుకున్నాను. కారణాలు ఏమైనా కావొచ్చు ఈసారి గెలిచి వచ్చిన తర్వాత చీఫ్ మినిస్టర్‌గారు భర్తృహరి సుభాషితాలు అనండి లేక సూక్తులు అనండి for good or bad వారం రోజులుగా కొన్ని మాటలు చెపుతున్నారు. ఎందుకంటే మళ్లీ గెలిచి వచ్చారు కాబట్టి కొంత క్రెడిబిలిటీతో ఉన్నారు కాబట్టి వారు చెప్పే మాటల నుండి మీరు నేర్చుకోవలసినవి ఉన్నాయి, మేము నేర్చుకోవలసినవి ఉన్నాయి. మాకు సంబంధించినంతవరకు చెప్పదలచుకున్నాను. ఆయన నిన్న ఒక మాట అన్నారు. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండమని చెప్పారు. చాలా మర్యాదైన మాట. మామూలు వ్యవహారం కాదు ఇది. కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చింది కాబట్టి మరింత బాధ్యతాయుతంగా, బాధ్యతాయుతంగా లేరని నేను అనడం లేదు, కాని ఈ భారతదేశంలో చాల ఎన్నికల చరిత్రలు చూసిన అనుభవంతో చెపుతున్నాను, ప్రజలు మీకు ఇచ్చిన బాధ్యతను సద్వినియోగం చేసుకోవడానికి, ప్రజలకు మరింత చేరువ కావడానికి ఇప్పటి నుండే మంచి కార్యక్రమాలు చేపట్టండి. చేపట్టి, వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు వచ్చిన ఓట్ల శాతం కంటే ఇంకా ఎక్కువ శాతం ఓట్లతో అధికారంలోకి రండి. మొన్నటి ఎన్నికల్లో కేవలం 36.5 శాతం ఓట్లతో మీరు అధికారంలోకి వచ్చారంటున్నారు. ఇంత కంటే మంచి performanceతో అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేయండి. ఎవరైనా రాదలచుకుంటే ఆ విధంగా ప్రయత్నం చేసుకుంటే మంచిది. If they fail, then it is allright.

(అధికారపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మా అనుభవాలు మాకు ఉన్నాయి, మీ అనుభవాలు మీకు ఉన్నాయి. ఎవరూ సమాధానం చెప్పలేని పరిస్థితి లేదు. వెనుకంజ వేసే వాళ్లం కాదు. ఎస్....మేము చేసిన పొరపాట్లను ఈ దేశ ప్రజల ముందు అరమరికలు లేకుండా అంగీకరించాము. మీలా భేషజాలు మాకు లేవు. ఆత్మవిమర్శ చేసుకునే లక్షణం మాకు ఉంది. చేసుకుంటాము.

అధ్యక్షా, నాకు తెలిసినంత వరకు బాధ్యత కల్గినటువంటి ప్రభుత్వంగా ఇంకొక మాట అన్నారు దీనితోపాటు. మొన్న ముఖ్యమంత్రిగారు అవినీతి నిరోధక శాఖను సమీక్షిస్తూ ఒక మాట అన్నారు. భవిష్యత్తులో అవినీతిని అదుపు చేసే విషయంలో చాలా స్ట్రిక్ట్‌గా ఉండాలన్నారు. అవినీతి అధికారుల విషయంలో చాలా బాధ్యతాయుతంగా ఉండాలని, కఠినంగా వ్యవహరించాలని, I do not spare anybody అన్నారు. అదే విధంగా మంత్రుల్ని, శాసనసభ్యుల్ని కూడా సభకు విధిగా రావాలని చెప్పారు. It is a positive suggestion. A leader can give such sort of advice to his followers. ఆ విధంగా ఆదేశాలు ఇవ్వవలసిందే. అలాగే ఇతర విషయాల్లో కూడా ఆయన మాటలు చెపుతున్నారు. అంటే ఆంధ్ర దేశంలో ఏదో ఒక మార్పు, ఈ వచ్చిన మార్పుతోపాటు, ఇంకొక మార్పు ఆశిస్తూ, చెపుతున్నారు. రాజశేఖర్‌రెడ్డిగారితో నాకు పాతికేళ్ల అనుబంధం ఉంది. 1981 నుండి కలిసిమెలిసి ఉన్నాము. కొన్ని సందర్భాల్లో జాయింట్‌గా కొన్ని ఉద్యమాల్లో పాల్గొనవలసి వచ్చింది. రాజశేఖర్‌రెడ్డిగారు మార్పు అనే మాట తరుచుగా చెపుతున్నారు. మానవతా దృక్పథంతోగాని, అనుభవంతో కాని కొన్ని మాటలు చెపుతున్నారు. నిన్న కూడా వారు సిఎల్‌పి మీటింగులో అన్నారు--నేను కూడా 1994 లో చిన్న చిన్న పొరపాట్లు చేశాను, దాని వల్ల నేను కూడా గెలవలేకపోయాను అని......

శ్రీమతి సిహెచ్. గంగా భవాని : గవర్నరుగారి అడ్రస్ మీద మాట్లాడండి...

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : చాలా మంచి మాటలు చెపుతున్నాను అమ్మా ! ....

మిస్టర్ ఛైర్మన్ : వారు సభలో ఉన్నట్లుగా వారి ఉనికిని తెలియచేస్తున్నారు....

SRI PUVVADA NAGESWARA RAO : With due respect, I do recognize her presence. గవర్నరుగారి అడ్రస్ మీద ఏదైనా మాట్లాడవచ్చు. ఆయన మాట్లాడిన దాని గురించే మాట్లాడాలని ఎటువంటి రూల్స్ లేవు. ఏ Constitutionలోనూ లేదు. While participating in the debate on the Motion of Thanks to the Governor's Address, we can speak on so many aspects. గత అనుభవాలతో చెపుతున్నాను. ఫలానా అంశమే స్పృశించాలని లేదు. ఉదాహరణకు ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. బయట మార్కెట్‌లో ప్రజలు కొనుగోలు చేయలేకపోతున్నారు. మొన్నటి వరకు అందరం ఎలక్షన్లో పడ్డాము. వ్యాపారస్తులు తమ పని తాము చేసుకున్నారు. వారు ఎంత పని చేశారంటే, మీరు బయట మార్కెట్లో కిలో బియ్యం రూ.20 లకు అమ్మమంటే, నిన్ననే నేను బియ్యం కిలో రూ.30 లకు తెప్పించాను. ఏదో ముతక బియ్యం. మంచి బియ్యం కొనాలంటే, రూ.34,35, 36 పెట్టవలసి వస్తోంది. రోశయ్యగారికి బాగా గుర్తు. ఆయనకు అనేక మంది నుండి ఫీడ్ బ్యాక్ వస్తుంటుంది. జిల్లాల్లో ధాన్యం కొనే దిక్కు లేదు. మొన్నటి దాకా మీరు కూడా ఎలక్షన్లో పడ్డారు. కాబట్టి మీరు ఆర్డర్స్ ఇచ్చే పరిస్థితి లేకపోయి ఉండొచ్చు. కాని ఆంధ్ర దేశంలో ధాన్యాన్ని కొనే దిక్కు లేదు - Not only in Karimnagar, whether it is in Khammam, Krishna or in any other district of the State. The Government needs to address the problem. మరో వైపు బియ్యం రేట్లు పెరిగిపోతున్నాయి. బియ్యమే కాదు, నూనెలు, పప్పుల ధరలు పెరిగిపోతున్నాయి. ఎంత పర్సెంటేజ్‌లో పెరుగుతున్నాయో ఊహించడానికి వీల్లేని పరిస్థితి ఉంది. మరీ ఈ మూడు, నాలుగు నెలల్లో విపరీతంగా పెరిగిపోయాయి. You have to control it. ఆఖరికి ఉల్లిపాయల ధరలు కూడా పెరిగిపోయాయి. గతంలో ఉల్లి ధరలు పెరిగిన కారణంగా కేంద్రంలో మూడు

ప్రభుత్వాలు పోయాయి ఆరేళ్ల క్రితం. నేను ఈ సందర్భంగా కోరుతున్నాను. ప్రజలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించే బాధ్యత మీకు ఇచ్చారు. మళ్లీ మీరు రాబోయే ఎలక్షన్లో గెలవాలంటే ప్రజలకు ఉపయోగపడే పనులు చేయండి. భోలక్‌పూర్ ఘటన ఒకటే కాదు. మీరు ఏ జిల్లాలో గాని, ఏ మున్సిపాల్టీలో అయినా చూడండి మంచినీళ్లు కలుషితమై, ప్రజలు డయేరియా వంటి అంటువ్యాధుల బారిన పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లేకపోతే అటవీ ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో కలుషిత మంచి నీళ్లు ఉండటం వల్ల డయేరియా వ్యాధి ప్రబలుతోంది. టి.వి.ల్లో చూస్తుంటే మనం ఏం చేస్తున్నాము అని అనుకోవలసి వస్తోంది. నిజమే మనం ముందుకు పోతున్నాము. No doubt. ఏదో కొంత ముందుకు పోతున్నాము. ఎంతో కొంత మంచి పరిపాలన ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. At the same time, రక్షిత మంచి నీటిని అన్ని చోట్ల అందించలేని పరిస్థితి వస్తోంది. డయేరియాను ఎదుర్కోవాలి కదా !

పోయినసారి కూడా ఎన్నికలు అయిన తర్వాత, for good or bad the Government has extended invitation to the extremist groups for discussion. ఆనాడు పిడబ్ల్యూజి గ్రూపు లేకపోతే మావోయిస్టు గ్రూపులను మీరు చర్చలకు పిలిచారు. తర్వాత మమ్మల్ని పిలిచారు వేరే మీటింగులో. సిపిఐను గాని, సిపిఎంను గాని మీరు ఎవర్ని కన్సల్ట్ చేయాలనుకున్నారో వారితో కన్సల్ట్ చేశారు. అనేక విషయాల్ని స్టడీ చేసి కోనేరు రంగారావుగారి నాయకత్వాన ఒక కమిటీని వేశారు. నాకు తెలిసిన మేరకు సుమారు 50 లక్షల ఎకరాల్ని ప్రతి పేద వాడికి పంచడానికి భూమి ఉంది ఈ రాష్ట్రంలో అని ఒక అంచనాకు వచ్చారు. ఇంకా చెప్పాలంటే 25 లక్షల పేద కుటుంబాలకు ఇప్పటికీ భూమి లేదు. ఆ 25 లక్షల కుటుంబాలకు తలా రెండు ఎకరాల చొప్పున ఇవ్వవచ్చునని సూచనప్రాయంగా కమిటీ చెప్పింది. మీరు కూడా రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి భూమి ఇవ్వాలంటున్నారు కదా! మీరు కూడా వాళ్లకు ఇంకా ఏదో మేలు చేయాలంటున్నారు కదా! రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చింది, కంటిన్యూటీ అయినప్పటికీ it is a new Government కాబట్టి ఈ భూ సమస్య పరిష్కరించడానికి, కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల్ని అమలు చేయండి.....

శ్రీ బొత్స సత్యనారాయణ : నిన్ననే పంపిణీ చేయడం మొదలు పెట్టాం....

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : దాని గురించి మాట్లాడమంటే పావు గంట మాట్లాడుతాను. మీరు పంచుతున్నది అటవీ భూముల్ని. Forest land is different. నేను చెప్పే ల్యాండ్ వేరు.

మ. 1.10

నాకు వీలయినంతవరకు అవసరం లేదు. ఇంకా చాలామంది ఉన్నారు. చాలా బాధలు ఉన్నాయి. మా కోనేరు రంగారావుగారి కమిటీ రిపోర్టు ప్రకారం అర్హులైన వారికి వీలియినంత త్వరగా ఇవ్వాలి. అదృష్టవశాత్తు మీరు మళ్లీ అధికారంలోకి వచ్చారు. అది వదిలివేయండి. Yes, you are fortunate enough to get power again. I say it again and again. ప్రతిసారి ఇట్లాగే వస్తుంది అనుకోకండి. మనకంటేపెద్దవాళ్లు ఓడిపోయారు. పెద్దవాళ్లు మేము పర్మినెంట్‌గా ఉంటామని అనుకున్నారు. ఇంకా విజన్ ఉంటే మళీ గెలుస్తామని అనుకున్నారు. వారిపేర్లు చెప్పవలసిన అవసరం లేదు. ఎవరినీ ఆత్మన్యూనత పరిచే పరిస్థితి లేదు. భూ సమస్య పరిష్కారం చేయడానికి పేదవాడి సమస్య పరిష్కారం చేయడానికి మీకు మాకంటే ఎక్కువ కన్సరన్ ఉంది. రైతుల యొక్క అన్ని

సమస్యలు పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయండి. మీది రైతు ప్రభుత్వం అని చెబుతున్నారు . అందులో మార్కెట్లో ధాన్యం కొనే ఏర్పాటు చేయండి.

శ్రీ పట్టి వసంతకుమార్ : సార్, వరంగల్, కరీంనగర్, నల్లగొండ, కృష్ణా, వెస్ట్ గోదావరి జిల్లాల్లో మార్కెటింగ్‌కు ఐకెపి ద్వారా సుమారు 400 కోట్ల ధాన్యం ఈ మధ్యకాలంలో కొనడం జరిగింది. రబీ క్రాప్‌కు సంబంధించి కొన్నాము. I am only trying to explain about the facts. పొలాల్లో మార్కెట్ ఎంఎస్‌పి కంటే రు. 10 తక్కువ పెట్టి more than Rs.400-00 crores worth paddy has been purchased and we are ready to further take it up. దాని గురించి వాస్తవాలు గమనించండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : వారికి ధన్యవాదాలు చెబుతున్నాను. మార్కెట్ లేదు. ప్యాడీ వచ్చినా అమ్ముకునే పరిస్థితి రావాలి. డిస్ట్రెస్ సేల్స్ అవుతున్నది. అనుకున్న ధర రావడంలేదు. బయట మార్కెట్లో బియ్యం ధర పెరుగుతున్నది. ధాన్యానికి ధర రావడంలేదు. కొంతమంది రైతులు మిల్లుకు పంపించి ఆడించి బియ్యం అమ్ముతున్నారు. బియ్యం కిలో రు. 30, 32 గా ఉంది. పెద్ద పెద్దరైతులు కూడా నాకు తెలిసి అమ్ముతున్నారు. ఈ డిస్ట్రెస్ సేల్ కాకుండా ప్రస్తుతం రు. 860లు బస్తాకు వస్తున్నదానినని కనీసం రు. 1000 లు వచ్చేట్లుగా చూడాలి. రైతులకు కావలసిన మేలుచేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అన్ని పంటలు వేయడంలేదు.

కనీసం నాకు 15, 20 నిముషాలు సమయం ఇవ్వండి. క్రెడిబిలిటి మీద రాజశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ, విశ్వసనీయతకు ఇంకా దేనికో పోటీ జరిగిందని అన్నారు. పోటి దేనికి జరిగిందో వదిలివేయండి. విశ్వసనీయత మీమీద ఉండడం వలన, అందరికంటే విశ్వాసం మీమీద ఉండడం వలన మీకు ఎక్కువమంది వోటు వేసి గెలిపించారు. మీకు కూడా విశ్వసనీయత ఉండాలి. ఎవరినయితే మీరు చర్చలకు పిలిచారో వారి పరిస్థితి ఏమిటి? What happened to Patel Sudhakar Reddy? కొద్దిగా ట్రాన్స్‌పరెన్సీగా ఉండండి. లా అండ్ ఆర్డరు గట్టిగా మెయింన్‌టెయిన్ చేయమని అడిగేవారిమే. ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు బిహేవ్ చేయడానికి ఈ దేశంలో వీలులేదు. పట్టుకుని వచ్చి కాల్చివేసే ఘటన వచ్చిందనుకోండి. Where will it lead us? Please think it over. మళ్లీ ఒకసారి ఆలోచన చేసి ఇటువంటి హై హ్యాండిల్డ్ బిహేవియర్ .... నేను పేరు చెప్పనుగానీ, డిజిగారు ఆయన ఇష్టం వచ్చినట్లు ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టారు. మీరు మళ్లీ వస్తారని మాకు తెలుసు, గుడ్, మీకు ఒకవేళ తెలుసేమో మాకు తెలియదు. నేను లైవ్ ప్రెస్ కాన్ఫరెన్స్ విన్నాను కాబట్టి మా ఇష్టం, మాకు ఆమాత్రం స్వేచ్ఛ లేదా, ఎక్కడబడితే అక్కడకు పోవడానికి? “Shall I need permission from anybody to go there or to do something?” You are under the supervision of the Election Commission. నేను ఏమంటున్నానంటే, ఈ ప్రభుత్వానికి పారదర్శకతతో పాటు, బాధ్యత కూడా ఉంది. హయ్యెస్ట్ ఆఫీసర్స్ పొరబాటు చేస్తే పిలిచి మందలించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చేతులకు ఫుల్‌పవర్స్ ఇస్తే మిమ్ములను కూడా ఎక్కడికో తీసుకునిపోతారు, మమ్ములను కూడా ఎక్కడికో తీసుకుని పోతారు. Ultimately, democracy should survive. That is why I am giving these suggestions. రోశయ్యగారు ప్రశాంతంగా వింటున్నారు. ఏదో ఎక్సర్‌సైజ్ చేస్తున్నారు. ఇరవై లేక నెలరోజులలో ఫుల్ బడ్జెటు పెట్టాలి. He is thinking of the Budget to be presented. అది యాక్సెస్ చేయడానికి ఎక్కడికో వెళ్లాలి. నేను సిన్సియర్‌గా చెప్పదలచుకుంది, ఆర్థిక మాంద్యం

విషయంలో అనుకున్న ఆదాయం రావడంలేదు. రిజిస్ట్రేషన్లు లేవు, కొనుగోళ్లు లేవు. రియల్ ఎస్టేట్ లేదు. బూమ్ లేదు. ఎలక్షన్లకు డబ్బులు కూడా చేతనైన వాళ్లు తెచ్చారు. ఎందుకంటే ఎవరిదగ్గిర డబ్బులు లేవు. ప్రజాస్వామ్య ఎన్నికల్లో డబ్బు పెడుతున్నారు. పాపం పండిన తరువాత ఎక్కడో కొంత కంట్రోల్ అవుతుంది. రోశయ్యగారు ఏమీ లేకుండా చేతనయ్యో, లేక చేతకాకనో. ఎలక్షన్స్ నుండి దూరం పోవలసిన పరిస్థితి వస్తుంది. పదుల కోట్లు ఎన్నికల్లో ఖర్చుచేస్తే మనం ఎందుకోసం పనిచేశాము? ఎవరికోసం పనిచేశాము అనేది ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఫైనాన్స్ మినిస్టరుగారు ఎక్సర్సైజ్ ఏమిచేసినా, మీ జలయజ్ఞం ముందుకు పోవాలి. జలయజ్ఞం ద్వారా 81 ప్రాజెక్టులు తీసుకున్నామని చెబుతున్నారు. జలయజ్ఞం గురించి చాలా చదువుకుని వచ్చాను. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుపైన, I am not against it. I am in favour of constructing all the irrigation projects. 16 లిఫ్టులు అనేక సందర్భాలలో పెట్టుకుంటూ పోతే తప్ప చేవెళ్లకు నీళ్లు ఇవ్వలేము. (మ్యాగజైన్‌ను చూపుతూ) ఇందులో సుజలాం అని రాజశేఖర రెడ్డిగారి బొమ్మవేసి పోస్టులో మాకు పంపారు కాబట్టి చెబుతున్నాను. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా16 చోట్ల నీటిని ఎత్తిపోస్తారు. 700 కిలోమీటర్ల మేర నీరు ప్రవహించజేస్తారు. 512 కిలోమీటర్లు గ్రావిటేషన్, 188 కిలోమీటర్లు టన్నెల్ ద్వారా పోవాలి. 493 మీటర్లు ఎత్తు చేయాలి. ఇందులో 16 టన్నెల్స్ అని ఉంది.

శ్రీ కె. రోశయ్య : మెయిన్ టన్నెల్స్ 5 మాత్రమే. చిన్న చిన్నవి కలుపుకుంటే 16 అవుతాయి. ఇన్ఫర్మేషన్ తప్పు అని కాంట్రడిక్ట్ చేయను. ఈజీగా ఉండేవి వుంటాయి. మెగా లిఫ్ట్ ప్రాజెక్టులు ఉన్నాయి. మీరు చెప్పినదాంట్లో విభేదించను. 16 మాత్రం ఒకేరకం కాదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : కొన్ని లక్షల ఎకరాలకు సేద్యం చేయాల్సిన అవసరం వచ్చిన తరువాత 16.45 లక్షల ఎకరాలు సేద్యం చేయాలి. చిన్నవో పెద్దవో, మైనర్ ఎత్తిపోతల పథకాలు, మేజర్ ఎత్తిపోతల పథకాలు ఎట్లా ఉన్నాసరే 16 చోట్ల పనిచేస్తే ఈ ఆయకట్టు వస్తుంది. దానికి 6,937 ఎంవి విద్యుచ్ఛక్తి ప్రతిసంవత్సరం కావాలి.

మ. 1.20

దానితోపాటుగా ఈ లిఫ్టులు అన్నీ పని చేయాలి. నేను అనేది ప్రాధాన్యతా క్రమం అనేది వుండాలి. మీరు ప్రయారిటీ పెట్టుకోండి. 81 ప్రాజక్టులలో రాయలసీమ, కోస్తా, తెలంగాణా ప్రాంతాలలో ఈ 5 సంవత్సరాలలో ఎన్ని ప్రాజక్టులను కట్టుకోగలుగుతామో వాటికి ప్రాధాన్యతను ఏర్పరచుకోవాలి. ఇమ్మీడియట్‌గా బెనిఫిట్ వచ్చేవి ఎన్ని వున్నాయనేది బడ్జెట్ రూపకల్పన చేసినపుడు మనం ఆలోచించుకోవాలి. ఆంధ్ర ప్రాంతంలో గ్రావిటేషన్‌లో చాలా వరకూ చేయవచ్చును. కాని తెలంగాణా ప్రాంతంలో దురదృష్టవశాత్తు భూమి ఎత్తులో వున్నందువల్ల లిఫ్ట్ చేయాలి. Everything is recorded. I am telling about my party's view.

నదీ పరీవాహక ప్రాంతాలలో నివసించే ప్రజల అవసరాలను తీర్చడానికి మనం ప్రయత్నం చేయాలి. If you leave that aspect - ఇక్కడ అనవసరమైనవి వస్తాయి. మిగులు జలాలు వున్నాయి కాబట్టి తీసుకువెళుతున్నాము. వేస్ట్ అయ్యేకంటే తీసుకువెళ్లడమే మంచిది. అయితే అడగిన వారికల్లా

చిన్నవి, పెద్దవి ఇస్తూ వున్నామనుకోండి, it will continue like that. లాస్ట్ టైమ్ మేమందరమూ చెప్పిన తరువాత 16 ప్రాజక్టులయ్యాయి. ఇప్పుడు అవి 81 అయ్యాయి. ప్రయారిటీ బేసిస్ మీద ఇవ్వండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నాగేశ్వర రావు గారికి తెలుసు. సభలో వున్న గౌరవ సభ్యులందరికీ కూడా తెలుసు. కొన్ని ప్రాంతాలలో నదులలో ప్రవహిస్తున్న నీరు అందుబాటులోకి వస్తుంది. కృష్ణా, గోదావరి నదుల మీద గతంలో ఎప్పుడో కట్టిన ఆనకట్టల ఫలితాలను ప్రజలు వంద సంవత్సరాలకు పైగా అనుభవిస్తున్నారు. దురదృష్టవశాత్తు కొన్ని ప్రాంతాలకు నదులలోని నీరు అంత తేలిగ్గా లభ్యమయ్యే పరిస్థితి లేదు. ఇక్కడ నదీ ప్రవాహం లేదు. లోతుగా వెళుతున్న నీటిని పైకి తీసుకువచ్చే పరిస్థితి వుంది. తెలంగాణా ప్రాంతం చిరకాలంగా నిర్లక్ష్యం చేయబడింది, సంపన్న ప్రాంతాలలో ప్రాజక్టులను ఎక్కువగా కడుతున్నారనే భావన వుంది. ఇది ఈజీ ప్రాజెక్ట్ అనో, కాల్వలు త్రవ్వితే అయిపోతుందనో అనుకోవడం లేదు. ప్రాణహిత– చేవెళ్ల ప్రాజక్టు చాలా బరువైన ప్రాజక్టు, చాలా ఖర్చుతో కూడుకున్న ప్రాజెక్టు. రు.38,500 కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టు. అనేక అనుమతులు రావాలి.

నిన్న జైరామ్ రమేష్ గారు వచ్చినపుడు వారిని కలసి ఫారెస్ట్ క్లియరెన్సు గురించి చెప్పడం జరిగింది. పవర్ రిక్వైర్‌మెంట్ కూడా చాలా ఎక్కువగానే వుంటుంది. నేను రఫ్‌గానే చెబుతున్నాను. సంవత్సరానికి పవర్ బిల్ సమారు రు.5000 కోట్లు వస్తుంది. అయితే మొత్తం ఆయకట్టను చూచినపుడు మరొక మార్గం లేదు. వ్యవసాయం చేసుకోవడానికి అవకాశం లేకుండా, భగవంతుని దయకు ఒదిలిపెట్టాల్సిన పరిస్థితి వుంది. అట్లా కాకుండా ఈ ప్రాంతానికి కూడా నీరు ఇవ్వాలని, ఈ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేయాలని అనుకుంటే, మనకు పెర్ యాకర్ అయ్యే ఇన్‌వెస్ట్‌మెంట్ ఎక్కువే. అట్లా చూడకుండా టోటల్ ఆయకట్టు చూసి ఒక చోట రు. 10 ఎక్కువ పెట్టినా వారికి కూడా ప్రయోజనం కలగాలనే ఉద్దేశ్యంతో పెట్టింది ఇది. అట్లా కాకుండా ఈజీగా అయిపోతుంది, తక్కువ ఖర్చుతో వస్తుందని కానే కాదు. ప్రభుత్వం ఎక్స్‌పర్టుల ఒపీనియన్ తీసుకుని చేసింది.

ఇన్ని లిఫ్ట్‌లు వున్న ప్రాజక్ట్ ప్రపంచంలో ఎక్కడో ఒక చోట వున్నదని నేను విన్నాను. కనుక ఇది ఒక కొత్త ఎక్స్‌పెరిమెంట్. బాగా ఎత్తులో వున్న మెట్ట ప్రాంతాలకు నదీ జలాలను తీసుకుని వెళ్లాలంటే, అది మామూలు విషయం కాదు, అది ఒక బృహత్తరమైన ఆలోచన. అందుకు బాగా ధైర్యం కావాలి. ఆ ధైర్యం రాజశేఖర రెడ్డి గారికి వుంది. ఈ ప్రాంతానికి నీరు ఇవ్వాలి, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి, ఈ ప్రాంతానికి నీరు లేకపోవడం వారికి శాపం కాకూడదు అని మా ఉద్దేశ్యం . ఇది ఒకటే కాదు. ప్రాణహిత, చేవెళ్ల కాని, పోలవరం కాని, దుమ్ముగూడెం కాని, ఇంకా ఉత్తరాంధ్రలో వున్న సుజల స్రవంతి కాని, వీటిని 4, 5 జాతీయ ప్రాజక్ట్‌లుగా తీసుకోమని కేంద్ర ప్రభుత్వం మీద గట్టి వత్తిడి తీసుకువస్తున్నాము.

మనం 33 మంది ఎంపిలను లోక్‌సభకు పంపించాము. కేంద్రంలో వున్న యుపిఎ ప్రభుత్వం ఏర్పడడానికి అది బాగా దోహదపడింది. మనకు వారు ఇచ్చిన మంత్రి పదవులను చూస్తే క్యాబినెట్ ర్యాంక్ ఒకటిచ్చారు. మిగిలినవి మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఇచ్చారు. మనం ఆ విషయం గురించి అడగడం లేదు కాని, ఈ ప్రాజక్టులను జాతీయ ప్రాజక్టులుగా ప్రకటించండి, మా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ప్యాకేజ్ క్రింద సాయం చేయాలనే మాటను గట్టిగా అడగడం ప్రారంభించాము, వర్కవుట్ చేస్తున్నాము. అవసరమైతే ఒక సీనియర్‌మోస్ట్ ఆఫీసర్‌ను ఈ నేషనల్ ప్రాజక్టులకు పెట్టి, ఎందుకంటే, ఈ ప్రాజక్టులకు

అనేకమైన గైడ్‌లైన్స్ వున్నాయి. వాటన్నిటికీ ఒక ఆఫీసర్‌ను వేసి నేషనల్ లెవెల్‌లో క్లియరెన్సు తెచ్చేలా ఎఫర్ట్ పెట్టాలనుకుంటున్నాము. లేకపోతే ఇప్పుడు మన ఆదాయంతోనే ఇప్పుడు మనకున్న ఆర్థిక మాంద్యం దృష్టిలో పెట్టుకుని చూస్తే మనం చేస్తామని కాదు. కేంద్రం నుంచి మనకు అనుకూలంగా వస్తుందని ఆలోచిస్తున్నాము, అందుకు కృషి చేస్తున్నాము. 11వ తేదీనాడు ఢిల్లీలో జరగబోయే ఆర్థిక మంత్రుల మీటింగ్‌లో కూడా ప్రస్తావించి, మిగతా నాయకులను కలుసుకుని మాట్లాడతాను. కేంద్రం సాయాన్ని రాబట్టడం కోసం ముఖ్యమంత్రి గారు 15, 16 తేదీలలో ఢిల్లీ వెళ్లినపుడు అందరినీ కలుసుకుని, ప్రెస్ చేసి అడగాలనే ఆలోచన చేస్తోంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, రోశయ్య గారు మన ప్రాజక్టులను జాతీయ ప్రాజక్టులుగా తీసుకునేందుకు చేస్తున్న కృషి ఫలించాలని కోరుకుంటున్నాము. ప్రతిపక్షాల నుంచి అందుకు అవసరమైన సహకారాన్ని మేము అందిస్తాము.

సర్, టైమ్ అయిపోతోంది కాబట్టి నేను త్వరగా ముగిస్తాను. అసలు విషయం తెలంగాణా విషయం వుంది. ముఖ్యమైన పాయింట్లను చెబుతాను. లైఫ్ కన్‌విక్ట్స్ గురించి ఇందాక ఎదో చెబుతున్నారు. దీర్ఘకాలంగా, 65 సంవత్సరాలకు పైబడిన వారు 7 సంవత్సరాలు శిక్షను అనుభవించిన వారు వున్నారు. మీ ప్రభుత్వం కొత్తగా అధికారంలోకి వచ్చింది కనుక వారికి రెమిషన్ ఇచ్చి, త్వరగా వారిని రిలీజ్ చేయమని కోరుతున్నాను. అదే విధంగా నిన్న సిఎం గారు రియాక్ట్ అయి, ప్రవాస ఆంధ్రులు పడే బాధలకు సంబంధించి ఒక పోర్టిఫోలియోను క్రియేట్ చేసి మంత్రి శ్రీధర్ బాబు గారిని ఇన్‌ఛార్జ్‌గా వుంచారు, సంతోషం. మన భారతీయ విద్యార్థుల మీద విదేశాలలో తరచు దాడులు జరుగుతున్న నేపద్యంలో మనం బాధ్యత తీసుకుని అందుకు అవసరమైన చర్యలను చేపట్టాలి. రెండో విషయం ఏమిటంటే, ఫీజు రీఎంబర్స్‌మెంట్ బాగా జరుగుతోందని అంటున్నారు కాని అట్లా జరగడం లేదు. క్రింది స్థాయిలో చూసినపుడు, బిసిలకు కాని, ఇంకా మిగిలిన వారికి కాని, ఫీజు రీఎంబర్స్‌మెంట్ రావలసి వుంది. వారికి సకాలంలో రాక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ విధంగా ఇబ్బందులు ఫేస్ చేస్తున్న వారి సమస్యలను పరిష్కరించవలసిన అవసరం వుంది. అట్లాగే హైదరాబాదులో టెర్రరిజానికి సంబంధించిన వ్యవహారాల విషయంలో ఎక్కువ జాగ్రత్తలు తీసుకుంటున్నాము. అనేక సందర్భాలలో ఎక్కడైనా గోకుల్ ఛాట్ కాని, మక్కామసీద్‌లో కాని, అనేకానేక సంఘటనలు జరుగుతున్నాయి.

మ. 1.30

హైదరాబాద్ స్థావరంగా ఒక నెట్‌వర్క్ పని చేస్తుందని అన్నారు. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని మరొకసారి కోరుతున్నాను. అలాగే మరొక అంశం చెప్పదలచాను. మూడు, నాలుగు నిమిషాలలో ముగిస్తాను. తెలంగాణా ఇష్యూ గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రస్తావించారు. 12వ తేదీ ఫిబ్రవరినాడు, ముఖ్యమంత్రిగారు ఈ మాటలు అన్నారు. వ్రాతపూర్వక స్టేట్‌మెంట్ సభలో చదివారు. ఆమోదం తీసుకున్నారు. వారు చదివినది ఏమంటే, the Government of Andhra Pradesh has no objection for the formation of Telangana State in principle and feels that the time has come to move forward on this issue. However, before taking a decision many of the issues noted to be solved as a serious concern. రోశయ్యగారు సరదా మనుషులలో ఒకరని భావించడం లేదు. ఒక మంచి స్టేట్‌మెంట్ ఇచ్చారు. సోనియాగాంధి గారు చెప్పిన మాట, రాజశేఖ

రరెడ్డిగారు చెప్పిన మాట. You are not negated. On the other hand, you are very much serious of this issue. ఏదో ఒకటి చేయండి. మేము చెప్పవలసింది చెప్పాము.

(శ్రీ వట్టి వసంతకుమార్ 'మీవారికే ఇష్టం లేదని' శ్రీ పువ్వాడ నాగేశ్వరరావును ఉద్దేశించి అనసాగారు)

మహాకూటమిలో అందరూ ఉన్నారు. సిపియంకి ఇష్టం లేదు. మాకు ఇష్టం. The People of India knows what is what. ఇప్పుడేదో సమస్య పరిష్కారం అయ్యింది. టిఆర్ఎస్., ఓడిపోయింది, లేకుంటే మహాకూటమి ఓడిపోయింది అని అనడంవల్ల, Does it solve the problem? I do not think it will solve the problem. రియాక్షన్ వద్దు, ఓవర్ రియాక్షన్ వద్దు.

(శ్రీ బొత్స సత్యనారాయణ మాట్లాడసాగారు)

గవర్నర్‌గారి ప్రసంగంలో ఇది ఉంది, అది ఉందని అన్నారు. It has solved so many problems అని అన్నారు. బయటవారు అంతా వింటున్నారు. It has to be answered properly by the Hon'ble Chief Minister or Mr. Rosaiah, whoever gives reply. You have to answer it. మన వైపు నుండి ప్రజలకు ఒక విజ్ఞప్తి చేసాము. కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వచ్చింది. తెలంగాణా ఇష్యూ మీద కమిట్‌మెంట్ ఇచ్చి కమిటి చేసి ఏదో పరిష్కారమనే అభిప్రాయం అవసరం లేదు. చంద్రశేఖర్‌రావుగారికి ఏమి జరిగింది, ఇంకొకరికి ఏమి చేశారనేది వద్దు. సమిష్టి బాధ్యతగా తీసుకొని అంశాన్ని పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేయాలి. దీనిని ప్రియారిటి బేసిస్ మీద పెట్టడానికి ప్రయత్నం చేస్తే సంపూర్ణమయిన మద్దతు ఇస్తాము. దీనితోబాటు విద్యకు సంబంధించి, అంటే హాస్టల్స్ అన్నింటిని రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మారుస్తామన్నారు. It is a good suggestion and it is a good idea. అది మంచి సజెషన్. మంచి ఐడియా. వీలైనన్ని ఆశ్రమ పాఠశాలలను పెట్టి ప్రాథమిక విద్యను మెరుగుపరిచినట్లయితే మంచి విద్యను ఇచ్చినవారవుతాము. మంచి వైద్యం, నీరు అందించాలి. సమస్యలు పరిష్కరించాలి. సమస్యలు చూసి పారిపోవలసిన అవసరం లేదు. మేము విమర్శిస్తాము. మా డ్యూటీ మేము చేస్తాము. వారి డ్యూటీ వారిని చేయమనండి. పరిపాలన చేసే బాధ్యత వారిది. తప్పకుండా ప్రతిపక్షంలో ఉన్నంతకాలం మాకున్న బాధ్యతను మేము నిర్వర్తిసాము. వారి పని వారిని చేయమనండి. మా పని మేము చేసుకుపోతాము. వారి పని మేము చేయము. We are up to the mark. Please, do it. Please, stick on.

(అంతరాయం)

ఎదిగిన కొద్దీ ఒదగమని మన నాయకుడు చెప్పారు. మన నాయకుడు అంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి. దయచేసి బాధ్యతగా వ్యవహరిస్తే బాగా ఉంటుంది. మేము కూడా మా బాధ్యత నిర్వర్తిస్తాము. We all must abide. We are in the Opposition. We did not win. మాకు మెజారిటీ రాలేదు. దానిని దృష్టిలో పెట్టుకొని మా పాత్ర మేము పోషిస్తాము. మేము మా బాధ్యత నిర్వర్తిస్తాము. వారిని వారి బాధ్యతను నిర్వర్తించమనండి.

MR. CHAIRMAN : The House is adjourned to meet again tomorrow at 10.00 A.M.

(Then the House adjourned at 1.36 P.M. to meet again at 10.00 A.M. on Wednesday the 10th June, 2009)